# జాషువ - రవీంద్రుల కవిత్వ తత్వ

## విశ్లేషణ : తులనాత్మక అధ్యయనం




పరిశోధకుడు

**దాసరి ప్రభాకర రావు**

పర్యవేక్షణ

**డా. పరిమి రామ నరసింహం**


**హైదరాబాదు విశ్వవిద్యాలయానికి**

పిహెచ్.డి పట్టా కోసం సమర్పించబడిన

సిద్ధాంత గ్రంథం - **1996**

**D. PRABHAKARA RAO,**
PH. D. SCHOLAR,
DEPARTMENT OF
COMPARATIVE LITERATURE
UNIVERSITY OF HYDERABAD,
HYDERABAD - 500 046.

DATE : 19/9/96.

This is to Certify that I, ***D. PRABHAKARA RAO*** carried out the research embodied in the present thesis for the full period prescribed under Ph.D. ordinances of the University. My topic of the Ph.D. Programme is ***"JASHUVA - RAVINDRULA KAVITWA TATWA VISLESHANA : TULANATMAKA ADHYAYANAM".***

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of any research degree of any University.

K.K. Ranganathan 21/9/96
**HEAD OF THE DEPARTMENT**

D. Prabhakara Rao.
***D. PRABHAKARA RAO***

K.K. Ranganathan 21/9/96
**DEAN OF THE SCHOOL**
DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad
Hyderabad-500 134

**SIGNATURE OF THE SUPERVISOR**
P... ...ASIMHAM
... Telugu
UNI... ...ABAD
HYD... ...D-500 134.

# కృతజ్ఞతలు

'ఆచార్య దేవోభవ' అన్న ఆర్యోక్తికి అలంకార ప్రాయులై, నా పరిశోధనలో నాకు అమూల్యమైన సూచనలిచ్చి, నా సిద్ధాంత గ్రంథానికి పర్యవేక్షకులుగా వ్యవహరించి, నా కార్య సాఫల్యతకు సహకరించిన డాక్టర్. పరిమి రామ నరసింహం గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ఆప్యాయంగా పలకరించి నా పరిశోధనకు సహకారాన్ని అందించిన ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి, ఆచార్య రవ్వా శ్రీహరిగారికి, ఆచార్య ఆనందారామం గారికి కృతజ్ఞతలు.

నా పరిశోధనాంశాన్ని గూర్చి అనుక్షణం సలహాలు, ప్రోత్సాహాన్ని అందించిన తెలుగు విశ్వవిద్యాలయ

లయ జానపదకళల శాఖ లెక్చరర్, డాక్టర్ బిట్టు. వెంకటేశ్వర్లు గారికి నా కృతజ్ఞతలు.

నా పరిశోధన కాలంలో నన్ను స్నేహితునిగా ఆదరించి, తన అమూల్యమైన సలహాలిచ్చి, నాజీవితానికి క్రొత్త మార్గాన్ని చూపించిన బ్రిలియంట్ ఎడ్యుకేషనల్ అకాడమి వ్యవస్థాపకులైన శ్రీ. మన్సూర్ అహ్మద్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మరియు సోదరిలా ఎప్పుడూ నిండుగా నవ్వుతూ, ఆప్యాయంగా ఆదరించి పలకరించే నవిత మేడమ్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. తోటి సహాధ్యాయులైన, లత మేడమ్, వనహార్ మేడమ్, సాంజియా మేడమ్ గార్లకు మరియు 'బ్రిలియంట్' స్టాఫ్ అయిన గౌరవనీయులైన బ్రహ్మాజీ రావు గారికి, మిత్రులైన వెంకటేష్, కుమార్, చంద్ర శేఖర్‌లకు నా కృతజ్ఞతలు.

నా పరిశోధన పూర్తి కావటానికి అన్ని విధాల ప్రోత్సాహాన్నిచ్చి తన కష్ట, నష్టాలలోను ఆదరించి ఎప్పుడూ వెన్నంటి వుండే పుల్లయ్య మామకు, ఆయన శ్రీమతి లక్ష్మి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నా పరిశోధన పూర్తి చేయటంలో తన వంతు కృషి చేసి, పరిశోధనకు రాత ప్రతి తయారు చేయటంలో తనవంతు కృషి చేసిన నా శ్రీమతికి, నా ప్రియ కుమార్తె చిన్నారి 'సాహితి' కి, స్టూడెంట్ సంతోషికి నా అన్న బాబురావుకు, మిత్రులు రాజశేఖర్, తమ్ముడు విజయభాస్కర్ లకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

నా పరిశోధనలో జానపదాలను గూర్చి అమూల్యమైన సలహాలిచ్చి, పరిశోధనకి పూర్తి చేయటానికి ప్రోత్సాహాన్నిచ్చి, తమ్మునిలా ఆదరించిన అన్న. పత్తి పద్మారావుగారికి మరియు నా పరిశోధన పూర్తి

కావటానికి సలహాలిచ్చిన కేంద్ర విశ్వవిద్యాలయ డిప్యూటి రిజిస్ట్రార్ సి.హెచ్. వెంకటేశ్వర రావు గారికి, లెక్చరర్ బి. చంద్రశేఖర్ రావు గారికి నా కృతజ్ఞతలు. మరియు హైదరాబాదు విశ్వవిద్యాలయాధికారులకు నా హృదయ పూర్వక కృతజ్ఞతాంజలులు.

# ముందు మాట

తులనాత్మక అధ్యయన రంగంలో నేడు పరిశోధన విరివిగా సాగుతున్నది. ప్రపంచం మొత్తం మీద చూస్తే భారతదేశంలో ఇప్పుడిప్పుడే దీనిపై పరిశోధనలు మెల్లగా ఊపందుకుంటున్నాయి.

ఆంధ్రదేశంలో తులనాత్మక అధ్యయన రంగంలో ఇప్పుడిప్పుడే పరిశోధనలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే తులనాత్మక అధ్యయనంలో జాషువ. రవీంద్రులను ప్రత్యేకంగా ఎన్నుకొని, వారి కవిత్వ తత్వాన్ని విశ్లేషించి పరిశోధన చేయటం జరిగింది. వీరిద్దరిపై ఇప్పటి వరకు ఎవ్వరు పరిశోధన చేయలేదు, కాబట్టి ఈ అంశాన్ని పరిశోధనకు ఎన్నుకోవటం జరిగింది.

విషయ సౌలభ్యం కోసం ఈ సిద్ధాంత గ్రంథం ఎనిమిది అధ్యాయాలుగా విభజించబడింది. ఒకటో అధ్యాయంలో తులనాత్మక సాహిత్య పరిచయం జరిగింది, భారతీయ భాషల్లో తులనాత్మక సాహిత్యం ఎలా ముడిపడి ఉందో తెలియ పర్చటం, తులనాత్మక సాహిత్యాన్ని గూర్చి కొన్ని నిర్వచనాలు ఇవ్వటం జరిగింది. మరియు ఈ అధ్యాయంలో ఠాగూర్ - జాషువాల జీవితాల సంగ్రహచరిత్రను గూర్చి వివరించటం జరిగింది. ఇందులో వారి జనన, బాల్య, విద్యాభ్యాస, కవితా పరిశ్రమల గూర్చి వివరించటం జరిగింది.

రెండో అధ్యాయంలో ఠాగూర్ - జాషువాల కవితా వస్తువుల గూర్చి వివరించటం జరిగింది. ఇందులో వారు ఏ ఏ కోణాలనుండి కవితా వస్తువులను ఎన్నుకొన్నారో విశ్లేషించటం జరిగింది.

మూడో అధ్యాయంలో ఠాగూర్- జాషువాల ఆనాటి సామాజిక సమస్యలైన బాల్యవివాహాలు, వితంతు వివాహాలు, వరకట్న సమస్య, స్త్రీ విద్య, సాంఘిక, మతపరమైన దురాచారాలపై ఏ విధంగా స్పందించారో చర్చించటం జరిగింది.

నాల్గో అధ్యాయంలో ఠాగూర్- జాషువాల రచనలలో పొడచూపిన దేశభక్తిని గూర్చి విశ్లేషించటం జరిగింది. ఈ అధ్యాయంలో దేశం ఎడల వారు చూపిన సేవా నిరతిని వివరించటం జరిగింది.

ఐదో అధ్యాయంలో ఠాగూర్- జాషువాల రచనలలో ప్రతిబింబించిన మానవత్వపు విలువలు గూర్చి తెలియపర్చటం జరిగింది.

ఆరో అధ్యాయంలో ప్రకృతి పట్ల ఠాగూర్-

జాషువాలు స్పందించిన తీరు, ప్రకృతిని వారు ఏ విధంగా అభిమానించి, ఆరాధించారో విశ్లేషించటం జరిగింది.

ఏడో అధ్యాయంలో ఠాగూర్-జాషువాల ఆధ్యాత్మిక దృక్పథాన్ని గూర్చి విశ్లేషించటం జరిగింది.

# విషయ సూచిక.


| విషయం | పుట |
|---|---|
| 1. పరిచయం | |
| 1.1. తులనాత్మక సాహిత్యం | 1-14 |
| 1.1.1. భారతీయ భాషలు: | 6-8 |
| తులనాత్మక సాహిత్యం: సిద్ధాంతాలు | 8-14 |
| 1.1.2. ఠాగూర్- జాషువాల జీవితాల సంగ్రహ చరిత్ర. | 15-42 |
| 1.2.1 రవీంద్రుడు | 16-21 |
| 1.2.1.1. జననం. | 16 |
| 1.2.1.2. బాల్యం | 16-17 |
| 1.2.1.3. విద్యాభ్యాసం | 17-19 |
| 1.2.1.4. కవితా పరిశ్రమ. | 19-21 |
| 1.2.2. జాషువ | 22-39 |
| 1.2.2.1. జననం | 22 |
| 1.2.2.2. బాల్యం | 22-28 |

| విషయం. | పుట. |
|---|---|
| 1.2.2.3. విద్యాభ్యాసం. | 29-31 |
| 1.2.2.4. కవితా పరిశ్రమ | 31-42 |
| 2. ఠాగూర్ - జాషువాల కవితా వస్తు పరిశీలన. | 43-65 |
| 3. ఠాగూర్ - జాషువాల రచనలో సామాజిక సమస్యలు | 66-132 |
| 3.1. బాల్య వివాహాలు | 73-80 |
| 3.2. వితంతు వివాహాలు | 80-89 |
| 3.3. సతీ సహగమనం. | 89-96 |
| 3.4. బహు భార్యత్వం | 96-102 |
| 3.5. వరకట్న సమస్య | 102-108 |
| 3.6. స్త్రీ విద్య | 108-117 |
| 3.7. సాంఘిక దురాచారాలు ఖండించటం. | 117-123 |
| 3.8. మత పరమైన దురాచారాలను ఖండించటం. | 124-132 |

| విషయం | పుట |
|---|---|
| 4. ఠాగూర్ - జాషువాల రచనలలో దేశభక్తి | 133-158 |
| 5. ఠాగూర్ - జాషువాల రచనలలో ప్రతిబింబించే మానవత విలువలు | 159-169 |
| 6. ప్రకృతి పట్ల ఠాగూర్ - జాషువాల స్పందన | 170-194 |
| 7. ఠాగూర్ - జాషువాల ఆధ్యాత్మిక దృక్పథం. | 195-228 |
| 8. ముగింపు. | 229-234 |
| అనుబంధం - I & II | 235-252. |
| ఉపయుక్త గ్రంథ సూచి. | 253-266 |

# తులనాత్మక సాహిత్యం – పరిచయం

నేడు విశ్వవ్యాప్తంగా వివిధ దేశాలలో గౌరవించబడుతున్నది తులనాత్మక సాహిత్యం. ఇది అనేక సంవత్సరాలుగా ఇతరదేశాలలో అభివృద్ధి చెందుతూ ఉన్నప్పటికీ, మనదేశంలో ఇప్పుడిప్పుడే ప్రాధాన్యాన్ని పొందుతున్నది. దీని చారిత్రక నేపథ్యాన్ని గమనించినట్లయితే, "ఇది మొట్టమొదట 1816లో ప్రపంచ సాహిత్యంలో దీని పరిశీలన ప్రారంభమైంది" (Prawer. S.S. 1973. P: 12) 1821 లో Ampere అనే సాహిత్య విమర్శకుడు 'Historic of Comparee' అనే మాటను మొదటిసారిగా వాడటం జరిగింది. తర్వాత 1829 లో ఫ్రాంస్‌లో Valleman అనే అతను 'Litterature Comparee' అనే మాటను ప్రయోగించి సాహిత్యరంగంలో మొదటివాడైనాడు. దీన్ని ఫ్రెంచి వారు బాగా ఆదరించారు.

తులనాత్మక సాహిత్యం అనే దానిని

1848లో ఇంగ్లీషులో Mathew Arnold ప్రయోగించటం జరిగింది. సాహిత్య బోధనలో శాస్త్రీయత కోసం అన్వేషిస్తూ ప్రయోగాలు చేస్తూ Arnold ఆ స్ఫూర్తితోనే 'Comparative Literature' అనే మాటను వాడారు. అంటే సాహిత్యానికి సంబంధించిన శాస్త్రీయతకు మరో పేరుగానే 'Comparative Literature' అని Arnold ప్రయోగించాడు.

19వ శతాబ్దంలో Mathew Arnold వాడిన 'Comparative Literature' అనే పదం ఆంగ్ల సాహిత్యంలో పెద్ద దుమారం లేపింది. Comparative Literature ను వ్యతిరేకించిన వారు లేవనెత్తిన అంశాలివి:

1. ప్రపంచంలో ఏ వ్యక్తీ 'Comparative' దృష్టితో 'Literature' ని సృష్టించడు.

2. ప్రతి రచన ఒక ప్రత్యేకమైన విశిష్టతను స్వయం

ప్రతిపత్తిని కలిగినటువంటిది. ఏ రచనవైనా దేనికదే గ్రహించాలి గాని మరొదానితో 'compare' చేసి చూడటం అనేది అశాస్త్రీయమైన విషయం.

3. సాహిత్యం అంటే ఏదైన ఒక భాషలో వెలువడ్డ ఒక సృజనాత్మక రచన అని అర్థం. ఒక సృజనాత్మక రచనపై, సృజనాత్మకంగా వ్రాసిన మరో 'రచన' కూడ సాహిత్యం కావచ్చు. సాహిత్య లక్షణాన్ని ప్రధానంగా నిర్దేశించేవి భాష, సృజనాత్మకత: ఈ రెండింటితో సంబంధం లేకుండా 'Comparative Literature' ఎలా వస్తుంది?. కనుక ఈ ప్రతిపాదన అతార్కికమైనది.

ఈ విధంగా ఆంగ్లవిమర్శకులు దీన్ని తూర్పార బట్టారు. కాని ఆ తర్వాత Mathew Arnold వంటి పండిత విమర్శకులు దీన్ని బాగా ఆదరించారు.

Middle English లో మొట్టమొదటిసారిగా 'Comparative Literature'. Latin లోని 'Comparative' అనే పదం నుండి నిష్పన్నమైనది.

తొలిసారిగా Arnold 1848లో 'Comparative Literature' అన్న మాటను వాడటం నిజం. అయితే ఈ అధ్యయన క్షేత్రానికి ఒక గుర్తింపు రావటానికి కృషి చేసినవాడు H.M. Posnatte. 1886లో ఆయన తన పుస్తకానికి 'Comparative literature' అనే పేరు పెట్టి ఆ మాటను బహుళ ప్రచారం లోకి తెచ్చాడు. తర్వాత Posnatte 1901లో Contemparory Review అనే పత్రిక 79వ సంచికలో 'The Science of Comparative' అనే వ్యాసాన్ని ప్రచురించి, ఈ క్రొత్త అధ్యయన విషయం యొక్క శాస్త్రీయతను మరింత స్పష్టతను ఆవిష్కరించాడు.

ఈ విధంగా 'Comparative Literature' అనేది విశ్వవ్యాప్తంగా వివిధ పరిణామాలుగా రూపొంది స్థిర రూపాన్ని సంతరించుకున్నది.

### 1.1.1. భారతీయ భాషలు :

భారతదేశంలో తులనాత్మక సాహిత్యానికి ఒక గొప్ప అవకాశం ఉంది. ఆధునిక భారతీయ భాషలలోని సాహిత్యాలపై ఇంగ్లీషు యొక్క ప్రభావం ఉంది. ఈ ప్రభావం ఒక క్రొత్త సాహిత్య శైలికి మార్గాన్ని చూపింది. అంటే నవల, చిన్నకథలు, వ్యాసాలు మొదలైన రచనావిధానాన్ని భారతీయ భాషలలో ప్రవేశపెట్టడానికి దారి చూపింది.

భారతదేశం భిన్న సంస్కృతులకు, భిన్న సాహిత్యాలకు నిలయాలం. ప్రాచీన కాలంలో భార

తీయ సాహిత్యం ఎక్కువగా సంస్కృత ప్రభావంతో సాగినట్లే, ఆధునిక కాలంలో సాహిత్యం అంతా ఎక్కువగా ఇంగ్లీషు సాహిత్య ప్రభావంతో సాగుతున్నదని చెప్పవచ్చు. అయితే మొన్న మొన్నటి వరకు భారతీయ సాహిత్యమంతా దాదాపు సంస్కృత సాహిత్య మూలమేనని చెప్పవచ్చు. అందుకే Nirmala Jain గారు "ఏదో ఒక భాషను కాని, ఏదో ఒక సాహిత్యాన్ని కాని, భారతీయత అనే ముద్రతో సంభావించలేము. ఎంతో కొంత సంస్కృతం మాత్రమే అచ్ఛమైన భారతీయతకు ప్రాతినిధ్యం వహిస్తుందనుకోవాలి." (Jain. 1989. P: 80) అరబ్బీ, పారశీక భాష కూడా కొంత వరకు భారతదేశ భాషల మీద ప్రభావాన్ని చూపాయి. "కొంకణి భాషపై పారశీక భాషా ప్రభావం పూర్తిగా ఉందని శ్రీ శిశిర కుమార్ దాస్ గారు అన్నారు." (Sisir Kumar Das. 1972. P.4) నేటి కాలంలో మాత్రం మన భాషా సాహిత్యాలు ఇంకా ఇంగ్లీషు భాషా సాహిత్యాలుగా ప్రత్యేక రూపాన్ని సంతరించు

కుంటున్నాయి. అందుకే తులనాత్మక సాహిత్య పరిశీలన కొన్ని భారతీయ భాషలలో జరుగుతున్నప్పటికీ ఎక్కువగా ఇండో- ఇంగ్లీషు సమ్మేళనంలోనే జరుగుతున్నదని చెప్పవచ్చు.

ఈ విధంగా భారతీయ సాహిత్యం లో కూడ తులనాత్మక సాహిత్య అధ్యయనం ఒక విస్తృత పరిధిని కలిగి ఉందని చెప్పవచ్చు.

## తులనాత్మక సాహిత్యం : నిర్వచనాలు :

ఒక వస్తువును మరొక దానితో పోల్చి పరిశీలించడాన్ని తులనాత్మక పరిశీలనం అనవచ్చు. దీనిని సాహిత్యానికి అన్వయిస్తే రెండు లేక అంతకంటే ఎక్కువ భాషలలోని సాహిత్యాలను పోల్చి పరిశీలించి చేసే అధ్యయనాన్ని తులనాత్మక సాహిత్యమనవచ్చు.

స్థూలంగా ఆయా రెండు భాషల సాహిత్యాలలోని విశిష్టాంశాల గుర్తింపే తులనాత్మక సాహిత్యం.

భిన్న వ్యక్తులతో, భిన్న కుటుంబాలతో, భిన్న సమాజాలతో, భిన్న రాష్ట్రాలతో, భిన్న రాజ్యాలతో గల సంబంధ బాంధవ్యాల వల్ల సమాజానికి ఎట్లా అభివృద్ధి కలుగుతుందో అట్లాగే సాహిత్యం కూడా భిన్న భాషా సాహిత్యాలతో సంబంధ బాంధవ్యాలవల్ల విశ్వజనీనత వైపుగా పయనించి వికసిస్తుంది.

T.S. Eliot అభిప్రాయంలో తులనాత్మక సాహిత్యమంటే, " పోల్చిచూడటం, విశ్లేషణ అనేవి విమర్శకునికి ముఖ్యమైన సాధనాలు. పోల్చిచూడటం లోని మెళకువలు సాహిత్య విమర్శకుని విశ్లేషణ మూల్యాంకన ప్రక్రియలో భాగమౌతాయి. అంటే ఒక రచనను అనుశీలించేటప్పుడు విమర్శకులు తరచుగా

అదే భాషలోని, లేదా ఇతర భాషలలోని అటువంటివే అయిన రచనలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతారు''[1] (Tiwari. 1977. P: 140)

ఠాగూర్ యొక్క అభిప్రాయంలో తులనాత్మక సాహిత్యమంటే 'విశ్వ సాహిత్య' (vishva sahitya). అసలు సాహిత్యం అనేది ఏ ఒకరి సొత్తు కాదని చెప్ప ఠాగూర్ అభిప్రాయాన్ని సార్థకంగా ఇట్లా వివరించారు. మానవులు నివసించే స్థలాల మొత్తం అనటం ఎట్లా సరి కాదో సాహిత్యం

---

1 "Comparison and analysis are the chief tools of the critic. Techniques of Comparison from a natural part of the literary critic's analytic and evaluative Process: in discussing one work critics frequently have in mind and almost as frequently appeal to works in the same or another language." (V.N. Tiwari. 1977. P. 140)

అనేది కూడా కేవలం ఏ కొందరు వ్యక్తుల రచనల మొత్తం కాదు. కాని చాలామంది సాహిత్యాన్ని ఈ దృష్టితోనే చూస్తారు. ఇటువంటి సంకుచితమైన ప్రాంతీయ భావనను వదిలిపెట్టి సాహిత్యం పట్ల ఒక సమగ్రమైన దృష్టిని అలవరచుకోవాలి. ఏ ఒక్కరి రచన అయినా విశ్వజనీనమైన మానవ మేధ యొక్క సృజనలోని భాగమే అని, ఆ విశ్వజనీనమైన సృజన ఆయా వ్యక్తుల ద్వారా విశ్వసాహిత్యంగా అభివ్యక్తమౌతున్నదని గ్రహించాలి.*

---

*"Just as this earth is not the sum of patches of land belonging to different people and to know the earth as such is sheer rusticity, so literature is not the mere total of works composed by different hands. Most of us, however, think of literature in what I have called the manner of the rustic. From this narrow provincialism we must free ourselves. We must strive to see the work of each author as a whole, that whole as a part of man's universal creativity and that universal spirit in its manifestations through world literature." (Pathak 1987: 20)

ఇంగ్లీషులో తులనాత్మక విమర్శకు మార్గదర్శకుడిగా Mathew Arnold ని చెప్పవచ్చు. ఈయన "ప్రతి విమర్శకుడు ఒక గొప్ప సాహిత్యానికి వారసుడై ఉండాలి. దాన్ని అతడు చక్కగా అధ్యయనం చెయ్యాలి. దానితో పాటుగా పరాయి సాహిత్యాన్ని గురించి కూడా తెలుసుకొని ఉండటం మంచిది."* అని చెప్పాడు.

R.K. Dhawan అభిప్రాయంలో తులనాత్మక సాహిత్యం అంటే " ఒక సాహిత్య గ్రంథాన్ని ఇంకొక సాహిత్య గ్రంథంతో పోల్చటం (any literary work that compares). అందుకు ఒకే

---

* Every critic Should try and posses one great literature, atleast besides his own and the more unlike his own, the better. (R.S. Pathak. 1987: P.22).

ప్రక్రియకు చెందిన రెండు గ్రంథాలను గ్రహించి వాటి లోని నిర్మాణాన్ని గాని, శైలిని గాని తాత్త్విక దృష్టిని గాని పోల్చి చూడవచ్చు. ప్రపంచంలోని ఏ రెండు భాషలలోని సాహిత్యాన్ని అయినా గ్రహించవచ్చు*

Remark అభిప్రాయంలో తులనాత్మక సాహిత్యం ఏదో ఒక దేశానికి మాత్రమే పరిమితమైనది కాదు. ఇది రెండు సమాజాల మధ్య

---

* "Such a Camparison Could be in terms of Structure, Style or the philosophic vision or between different texts of the Same genre in a given literature. Comparative literature Studies interaction between literatures in various Countries in various languages" (R.K. Dhawan. 1987: P.9).

సాహిత్య పరమైన సంబంధాన్ని మాత్రమే కాక విజ్ఞానాలు, కళలు, తాత్విక చింతన, చరిత్ర, సామాజిక శాస్త్రాలు, మతం మొదలైన రంగాలలో ఆ సమాజాల విజ్ఞానాన్ని గురించి కూడా తెలియజేస్తుంది.*

ఈ విధంగా తులనాత్మక సాహిత్యం గురించి ప్రాచ్య - పాశ్చాత్య పండితులు వివరించారు.

* "The Study of Comparative literature is not Confind to one particular Country. It deals with the relationships between literature, on the one hand, and the other areas of knowledge and belief, Such as arts, philosophy, history, Social sciences, religion on the other" (R.S. Pathak. 1987: P. 23).

# ఠాగూర్ - జాషువాల
# జీవితాల సంగ్రహ చరిత్ర

### 1.2.1.1. రవీంద్రుని జననం:

అది 1861 వ సంవత్సరం మే 7వ తేదిన దేవేందర్ నాథ్ ఠాగూర్, శారదా దేవి అను పుణ్యదంపతులకు రవీంద్రుడు వంగదేశంలో జన్మించాడు. వీరి సంతానంలో ఆఖరి వాడు అందరికన్నా చిన్నవాడు రవీంద్రుడే. రవీంద్రుని కన్నా పెద్దవారంతా మంచి పండితులు.

**1.2.1.2. బాల్యం:** రవీంద్రుని బాల్యం అంతా కలకత్తా నగరంలోనే జరిగింది. ఆ నాడు కలకత్తా నగరం అభివృద్ధి చెందలేదు. ఆరోజులలో బస్సులు మొదలగు వాహనములు లేవు. ప్రజలు పల్లకిలలో, గుర్రాలపైన ప్రయాణం చేసేవారు. రవీంద్రుని ఇంటిలో పాతకాలము నాటి పల్లకి ఒకటి వుండేది. రవీంద్రుడు బాల్యంలో దానియందు కూర్చొని తనకు తాను గొప్పగా భావించుకొనేవాడు.

రవీంద్రునికి చిన్నతనంలో ఆనాటి పిల్లలతో తగవులన్నా, ఉద్రేకాలన్నా గిట్టేవికావు. రవీంద్రుడు తన బాల్యజీవితాన్ని ఎక్కువగా గృహపరిసరాలతోనే గడిపాడు. రవీంద్రుడు పుట్టే నాటికి వాళ్ళ కుటుంబ పరిస్థితులు బాగుపడి పూర్వ ఔన్నత్యాన్ని సంతరించుకున్నది. కాని నిత్య జీవితంలో మాత్రం సామాన్య కుటుంబంలాగే జీవించేవారు. మధ్య తరగతి కంటే ఒక మెట్టు తక్కువ కుటుంబంలో పెరిగే పిల్లల్లాగా ఠాగూర్ పెరిగాడు. అయితే అలాంటి పిల్లలకు ఉండే స్వేచ్ఛ సదుపాయాలు మాత్రం ఠాగూర్‌కి లేవు. ఠాగూర్ ఆయన తల్లికి కడగొట్టు సంతానం, అందుకే తల్లి చూపవలసినంత శ్రద్ధను ఆయన తల్లి ఆయన విషయంలో చూపలేక పోయింది. ఆయన నాలుగు, అయిదు సంవత్సరాల నుంచి నౌకరుల చేతులలో పెరిగాడు.

### 1.2.1.3. రవీంద్రుని విద్యాభ్యాసం:

రవీంద్రునికి అయిదవ ఏటనే అక్షరా

భ్యాసం జరిగింది. ఎనిమిదవ యేట 'ఓరియంటల్ సెమినరీ' లో చేరాడు. ఆ తరువాత కొద్ది మాసాలకే కలకత్తా నార్మల్ స్కూలులో చదివాడు. ఆ కొద్దికాలానికే 'బెంగాలి అకాడమి' లో చేరాడు.

రవీంద్రుడు ఎక్కువగా ఇంటి వాతావరణంలోనే పెరిగాడు. వాళ్ళ కుటుంబం వంద సంవత్సరాలకు పైగా కలకత్తాలో స్థిరపడి వుంది. ఆయన కలకత్తాలోనే అడపా, దడపా స్కూలుకి వెళ్ళేవాడు. రవీంద్రుడు ఎప్పుడు ఏకాగ్రతతో చదివేవాడుకాదు. స్కూలు మానుటకై తప్పించుకొని ఠాకూర్ భవనంలో దాగుకొనేవాడు. స్కూలు చదువు అంటే ఆయనకి మొదటి నుండి విముఖత వుండేది. అందుకే ఆయన తండ్రి రవీంద్రుని చదువుకోసం ఇంట్లోనే ఉపాధ్యాయులను నియమించాడు. ఇంటి పట్టున ఉండే ఆయన అన్ని నేర్చుకొన్నాడు. కాని రవీంద్రునికి సాధారణ విద్యమీద

గాక కవిత్వం మీద యంత్రపత్రికలు రాయటం మీద మన స్సు లగ్నమయ్యేది. తండ్రి దేవేందర్ నాథ్ ఇతనికి స్వయంగా సంస్కృత, వ్యాకరణం ఛందోలంకారాలు, జ్యోతిష్యం మొదలైనవి భోదించేవాడు. ఉదయం సాయంత్రం మల్లయుద్ధ ప్రవీణులచే కుస్తీ పట్టటం నేర్పించేవాడు.

1.21.4 కవితా పరిశ్రమ :

కొద్ది కాలం తర్వాత రవీంద్రుడు కలకత్తాలోని సెయింట్ జేవియర్ స్కూలులో చేరాడు. అప్పుటినుండి రవీంద్రుడు తన రచనా వ్యాసంగం మొదలు పెట్టాడు. ఆయనకి సాహిత్యములో ప్రవేశం సేవకులద్వారా కుటుంబాన్ని ఆశ్రయించుకొని ఉన్న వృద్ధుల ద్వారా కలిగింది. కృత్తివాస రామాయణంలోనించి, కాశీరామ్ మహాభారతాన్నుంచి వాళ్ళు పద్యాలు చదివే వాళ్ళు. శబ్దాలంకారాలతో కూడిన దాశరథీ రాయ్ రచనల్ని కూడా చదివేవాళ్ళు. రాగరంజితాలైన మధుకాన్ గీతాలలోంచి

కొన్ని పాటలు పాడేవాళ్ళు. ఇవన్నీ తమ ప్రభావాన్ని బాల ఠాగూర్ కోమల హృదయం మీద చూపించాయి. ఆయన పెద్దన్న కాళిదాసు యొక్క 'మేఘదూత్' కావ్యాన్ని చదువుతుంటే కాళిదాసు భాష శ్రావ్యంగా ఉండి ఠాగూర్‌కి నచ్చింది. కొన్ని సంవత్సరాల తరువాత ఆయనే సంస్కృత మేఘదూతం చదివినప్పుడు, కాళిదాసు ప్రతిభ అతడిని ముగ్ధుణ్ని చేసింది. తన బాల్యంలో గది కిటికీలోంచి వానాకాలంలోని మబ్బుల్ని చూస్తూ తాను భావాంబర వీధిలో విహరించేవాడు.

రవీంద్రుడు బాల్యంలోనే జయదేవ్ పద గీతాల చందస్సును తనంత తానుగా విభజించి చూడటం బంకిం చంద్ర ఛటర్జీ నవలలు మొదలుకొని, తాను చదవదగిన వంగ రచనల్ని చదివేవాడు. చండీదాస విద్యాపతులు, వైష్ణవ గీతాల్ని పట్టించటం జరిగింది. మైకేల్ మధుసూదన్ దత్తు రచించిన

కవిత్వాన్ని కూడా చదివాడు. ఇంగ్లీషు కవిత్వాన్ని కూడా ఆయన ఆస్వాదిస్తూ, ఆనందిస్తూ చదివేవాడు. తన అన్న అయిన సత్యేంద్ర నాథ్ రవీంద్రునికి ఆంగ్లసాహిత్యాన్ని, ఆంగ్ల క్రమశిక్షణను బోధించి అతనిని ఇంగ్లాండు ప్రయాణానికి సిద్ధపరచాడు. ఇంగ్లాండులో ఒక పబ్లిక్ విశ్వవిద్యాలయంలో రవీంద్రుడు విద్యాభ్యాసం చేసెను. బారిస్టర్ చదువు కొంతకాలం చదివి ఆసక్తి లేక ఆపివేశాడు.

### 1.2.2.1. జాషువ జననం :

అది 1895 సెప్టెంబరు 28వ తేదీ శని వారపు ఉదయాన గుంటూరు జిల్లా వినుకొండలోని ఊరికి దూరంగా ఉన్న చిన్నమ్మ తోటలో లింగమాంబ ఒక మగ బిడ్డను కన్నది. ఆ బిడ్డ పేరే జాషువా. ఆయన తండ్రి వీరయ్య. ఆ బిడ్డను వీరయ్య, లింగమాంబలు అల్లారు ముద్దుగా పెంచారు. ఎందుకంటే అంతకుపూర్వం పుట్టిన పిల్లలు ఎవ్వరూ బ్రతకనందునా, చాలా కాలానికి జాషువా పుట్టుట వలన. జాషువా పుట్టిన పది యేండ్లకు తమ్ముడు తోడైనాడు.

### 1.2.2.2. బాల్యం :

బాల్యంలో జాషువా కొంటెతనానికి, అల్లరికి పెట్టిందిపేరు. ప్రతిరోజు ఏదో తగాదాలు తెచ్చి పెట్టేవాడు. పెరిగినది పల్లెవాతావరణం కావటంవల్ల స్నేహితులతో కలసి పాన్పంగి పిట్టలను వేటాడేవాడు. ఇంకా చిలుకలను, గోరు వంకలను పట్టి పంజరంలో బంధించేవాడు. చెట్లపై తిరిగే ఉడుతల కంఠాలకు ఉచ్చు

వేసేవాడు. అప్పుడే పుట్టిన చిన్న చిన్న కుక్క పిల్లల్ని తెచ్చి పెంచేవాడు. తన ఈడు పిల్లలతో కలసి కొట్లాడటం, తిట్టుకోవటం, కుస్తీలు పట్టటం మొదలైన చేష్టలు చేసేవాడు.

జాషువా చీకు చింతా లేకుండా బాల్యంతో గడిపినప్పటికీ అది ఎంతో కాలం నిలువలేదు. కులం వల్ల అవమానం, దారిద్ర్యం వల్ల దైన్యం మొదలైన అవమానతలు జాషువా లేత మనస్సును ఎంతగానో గాయపరచాయి. అందుకే జాషువా బాల్యం 'వడ్డించిన విస్తరి కాదు' అని తెలుస్తుంది. ఈ విషయంలో ఆచార్య జి. ఎన్. రెడ్డి గారి మాటలను ఉట్టంకిస్తూ డా. భాస్కర చౌదరి గారు ఇట్లు అన్నారు. జాషువా జీవితం "విస్తరికి వడ్డనకు వెదుకులాడిన జీవితం, విస్తరి దొరికినప్పుడు వడ్డనకు, వడ్డన వున్నపుడు విస్తరికి కొట్టుమిట్టాడిన బ్రతుకు వారిది" (భాస్కర చౌదరి. 1979:7)

జోషువా బాల్యంలో జరిగిన ఒక సంఘటనను గమనించినట్లయితే 'ఆ ఊరిలో ఒకరోజు నాటకం వేస్తున్నారు. అయితే ఆరోజులలో మైకులు సరిగా అందుబాటులో లేనందున డప్పువాడు చాటింపు వేసి చెబుతున్నాడు. ఏమనంటే '' అంటరాని వారికి ప్రవేశం లేదయ్యో!'' అంటూ చెప్తున్నాడు. అయితే జోషువాది తెలిసీ తెలియని వయస్సు కాబట్టి, నాటకం చూడాలనే కుతూహలంతో అక్కడికి వెళ్ళి టికెట్టు కొన బోయాడు. అంతలోనే ఒకడు 'నువ్వు అంటరానివాడి వి' 'లోనికి రాకూడదు' అని అన్నాడు. ఈ సంఘటన జోషువా పసి హృదయాన్ని ఎంతగానో బాధపెట్టింది.

జోషువా బాల్యంలో జరిగిన మరో సంఘటన. అతని కొంటెతనాన్ని రుజువు చేస్తుంది. ఆ సంఘటనను హేమలతా లవణంగారు ఇట్లా వివరించారు. జోషువాకు పిట్టలంటే తగని మోజు. ఒకరోజు

తినడానికి తిండి లేని ఒక దీన కుటుంబం తలదాచుకోవటానికి జాషువా ఇంటికి వచ్చింది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు, అతడు జాషువా కంటే కొంచెం చిన్నవాడు. ఆ బాలుడు తన ప్రాణసమంగా చక్కని కౌజు పిట్టను పంజరంలో పెట్టి పెంచుకుంటున్నాడు. ఆ కౌజు పిట్టను చూసి తనకు అదికావాలని తన తల్లి దగ్గర మారాం చేశాడు జాషువా. పిట్టలన్నా జాషువాకు మక్కువైతే, ఆ కుమారుడికి తల్లికి ఎక్కడలేని మమకారం. అప్పుడు పిట్టను రొక్కం యిస్తే యిస్తారా? అని బేరమాడింది జాషువా తల్లి. ఆ మాటలు విని ఆ పిల్లవాడు ఏడ్వటం మొదలెట్టాడు. దానితో బేరం చెడిపోయింది. జాషువాలో పట్టలేని ఆగ్రహం వచ్చింది.

జాషువా ఎలాగో ఆ కోపాన్ని అణచుకొని, ఎలాగైనా ఆ కౌజు పిట్టను కాజేయ్యాలని ఆలోచిస్తూ ఉన్నాడు. అప్పటికే అందరు నిద్రపో

యారు. ఆ కౌజుపిట్టను అమాంతంగా తీసికొని పోయి, చెట్టుమీద గూటిలో దాచివేశాడు. ఏమీ ఎరుగని నంగనాచిలా వచ్చి గుర్రుపెట్టాడు. అప్పటికి తెల్లవారుతూ వుంది అందరూ నిద్రలేచారు. పిట్ట పోయిందని ఆ కుర్రవాడు వెదకటం మొదలెట్టాడు. జాషువా కూడా పిట్ట పోయిందనే సానుభూతితో నలుమూలలు అన్వేషణ మొదలు పెట్టాడు. పక్షి పోయిందనే నిరాశతో వాళ్ళు పయనమయ్యారు. ఇంతలో గుట్టు రట్టు చేస్తూ జాషువా చేసిన నేరం బయట పెట్టడానికా అన్నట్లు ఆ కౌజు పిట్ట కూసింది. తనగుట్టు బయటైందని జాషువా భయపడ్డాడు. ఆ బాటసారులు పిట్టను తీసుకొని వెళ్ళిపోయారు.

ఆ తర్వాత జాషువా తల్లి లింగమాంబ కుమారుణ్ణి పిలిచి "నాయనా! దొంగతనం చేయకూడదు," అని దొంగతనం వల్ల సంభవించే ప్రమాదాన్ని వివరించి, కుమారునికి నీతి నేర్పింది. కాని

"తల్లి బోధకన్న దిట్టంబుగా పెట్టి, చెప్పి పోయె నాకు నీతిగతి" (జాషువా ఖండ కావ్యా) అని బాల్యంలో తాను నేర్చుకున్న గుణపాఠాలను జ్ఞాపకం చేసుకున్నాడు జాషువా.

ఈ విధంగా చిన్ననాటి నుండి చిలిపిగా, కొంటెతనంగా జాషువా పెరిగినప్పటికీ, ఆయన తల్లి నీతి, సత్యం మొదలైన గుణాలను నేర్పింది. తండ్రియైన వీరయ్య కూడా జాషువాకు చిన్నప్పటి నుండి నీతి, దైవత్వ బోధలు చేయటం జరిగింది.

తాను బాల్యంలో తిరిగి చూసిన వినుకొండ పరిసర ప్రాంతాలు కొన్ని భాస్కరుని జీర్ణ స్వర్ణ దుర్గాలి, టిప్పు సుల్తాను కట్టించిన మసీదు, రామలింగేశ్వర స్వామి ఆలయం, ఆంజనేయాలయం, అంకాళి దేవత, తోగబావి, ఊరికి తూర్పుగా ఉన్న మసీదు, గుబ్బ

లయ్ని గుట్టలు, సీతాకుండ తీర్థము, తెల్లదొరలు శేయ నించిన సమాధులు, వల్లకాటి శ్మశానవాటికలో సమాధి చేయ బడిన జాకీ మొదలైన వారి స్మృతులు ఇది జాషువా హృదయంలో ఎక్కడ ఉన్నప్పటికీ మెదలాడే ప్రాంతాలు. అవి ఆయన మనస్సులో చెరగని ముద్రవేశాయి. ఇంకా జాషువా బాల్యంలో చూసిన దృశ్యాలలో ఆయన మనస్సును కదిలించింది. జిల్లా అధికారి పెద్ద పులితో పోరాడి చనిపోయిన సంఘటనలు ఆ దుర్వార్తను విని అతనిని పెళ్ళి చేసుకోవాలనుకున్న హైందవ యువతి వైధవ్యాన్ని సూర్చి ఇంకా తన చిన్ననాటి స్నేహితురైన 'సాచే' ఆకస్మికంగా మరణించుట, ఆ బాలిక స్మృత్యర్థం శ్మశాన వాటికలో శిలాఫలకం నెలకొల్పుట, ఈ సంఘటనలు జాషువాపై ఎంతో ప్రభావాన్ని చూపాయి. వీటితో పాటు జాషువా బాల్యంలోనే ఎదుర్కొన్న 'సాంఘిక అసమానతలు' ఆయన మనస్సును ఎంతగానో గాయపరిచాయి.

1.2.2.3. <u>విద్యాభ్యాసం</u> : అయిదవ సంవత్సరం రాగానే వినుకొండలోని ఫాదర్ బడికి పంపించాడు. గురువమ్మ జాషువాకి టీచరు, ఆ బాలుని కొంటె చేష్టలు లెక్క చేయక కొట్టకుండా, తిట్టకుండా ఆ బాల జాషువాను బుజ్జగించి ఒకటి రెండు తరగతులను చదివించింది. ఆ విధంగా ఫాదర్ బడిలో జాషువా క్రమంగా ఉత్తీర్ణులయినారు. జాషువా హైయ్యర్ గ్రేడ్ బోర్డు ఎలిమెంటరీ స్కూల్లో చేరాడు. అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు అందరు సవర్ణ హిందువులు కావడం వల్ల పంచమ జాతి మీద కోపంతో పైగా అంటరాని కులం వారనే భేదంతో జాషువా మీద తక్కువ శ్రద్ధ చూపేవారు. ఒక పైశాచి బాలుడూ, మరికొందరు జాషువాను దూరంగా తొలగిపోమన్నారు. కాని జాషువ తొలగి పోకుండా వారితో కొట్లాటకు దిగడం జరిగింది. తరువాత జాషువా తన తల్లికి చెప్పాడు. అప్పుడు జాషువా తల్లి కుమారుని ముద్దాడుతూ

"నాయనా! ఇది భయంకరమైన దేశం. ఇక్కడ కుల భేదాలు గోడలు కట్టుకొన్నాయి. పంచమ జాతి వారికి కూడు పుట్టదు, మానవతా పుట్టదు, అసలు జన్మమే పుట్టదు, ఏసు ప్రభువు ఒకడే వారికి దిక్కు" (వాకథ: మొ.భా. ప్ర. ) అని బోధించింది. అప్పటి నుండి జాషువా మనసులో పంచమ జాతిని తక్కువ జాతిగా ఏ విధంగా చూస్తున్నారో అనుభవపూర్వకంగా తెలిసింది.

చిన్నతనం నుండే జాషువా తల్లిదండ్రుల పెత్తనాన్ని సహించేవాడు కాదు. కట్టుకథలంటే ఒప్పుకొనేవాడు కాదు. ఆ నాటికి ఇంకా గాంధీజీ దళిత జాతుల సముద్ధరణ కోసం నడుము బిగించలేదు. ఆ స్కూల్లో పంచమ జాతి కోసం ప్రత్యేకంగా ఒక పాత బెంచి, పలకలు, పుస్తకాలు, బలపాలు భద్రంగా ఉంచుకోవటం కోసం ఒక

హక్కు ఏర్పరచబడింది. అలాంటి వాతావరణం చిన్నారి భాషయా హృదయాన్ని ఎంతగానో కలచి వేసింది.

బాల్యంలో ట్రైనింగ్ స్కూల్లో చదువుతున్న సమయంలోను ఆ తరువాతి కాలంలోను భాషయాను ఈ అసమానతలు వెంటాడుతున్నాయి. ఇలాంటి సమయంలోనే భాషయా ఆలోచనా శక్తి సమస్త దిక్కులకు ప్రసరించి ఆలోచింపచడం జరిగింది.

2.2.4. <u>కవితా పరిశ్రమ</u> :

భారతీయ సంస్కృతిని శాసించే వేదాలు, ఉపనిషత్తులలో 'కవి' అనే శబ్దం దేవుని పరంగా వాడబడింది. 'శివుణ్ణి కవినాయ్ కవిః' అంటారు. అది క్రమంగా 'ఋషి' పరంగా వాడుకలోకి వచ్చింది. అందుకే 'నా నృషిః కురుతే కావ్యం' అనే లోకోక్తి ఏర్పడింది. ఆదికవులైన వాల్మీకి, వ్యాసుడు మొదలైన వారు ఋషులుగా గుర్తించబడ్డారు.

వారి కావ్యాలు అందరికీ మార్గదర్శకాలైనాయి. ఋషి అంటే ద్రష్ట, ఈ ద్రష్టే వస్తుతత్వతత్వాన్ని దర్శించగలుగుతున్నారు. ఇతనినే శాస్త్రాలు 'కవి' గా పేర్కొంటున్నారు. కాబట్టి కవి కావాలంటే ఎంతో పరిశ్రమ చేసినవాడు మాత్రమే కాగలడు.

అయితే అందువలన ఈ కవిత్వ పరిశ్రమకి కవియే బ్రహ్మయని ఆనందవర్ధనుడు ఇలా అంటాడు.

"అపార కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః
యథా స్మై రోచతే విశ్వం తథేదం పరివర్తతే
శృంగారీ చేత్కవిః కావ్యే జాతం రసమయం జగత్
స ఏవ వీతరాగశ్చేత్ నీరసం భావదేవ తత్
భావానన చేతనా నపి చేతన వచ్చేతనా నచ్చా
చేతనవత్
వ్యవహారయతి యథేష్టం సుకవిః కావ్యే స్వాతంత్ర్య
తయా"

ఈ విధంగా ప్రాచీన అలంకారికులు ఋషుల వంటి వారు అందుకే వారి రచనలు నాటికీ, నేటికీ ఆదర్శప్రాయాలైనాయి.

ఠాగూర్ జాషువాల కావ్యాలు కూడా ఈ కోవకు చెందినవేనా? ఇరువురు సాహితీ ప్రపంచం లో కవులుగా సత్కరింపబడిన వారేనా? అనే సందేహం రాకమానదు. కాబట్టి కవితా యోగం వీరిరువురికి ఏ ఏ విధంగా సిద్ధించినదో పరిశీలిద్దాం.

మొదట ఠాగూర్‌కి సాహిత్యంతో సంబంధం సేవకుల ద్వారా, కుటుంబాన్ని ఆశ్రయించుకొన్న వృద్ధులద్వారా కలిగింది. కృత్తివాస రామాయణం నుండి, కాశీరామ్ మహాభారతాన్నుంచి వాళ్ళు పద్యాలు చదివే వాళ్ళు. శబ్దాలంకారాలతో కూడిన దాశరథిరాయ్ రచనల్ని కూడా చదివి వినిపించేవాళ్ళు. ఇవన్నీ బాల్యంలో

ఉన్న రవీంద్రుని కోమల హృదయంపై ప్రభావాన్ని చూపాయి.

జాషువా కూడా విద్యార్థి దశలోనే సమాజంలో అనేక కష్టాలను ఎదుర్కొన్నాడు. చిన్న తనంలోనే పురాణ, ఇతిహాసములను చదవటం ప్రారంభించాడు. అయితే వాటిని చదివి, తన భావనలో వ్యక్తం చేయటానికి జాషువా దగ్గర తగినంత భాష లేదు. ఠాగూర్ వలె జాషువాకు ఎవరూ చదివి వినిపించలేదు. అయినప్పటికీ తానే ఎట్లా కష్టపడి చదివేవాడు.

ఠాగూర్‌కి ఆయన పెద్దన్న ద్విజేంద్ర నాథ్ కాళిదాసు యొక్క మేఘదూత కావ్యాన్ని చదువుతుంటే, సంస్కృతంలో పరిచయం లేనప్పటికీ ఠాగూర్‌కి కాళిదాసు భాష శ్రావ్యంగా ఉండి, ఠాగూర్‌కి నచ్చింది.

అదే విధంగా బాల్యంలోనే కిటికీ లోంచి నానాకాలం లో మబ్బుల్ని చూస్తూ భావంభరవీథిలో విహరించే వారు ఠాగూర్.

పురాణేతిహాసాలను చదువుతుంటున్న జాషువాను చూచి, క్రైస్తవులు ఉగ్రులైనారు ఎందు కంటే జాషువా హిందువైపోతున్నారని, మరోప్రక్క హిందువులలో కూడా సంచలనం కలిగింది. ఎందుకంటే అంటరాని వాడు మన శాస్త్రాలు చదవటమా? అని ఒక వైష్ణవ పూజారి జాషువా కవిత్వం విని

" తేరిపార నన్ను దిలకించి మాటల
నడుమ లలితకళల గొడవదెచ్చి
పృథివిసురులు దక్క నితర జాతులకైత
లల్లరాదు నేరమంద్రు బుధులు" (హేమలతా లవణం : 1986 : పు. 10) అని 'కవితలల్లిన అంటరాని వాడిని నరికినను సమంజసమే' అని పురాణాలు ఘోషి

స్తున్నాయని ఆ వైష్ణవ పూజారి జాషువానుద్దేశించి అన్నాడు. ఈ పరిస్థితులలో కొందరు మిత్రుల సహాయంలో ఊరికి దూరంగా పాడుబడ్డ మసీదులో గుడ్డి దీపపు కాంతిలో పురాణేతిహాసాలు చదువుకున్నాడు జాషువా.

అయితే ఠాగూర్ జయదేవుడి చంధస్సుని తనకు తానే విభజించి చదువుకునేవాడు. వంగ సాహిత్యంలోని బంకించంద్ర ఛటర్జీ నవలలు మొదలుకొని, మిగిలిన కవులందరి రచనలు చదవటం, చండీదాస్, విద్యాపతుల వైష్ణవ గీతాల్ని పఠించటం జరిగింది.

జాషువా కవితా సృష్టి చేయటానికి ఆంధ్ర దేశంలో తిరుపతి వెంకట కవులు, కొప్పరపు కవుల కవితా ప్రదర్శనలు ఒక కారణమైతే, దీపాల

పిచ్చయ్య శాస్త్రిగారితో కలిసి జంట కవిత్వం సాధన
చేయటానికి జోషియా కవితా పరిశ్రమ ప్రారంభించటం
జరిగింది. ఆ సమయంలోని 'ధృవ విజయం', 'హిమ
ద మారర్గ పరిణయం' అనే రెండు నాటకాలను కూడా
వ్రాయటం, చిన్న చిన్న ఖండికలను వ్రాయటం జరిగింది.

రవీంద్రుడు కలకత్తాలోని 'సెయింట్
జేవియర్' స్కూలులో ప్రవేశించినప్పటి నుండే తన రచ
నా వ్యాసంగాన్ని ప్రారంభించెను. 'పృథ్వీరాజ పరాజ
యం' అనే నాటకాన్ని, 'మెక్‌బెత్' బెంగాలీ అను
వాదం ఆయన ప్రథమ రచనలు. ఠాగూర్ వంగ సాహి
త్యంలోని మైకేల్ మధుసూధన దత్తు రచించిన 'మేఘ
నాధ్ వధ్' కావ్యాన్ని వ్యతిరేకిస్తూ 'భారతి'లో ఒక
విమర్శ వ్రాశారు. ఈ విధంగా ఆయన రచించిన
బాల్యరచనలు జాతీయ భావ పూరితాలుగా వెలుగొం
దాయి అని చెప్పవచ్చు. అంటే దాదాపు 14వ ఏటనే

ఠాగూర్ రచనలు చేయటం జరిగింది. ఠాగూర్ హిమాలయ ప్రాంతాలను దర్శించి, కొంతకాలం వరకు తన బాల్య రచనలలో దానిని గూర్చి విశేషంగా వర్ణించటం జరిగింది. ఈ విధంగా ఠాగూర్ చిన్న వయస్సులోనే అనేక ప్రాంతాలు దర్శించటం, తద్వార ఆయనపై భారతీయ కవులతో పాటు, పాశ్చాత్య కవుల ప్రభావం కూడా పడింది.

జాషువాపై విదేశీయకవుల ప్రభావం లేదు కాని దేశీయంగానే జాషువాను అనేకమంది అంటరాని వారు కవిత్వం రాయటం ఏమిటని చీత్కరించటం జరిగింది. అందుకే "జీవితం నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నా గురువులు ఇద్దరు పేదరికం, కులమత భేదం, ఒకటి నాకు సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచిందే గాని బానిసగా మాత్రం మార్చలేదు. వారి ద్వేషాన్ని, కులభేదాన్ని

కూడా చెప్పి నేను మనిషిగా నిరూపించుకోదలిచాను. వారిపై కత్తికట్టాను. అయితే నాకత్తి కవిత. నాకత్తికి సంఘంపై ద్వేషం లేదు. దాని విధానం పై ద్వేషం లేదు'(హేమలతా లవణం: 1986: పు:19) అని జాషువా తన కవితా పరిశ్రమను సాగించాడు.

## ఇరువురిలో భేదాలు:

ఠాగూర్ - జాషువాలు పుట్టింది వేరు వేరు ప్రాంతాలైనప్పటికీ, ఆ పుట్టుక కూడా వేరు వేరు సంప్రదాయాలుగల కుటుంబాలలోనే జరగటం విశేషం. అందుకే ఇరువురిలో ముఖ్యంగా జనన, బాల్య, విద్యాభ్యాసాలలో ఎంతో వైరుధ్యం కనిపిస్తుంది.

ఠాగూర్ కలకత్తా నగరంలో సంప్రదాయబద్ధమైన కుటుంబంలో జన్మించి, సంప్రదాయబద్ధమైన వాతావరణమున పెరగటం జరిగింది. అయితే

దీనికి విరుద్ధంగా జాషువా వినుకొండలోని చిన్న మ్మాతోటలో అంటరాని కులంలో జన్మించి, బాల్యం నుండే సమాజంలోని ఎదురుదెబ్బలకు గురి కావలసి వచ్చింది.

దేవేంద్రనాథ్ మహర్షిగారి సంతతిలో ఠాగూర్ కడగొట్టువాడు. గుర్రం వీరయ్య గారి కుటుంబంలో జాషువా పెద్దవాడు. బాల్యంలో ఠాగూర్ ఇంటి పట్టునే ఎక్కువగా పెరగటం వల్ల తోటి పిల్లలతో తగవులకి, గొడవలకి వెళ్ళేవాడు కాదు. జాషువా అయితే బాల్యంలో తోటి పిల్లలతో తగవులకి వెళ్ళి అల్లరి చిల్లరిగా తిరిగేవాడు. జాషువాకు బాల్యంలో ఉన్న స్వేచ్ఛ, ఠాగూర్‌కి లేదని చెప్పవచ్చు. ఎందుకంటే వారివారి కుటుంబ పరిస్థితులే కారణం అని అనవచ్చు.

జాషువా - రవీంద్రుల జననం, బాల్యంలో కూడా తేడా ఉన్నప్పటికీ, విద్యాభ్యాసంలో ఈ తేడా మరీ ఎక్కువగా కన్పిస్తుంది.

జాషువా, రవీంద్రుల విద్యాభ్యాసాన్ని పరిశీలించినట్లయితే ఠాగూర్ పుట్టుకనే 'నోటిలో బంగారు 'స్పూను' (చెంచా)తో పుట్టితే జాషువాది దానికి భిన్నమైన స్థితి. ఒకరికి విద్యనేర్పించటానికి ఉపాధ్యాయులు ఇంటికి వస్తే మరొకరి స్థితి వారి మాటలతో చెప్పితేనే బాగుంటుంది.

" పంతులొజ్జల్లు సవర్ణ హిందువులు, మాపై గోపముల్గా
యున గొంతుంబంటి గలట్టి యారురు దయాతుల్లొజ్జ
లన్నుంజుల స్వాంతుల్ రెండును తేనియారు"

(నాకథ. మొ.భా. పు: ) పసితనమందే ఎదురైన ఈ సమస్యలు ఎదుగుతు ఆ చిరుహృదయాన్ని ఎంత కలచివేసిందో తెలుస్తుంది, మహాకావ్యాలను

విద్వాంసులు అరటి పండు వలచి నోటి కందిం
చినట్లు స్వగృహంలోనే రవీంద్రునికి జరిగితే, జా
షువాకు ఊరి వెలుపల పాడుబడిన దేవాలయంలో
గడిగాశికి, గబ్బిలాయిల సహాచర్యంతో చిరుతప
ప్రబుద్ధిం క్రింద స్వయంకృషి పై సాగింది. వారి స్థితి
గతులలో ఇంత వైరుధ్యం ఉన్నా బాల్యం నుండే ఇద్దరి
లో కవితా ప్రతిభ మెండుగా కనిపిస్తుంది. దానికి తగిన
కృషి కనిపిస్తుంది.

# ఠాగూర్ — జాషువాల
# కవితా వస్తువుల పరిశీలన

కవిత్వ తత్త్వం పరిపూర్ణంగా తెలిసిన
ఇద్దరు కవులు ఒకేరకమైన అభివ్యక్తులతో, వస్తువులతో
పోలిక గల్గిన రచనలు సృజించటం చాలా అరుదు.
ఇది ఒక్కొక్కసారి కాకతాళీయంగా సంభవించవచ్చు.
సరిగ్గా అలాంటిదే ఠాగూర్ - జాషువాలలో జరిగింది.
ఎక్కడో వేరు వేరు ప్రాంతాలలో పుట్టి పెరిగినప్పటికీ,
ఇరువురి రచనలు దరిదాపు సాదృశ్యత కల్గి ఉన్నాయం
టే ఆశ్చర్యం కల్గక మానదు. వైష్ణవగీతాలు, ఉపని
షద్గానాలు రవీంద్రుని కవిత్వానికి ప్రాణం పోస్తే, తిక్క
నలో అచ్చ తెనుగు పదజాలం, శ్రీనాథుని నడక, రామ
కృష్ణుని పద సంపద, ముక్కు తిమ్మన ముద్దు పలుకు, పో
తన భక్తి మాధుర్యం జాషువా కావ్యాలలో ప్రస్ఫుటం
గా కనిపిస్తుంది. ఠాగూర్ - జాషువాల ఇద్దరి రచన
ల్లోనూ రసవంతమైన శైలి, ధారాశుద్ధి రచన, సర
ళత ఉంటాయి. వాల్మీకి రామాయణం, కృత్తివా
స రామాయణం, మైకేలు మధుసూదనుని కృతులు

జీర్ణించుకోవటం వల్ల, రవీంద్రుని కవిత్వానికి జీవం
కల్గింది. జాషువాకు రామాయణ, భారత భాగవతా
లే రసప్రవృత్తిని కల్గించాయి. భక్తి సాహిత్యంలో
నవీన దృక్పథాన్ని, రీతుల్ని సృష్టించిన మహాతపస్వి
ఠాగూర్. భావకవిత్వానికి భాష్యం చెప్పి వినూత్న ధోరణిలో
తన రచన సాగించిన మహామనీషి జాషువా. ఇద్దరు
కృతులలో కూడా కొత్తపాతల మేలుకలయిక కనిపిస్తుంది.
ప్రాచ్య పాశ్చాత్య భావాలను సమ్మిళితం చేసి కవితా
జగత్తుకు సుందరౌషధాన్ని తయారు చేసి, విశ్వ సమా
జానికి, సాహితీలోకానికీ అందించారు ఠాగూరు. ప్రాచీ
న కవితా సంప్రదాయాల్ని, నాటికల్ని, సంస్కారాన్ని
జీర్ణించుకొని పాత సీసాలో క్రొత్త ఔషధాన్ని నింపారు
జాషువా. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో పాశ్చాత్య
ఆలోచనా ధోరణిని తన కవిత్వంలో ప్రవహింప
జేశారు ఠాగూర్. ప్రాచీన కవిత్వానికి, నవ్యకవిత్వా
నికి బృహత్తరమైన వారధి నిర్మించిన కావ్యస్రష్ట

జాషువా. ఏ ఉత్తమ కవిత్వంలోనైనా వస్తువు, భావాభివ్యక్తి, ధారాశుద్ధి రచన త్రివేణీ సంగమంగా ప్రవహించాలి. ఈ మూడింటిలో ఒకటొకటి కనిపించక పోయినా లోపం కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. పై మూడు లక్షణాలు ఠాగూర్ - జాషువాలలో సంపూర్ణంగా, స్పష్టంగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ అధ్యాయంలో ఠాగూర్ - జాషువాల కవిత్వం లోని వస్తువును గురించి చర్చించటం జరుగుతుంది.

ఠాగూర్ తన కవితా వస్తువును అన్ని కోణాల నుండి పరిశీలించాడు. ఆంగ్ల సాహిత్యం మొదలుకొని వంగ సాహిత్యంలోని అన్ని ప్రక్రియలను స్వీకరించి సాహితీ లోకానికి అందించాడు. నాటకాలు, నాటికలు, వ్యాసాలు, నవలలు, కథానికలు, కావ్యాలు మొదలైనటువం

టి అన్ని సాహిత్య ప్రక్రియల్లోను కవితా వస్తు వును గ్రహించి తన ప్రతిభను చాటుకున్నాడు.

అలాగే జాషువా కూడా అన్ని కోణాల నుండి వస్తువును ఎన్నుకున్నాడు. కావ్యాలు, ఖండ కావ్యాలు, నాటకాలు, కథానికలు మొదలైన అన్ని రూపాలలోనూ రచనలు చేశాడు. ఆయన సమాజంలోని అనేక సమస్యల్ని భిన్న కోణాల నుండి అవలోకించి తన కవిత్వానికి ఒక సుమార్గం ఏర్పరచుకున్నాడు. అయితే ఠాగూర్ వలె ఆంగ్ల సాహిత్యాన్ని జాషువా అంతగా పరిశీలించలేదు.

ఠాగూర్ ఈ ప్రకృతిలోని భగవత్ స్వరూపాన్ని తన కవితా వస్తువుగా చెప్తూ గీతాంజలిలో ఇలా అంటాడు. "నీ గాన జ్యోతి యీ ప్రపంచాన్నంతా దీప్తం చేస్తుంది. నీ గానం లోని

జీవ శక్తి ఉచ్ఛ్వాస నిశ్వాసల వలె వియత్తాల మం
తా నిండి పోతుంది. పరమ పావనమైన నీ గాన
వాహిని రాళ్లనూ, రప్పలను ఛేదించుకొని పరుగు
తీస్తూ ప్రవహించి పోతుంది." (గీతాంజలి:
పు. 7) అని అంటాడు. ఠాగూర్‌కి ఈ
చరాచర ప్రకృతిలోని ప్రతి అణువు నందు భగవం
తుని గీతం వినిపిస్తుందని తన 'సాధన' ద్వారా తె
లియ పరచాడు.

జాషువా కూడా మతానికి, దై
వానికే సంబంధించిన కథావస్తువును స్వీకరించి 'క్రీ
స్తు చరిత్ర' రచించాడు. ఇది మహాకవి తర్కించే
మతాభిమానాన్ని వేనోళ్ళ ప్రకటిస్తుంది. ఇందులో
ఏసుక్రీస్తు జీవితానికి సంబంధించిన ప్రవచనాల
లోని ఘట్టాలను చిత్రించటం జరిగింది. మరియు
"ప్రేమ తత్వంబు రూపించి విశ్వములను, కౌగలిం

చిన నిన్ను నే కౌగిలింతు" ( నా కథ : మొ. భా. పు. 56) అని క్రీస్తు యొక్క ప్రేమతత్వానికి దాసుడై నాడు. అయితే జాషువా రచనలలోని కథావస్తువు ఎక్కువగా సమాజ జీవితానికి నిలువుటద్దంలా ప్రతిబింబిస్తుంది. క్రీస్తు, బుద్ధుడు, నాగార్జునుడు అనే ఖండికల ద్వారా తన భక్తి తత్వాన్ని చాటుకున్నాడు.

ఠాగూర్ సమాజంలోని సామాన్య మానవులను, శ్రమజీవులను భక్తి మార్గం ద్వారానే బలవంతుల్ని చేశాడు. అందుకే "భిక్షుకుడా! నీ గడప దగ్గర నీవే బిక్షాటన చేస్తున్నావు. అన్ని భారాలు ఆయనపై వదిలిపెట్టు. ఆయనే అన్నింటినీ భరిస్తాడు. నీవు నిశ్చింతగా వుండు" ( గీతాంజలి : పు. 11) అని అంటాడు. మరియు "ఇక్కడే పేదలూ, అధములు, పరిత్యక్తులూ వుంటారు. నేను నీ పాదాలకు నమస్కరించాలని తలవంచినప్పుడు, నా

ప్రణామంలో అధో జగత్తులో వుండే నీపాదాలను స్పృశించలేదు. నిరుపేదవలె అర్థయార్థయునివలె, పరిత్యక్తునివలె, నీవు నడిచి వెళ్ళే త్రోవలో ధూళిని కూడా అహమిక స్పృశించలేదు." (గీతాంజలి: పు. 12)

అని ఠాగూర్ తన కవితను ఒక్క ఆధ్యాత్మిక ధోరణిలోనే కాకుండ ఈ జగత్‌లోని సర్వాన్ని వస్తువుగా స్వీకరించి ఇతరులకు పనికి రాని వస్తువును తన అసాధారణ కవితా శక్తిచే రసవంతంగా తీర్చిదిద్దాడు.

జాషువా రచించిన కావ్య ఖండికలలో విశేష ప్రతిభా శక్తితో కూడిన కవితా వస్తువు కనిపిస్తుంది. జాషువా చిన్నతనం నుండి సంఘంలోని అనేక సమస్యలతో నలిగి సామాన్య మానవుడ్ని సందేశంగా తీసుకొన్నాడు. అందుకే సి. నారా గారు జాషువా గబ్బిలాన్ని గూర్చి ప్రశంసిస్తూ

"అస్పృశ్యుని ఆత్మక్షోభ 'గబ్బిలాని'కి అంతరం
గం" (సి. నారాయణరెడ్డి 1976 : పు.74)గా అభివర్ణిం
చారు. ఆ అభాగ్యుని ఆకలితో అలముకొన్న బాష్ప
సందేశాన్ని ప్రధాన వస్తువుగా తీసుకొన్నారు అందుకే
జాషువా తన కవిత్వ వ్యక్తిత్వాన్ని గుర్తు చెప్పుకుం
టూ వ్యంగ్యాంతరంగా ఇలా

"రాజు మరణించె నొకతార రాలిపోయె
కవియు మరణించె నొకతార గగనమెక్కె
రాజు జీవించె రాతి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాలుకలయందు"

(కొత్తలోకము : పు. 10) సమాజంలో దినా
తి దీనంగా గర్భదారిద్ర్యంతో జీవిస్తున్న ప్రజలనే
తన కవితా వస్తువులుగా స్వీకరించాడు జాషువా.

రవీంద్రుడు ఊహాలోకంలో తేలి
యాడు స్వప్నాన్ని కవితా వస్తువులుగా గ్రహించి

వర్ణించిన సందర్భాలు అనేకం కలవు. Lover's Gift లో ఠాగూర్ ఇట్లా అంటాడు. "I dreamt that she sat by my head, tenderly ruffling my hair with her figers, playing the melody of her touch I looked at her face and struggled burst tears, till the agony of unspoken words with my sleep like a bubble"
(Lovers Gift : P. 28) ఈ విధంగా ఈన కవి భావం లోని వస్తువు కొంత వరకు ఊహాలోకానికి సంబంధించినదిగా పేర్కొంటాడు.

భావాలు కూడ ఊహాలోకం లో తేలియాడిన సంఘటనలు కలవు. ముంతాజ్ మహల్ లో "ఒక పవిత్ర ప్రణయ సందేశము, ఒక కళాపోషణ, భక్తి, ఒక యావేశము, ఒక యుగాంత సారస్వతము దంపతీ లోకమున కందించుచున్నది

నాయికా, సతీవియోగమున నున్మత్తుఁడైన షాజహాను
గాఢాంధకారబంధురమై, సర్వశూన్యమైన తన జీవిత
బ్రహ్మాండమున సందర్శించిన తేజః పుంజ మీ తాజమ
హాలు. ఆ పదార్థమున కతండు ప్రాణప్రతిష్ఠఁ జేసి
శాశ్వతుడైనాడు. ఐశ్వర్యవంతుడై యతఁడు శ్మశానను
స్వర్గముగా మార్చివేయ గలిగినాఁడు. తచ్చంద్ర శిలా
ఘాతములయిన కాళిందీ జలముల యందా శుభ దం
పతులయాత్మల గుసగుసలు నా పుణ్య ప్రేక్షకుల కనం
త భావ పరంపరల బయూకరించు చున్నవి. తాజమ
హాలు సౌందర్య కల్పనమున బొందయిన యాదేశమే
నన్నీ కావ్య రచనకుఁ బురికొల్పినది. కవితా జగత్తున
నాయికాకృతయిన దృశ్యమే యందు వర్ణితము.”
(ముంతాజ్ మహల్ : పు. 2) అని కరుణ రస ప్రధాన
మైన వస్తువుని తీసికొని భావనాత్మకంగా తీర్చిది
ద్దటం జరిగింది.

ఠాగూర్ తన కావ్యరచనలలో ఎక్కువగా ప్రణయ కథలనే కవితా వస్తువులుగా స్వీకరించి వర్ణించేవాడు. ఈ రచనలపై ఆనాడు ఎక్కువగా పాశ్చాత్యుల ప్రభావం కన్పించేది. ఠాగూర్ కవిత్వంలో కూడా ప్రణయ కథా కావ్యాలుగా విలసిల్లినవి ఎక్కువగా ఉన్నాయి. రవీంద్రుని 'ఊర్వశి' లోని కవితా వస్తువును గూర్చి "విరక్తి వలన రాగం తిరస్కృతం కాకుండా జగత్ప్రవృత్తిని జాగృతం చేసే సౌందర్యశక్తి, ఆ శక్తిని రవీంద్రులు తమ ఊహాశక్తితో ఉల్లేఖించారు కవితలో. సగుణ నిర్గుణాల నడుమ మహోజ్జ్వలంగా సాగే భావ వర్ణనాన్ని మనోలోకంలో విమర్శనం చేసేలా చిత్రించారు. ఆమె అపూర్వమైన సౌందర్య స్వరూపానికి సజీవ ప్రతీక" అని డాక్టర్ జి.వి. సుబ్రహ్మణ్యంగారు (1979:14) పేర్కొన్నారు. మరియు

" నీ ప్రణయము యుగ యుగముల నుండి

నా కొరకు
లోకములో కాలాంతరముల వెతకుచు
క్రమ్మరుచుండెను
నా వదనమున, నయనమున
అధరమున, అలకమున
చిర జన్మముల విరామము లభించెను
ముహూర్తమున
అది స్వప్నమా,
అసీమిత తత్త్వము వికసితము నా సుకుమార
లలాట ఫలకమున
ఓ నా చిర భక్తుడా
అది సత్యమా" (డా॥ [illegible] కాళిదాసు).

అని ప్రియురాలి మనస్సులో దాగిన ప్రణయ స్పందన రవీంద్రుని కవితకి మధుర గీతంలా వినిపించింది.

ఠాగూర్ వలె జాషువా ఊహాప్రే
యసి వర్ణనలను గూర్చి ఎకువగా రాయలేదు. సా
దభో ప్రతిపాదనం వైపు వెళ్ళక, కన్నీటితో తడిసిన జీ
విత సత్యాలను చిత్రించటం జరిగింది. 'ఫిరదౌసి'
లో తనకు రావలసిన బంగారు నాణాలకు బదులు
వెండి నాణేలను పంపినప్పుడు ఫిరదౌసి అనుభవించిన
దుఃఖాన్ని కవి హృదయ విదారకంగా.

"హ్రాని కరాసికిన్ మనుజభుక్తి నొసంగెడు రాతి
సురెడె సు
ల్తానుల కన్నదియు కవితా సుధ చిందిన పాద
కంబునా
మైనటునం బొనర్చునది, వాస్తవమిట్టి స్వీయం
కృతైక దో
షానల దగ్ధమై చనిన యర్థము నాకు లభిం
ప బోవునే"

(ఫిరదౌసి : పు. 17) అని పాఠకుల హృద

యాలలో సానుభూతి కల్గేటట్లు తన కవితా నైపుణ్యా న్ని ప్రదర్శించాడు బాపూజీ. దీనిలోని వస్తువును సూత్రప్రాయంగా గ్రహించినప్పటికీ కరుణ రసాపూరితంగా చిత్రించాడు. ఆ కరుణ రస ప్రధానమైన వస్తువులను ఎన్నుకొనటంలో ఆయన ఎక్కువ మొగ్గు చూపారు.

ఠాగూర్ ఆనాటి సామాజిక వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ సంస్కరణాభిలాషతో కథా వస్తువునెన్నుకొని రచనలు గావించటం జరిగింది. స్త్రీని కథావస్తువుగా తీసుకొని రవీంద్రుడు 'గోరా', 'నౌకా భంగం', 'చోఖేర్ బాలి', 'ఇంటా బయటా', 'అక్కా-చెల్లెలు', 'పరిత్యక్త', 'శరదోత్సవ్', 'ఫాల్గుని' మొదలైన రచనలు కావించారు. ఆనాడు స్త్రీ ఎదుర్కొంటున్న బాల్య వివాహాలు, సతీసహగమనం, వరకట్న సమస్య మొదలైన వాటిని గూర్చి వివరిస్తూ భారతీయ సంప్రదాయంలో స్త్రీ ఔన్నత్యాన్ని చాటు

చూ, స్త్రీ పాత్రలను ప్రాధాన్యత గల పాత్రలుగా తీ
ర్చిదిద్దారు.

“ మాతా! ఓ మాతా! నేను నిన్నిన్నాళ్ళకి గుర్తించితే నీకు కులము లేదు, నీదృష్టిలో ఉచ్చ నీచములు లేవు, నీలో ద్వేషములేదు, నీవు మాకు శుభములు కూర్చుదేవతవు. నీవే మా భారత మాతవు'' (గోరా : పు. 549) అని గోరా లో స్త్రీ ప్రాముఖ్యతని వివరిస్తాడు.

టాగూరు కూడా ఆనాటి సమాజంలో నెలకొని ఉన్న అస్పృశ్యత, అంధవిశ్వాసాలు, స్త్రీ సమస్యల్లాంటి సామాజిక జాడ్యాలను ఖండించారు. పట్టుపురుగు తానల్లిన గూటిలో తానే చిక్కుకొన్నట్లు, టాగూరు కూడా పుట్టుకతోనే సమస్యల వలయంలో చిక్కుకొని, తాననుభవించిన భావోద్రేకాన్ని కవితా

వస్తువులుగా స్వీకరించటం జరిగింది. జాషువా మహాకవి సమాజ జీవితంలో స్త్రీలు ఆనాడు పడిన వేదనలను చూచి.

"అత్తమామల క్రూరమైన దండికి లొంగి
పలుకాడరాని కోడలితనంబు
మగని దాయాదులతో దెగి ముండ మోయించు
గేలి గొల్పించు పిల్లాలితనము
పతిభక్తురాలన్న పదిగౌరవము దక్క
సౌఖ్యం బెఱుంగని దాసతనము
అన్నదమ్ముల పాలి నాస్తి పాస్తుల మీద
హక్కులందుకలేని యాడుతనము"

(ఖండకావ్యం. ఐ. భా. పు: 58) అని సాంఘిక న్యాయ సమానత్వం లేక భారతీయ స్త్రీ పురుషాహంకారానికి ఏ విధంగా బలిపశువుగా మారిందో వివరించారు. విద్యవల్లే స్త్రీ యొక్క సామాజిక సమస్యలు తీరుతా యని, ప్రబోధం, మేలుకొలుపు, నేటి నెలత, మంద

మొదలైన ఖండికల ద్వారా ప్రబోధించటం జరిగింది.

ఠాగూర్ దేశభక్తి స్ఫూర్తికరమైన కవితా వస్తువును తీసుకొని అనేక రచనలు కావించాడు. ఠాగూర్ స్వయంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. ఠాగూరు తన దేశభక్తిని స్ఫూర్తి

"ఎక్కడ మనస్సు నిర్భయంగా వుంటుందో,
ఎక్కడ మానవుడు సగర్వంగా తల ఎత్తుకొని
తిరుగుతాడో
ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,
ఎక్కడ ప్రపంచం ముక్కలు ముక్కలై ఇరుకైన
గోడల మధ్య ప్రుగ్గిపోదో
ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహి
ల్లుతవో
ఎక్కడ అవిరామమైన అన్వేషణ, పరిపూర్ణత వైపు
చేతులు చాస్తుందో

ఎక్కడ పరిశుద్ధ జ్ఞానయానని మృతాంధ విశ్వాసపు
ఎడారిలో ఇంకిపోదో
తలుపులో, పనిలో నిత్య విశాల దృక్పథాల వైపు ఎక్కడ
మనస్సు దయనిస్తుందో - ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి, తండ్రి!
నా దేశాన్ని మేల్కొనేట్టు అనుగ్రహించు"

(గీతాంజలి : పు. 30) అని వెల్లడించినాడు. దేశ భక్తికి సంబంధించి ఠాగూర్ కావ్యాలలో చెప్పుకోదగినవి దేశోద్ధరణము, అభియానలు, మొదలైనవి మరియు 'జనగణమన' అని జాతీయగీతాన్ని కూడా రచించారు.

భాషయా కూడా దేశభక్తి ప్రధానమైన వస్తువులను తీసుకొని ఆనాడు అనేక కావ్యాలను వ్రాయటం జరిగింది. స్వాతంత్ర్య సిద్ధిని కాంక్షిస్తూ అనేక కావ్యాలు వ్రాయటం జరిగింది.

"తల్లీ నీతల మీద శాశ్వత సమాధానంబు ఘోషించు మే
లౌ శిల్పాలయం గని నవ్యకావ్య జనులాంప్లల్, నేడని పుత్రునిన్
తల్లిపూల నలంకరించి సుధ లాలింపంగి నున్నారు, నీ
ఢిల్లీ సందెలు నిల్చరించు టివి చెందింపుమ స్వాతంత్ర్యతన్"

(ఖండకావ్యము. మొ. భా. పు: 68) అని స్వాతంత్ర్య భావస్ఫోరకంగా గాంధీ మహాత్ముని నాయకత్వంలో స్వాతంత్ర్య సిద్ధి కలుగుతుందని ఆకాంక్ష వ్యక్తం చేయటం జరిగింది. భరతమాత, హిందూరమ, స్వేచ్ఛా దినం, రక్తతిలకం మొదలైన ఖండికలు దేశభక్తి ప్రేరణతో రాయటం జరిగింది.

రవీంద్రుని కావ్యాలు ఎక్కువగా ప్రకృతితో ముడిపడి వున్నాయి. అందుకే భారతీయ సాహిత్యంలో కాళిదాసు తరువాత ప్రకృతి కవి

గా రవీంద్రుని చెప్పుకొనవచ్చు. " The joy ran from all the world to build my body. The light of the skies kissed and kissed till she awoke, Flowers of hurrying summers signed in her breath and voices of winds and water sang in clouds and in forests flowed into her life the music of all things caressed her limbs into shape. She is my bride. She has lighted her lamp in my house" (The Fruit Gathering: P. 99) అని తనకు ప్రకృతితో గల సంబంధాన్ని వెల్లడిస్తున్నాడు. చిత్రా, చైతాలి మొ|| కావ్యాల్లో ఠాగూర్ ప్రకృతి యెడల గల ప్రేమని ఆనందాన్ని వ్యక్తం చేశాడు.

జాషువా గూడా ప్రకృతిని కవితా వస్తువుగా అనేక సందర్భాల్లో స్వీకరించాడు.

సమాజం జాషువాను వెలివేసినపుడు ప్రకృతిలోని నదీ
నదాలు, చెట్లులు పుట్టలు, కొండలు కోనలు, జంతువు
లు పక్షులు అతనికి ఆత్మీయులై నిలిచాయి. అందుకే

"మేటి జన్మంబు మెట్టి పడెదు
మానవుని కన్న శాంతి సంపాదనమున
జంతు జాలంబు మెఱుగన్న సత్యమెంత
బోధ పడ్డది పదివేల గ్రంథవేల"

(నాకథ: మొ. భా. పు. 56) అని ఆనాటి సమాజం
లో సాంఘిక బహిష్కరణకు గురి అయ్యి ప్రకృతినే
పరమార్థంగా భావించి సమాజంలో మానవుల మధ్య
నెలకొన్న అన్యాయానికి అసమానత్వానికి హృదయం
వేదన చెంది ప్రకృతిలోని చెట్లను, పుట్టలను నెయ్యు
లని వాటి ద్వారా మానవునిలో దాగివున్న అసూయా
సమానతల్ని తొలగించడానికి జాషువా పూనుకున్నాడు.
అయితే ఠాగూర్ వలె ప్రకృతిలోని అందాన్ని సౌందర్యా
న్ని కవితా వస్తువుగా జాషువా తీసుకోలేదు. గిజి

గాడ్పు, చంద్రోదయం, వెలుగు, చీకటి మొ॥ కావ్యా
ల్లో ప్రకృతిని కవితా వస్తువుగా తీసుకొన్నాడు
జాషువా.

ఈ విధంగా ఠాగూర్ - జాషువా
లు అన్ని ప్రక్రియల్లో కవితా వస్తువును ఎన్నుకొని
తాత్విక దృష్టితో అవలోకించి కవితా వస్తువును
ఎన్నుకోవటంలో ఎంతో కొంత భేదం ఉన్నప్పటికీ!
ఇరువురు ఇద్దరు ఒకే ఆశయ సిద్ధికి కట్టుబడి రచ
నలు చేశారనటంలో అతిశయోక్తి లేదు.

# ఠాగూర్ - జాషువాల రచనలలో సామాజిక సమస్యలు

ఈ సృష్టిలోని మానవులు వివిధ ప్రాంతాలలో వివిధ సముదాయాలుగా ఏర్పడి ఉన్నారు. ఈ సముదాయాలు క్రమేణ కుటుంబాలుగా ఏర్పడి కొన్ని నియమ నిబంధనలను ఏర్పాటు చేసుకున్నాయి. వీటినే సంప్రదాయాలు, లేదా ఆచారపు కట్టుబాట్లు అని అంటారు. ఈ విధంగా ప్రజలు సామాజికంగా జీవించటం వల్ల వారి ఆచార వ్యవహారాల్లో కొన్ని ఏకాభిప్రాయాల్ని కల్గి ఉంటారు. తద్వారా వారిలో వారు సంబంధాలను మెరుగు పరచుకొని ఆనంద దాయకమైన జీవనం గడుపుతారు. అప్పుడే సమాజమనేది అభివృద్ధి చెందుతుంది.

ఈ విధంగా అభివృద్ధి చెందుతున్న సమాజంలో సాంఘికంగా స్త్రీ, పురుషులు కొన్ని ఆచారాలకు, కట్టుబాట్లకు లోనై, అనేక సమస్యల ప్రభావం పురుషుని కంటే స్త్రీని అధికంగా

ఒత్తిడికి గురిచేయటం జరిగింది. తద్వారా స్త్రీల
స్వేచ్ఛకు అంతరాయం కలగటమే కాక వారు అతి
నికృష్టపు జీవితాన్ని గడపవలసి వచ్చింది.

భారతీయ సామాజిక వ్యవస్థను
పరిశీలించి నట్లయితే ఇది దాదాపు మూడు వంద
ల సంవత్సరాల పైనా ఆంగ్లేయుల చేతులలో నలి
గి ఉంది. ఆంగ్లేయుల పాలనలో భారతీయుల
స్వేచ్ఛ హరించి వేయబడింది. స్త్రీలు, పురుషులు
సామాజికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనవల
సి వచ్చింది. నాయకులు, సంఘ సంస్కర్తలు, కవు
లు మొదలైన వారు భారత దేశ స్వాతంత్ర్యం కొర
కు పోరాడారు. కొందరు సంస్కర్తలు, కవులు
సామాజికంగా స్త్రీ, పురుషులు ఎదుర్కొంటున్న
సామాజిక సమస్యలను గురించి తమ తమ ఉప
న్యాసాల ద్వారా రచనల ద్వారా ప్రజలను చైత

తస్నీ వందులను చేయటం జరిగింది. అట్టివారి లో రాజా రామ్ మోహన్ రాయిని, కందుకూరి వీరేశలింగం పంతులు గారిని పేర్కొనవచ్చు.

ఆ సమయంలో పాశ్చాత్య ప్రభావం వల్ల వచ్చిన మానవతావాదం వేదాలకి, ఉపనిషత్తులకి, స్మృతులకి పుట్టినిల్లైన భారత దేశం పై ప్రభావం చూపింది. తద్వారా అనేక మంది మానవతావాదులు ప్రాచీన భారతీయ హైందవ సమాజంలోని వెళ్ళాని కాని వృద్ధ బాల్య వివాహాల పట్ల, ఛాందసికత, సతీ సహగమనం, విధవా పునర్వివాహాలు, స్త్రీ విద్య, వరకట్న దురాచారం, విగ్రహారాధన, అస్పృశ్యత, కుల, వర్ణ మొదలైన వ్యవస్థలపై ధ్వజ మెత్తడం జరిగింది. ఆంగ్లేయుల పాలనా ప్రభావం వల్ల 19వ శతాబ్దంలో నూతన సాంఘిక సంస్కర

ణాలు భారత దేశ సామాజిక పరిస్థితుల వల్ల మత సంస్కరణ, సంఘ సంస్కరణాలు ప్రబలటం జరిగింది. బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం మొదలైన నూతన ఉద్యమాలు రావటంతో హైందవ సమాజంలోని కరుడు గట్టిన కొన్ని దురాచారాలపైన, సమాజిక సమస్యలపైన ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన విద్యా విధాన పద్ధతులు బాగా దోహదం చేశాయి. ఈ ఉద్యమాలు మొట్ట మొదట మన విశ్వకవి రవీంద్రుని జన్మస్థలమైన బెంగాల్‌లోనే ఊపందుకున్నాయి. ఆ తర్వాత భారత దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. అందుకే 'What Bengal thinks today, the rest of India thinks tomorrow' అన్న అభిప్రాయం ఏర్పడింది.

1828 వ సంవత్సరములో రాజ

రామ్ మోహన్ రాయ్ బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు. బ్రహ్మ సమాజం 19వ శతాబ్ది చివరి దశకల్లో ఆంధ్రదేశంలో వ్యాపించింది. ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజ సిద్ధాంతాలకు ప్రభావితులైన వారిలో ముఖ్యులు కందుకూరి వీరేశలింగం పంతులు గారు, రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలైన వారు. ఈ సమయంలోనే గురజాడ వారు కలాన్ని కత్తిలాగా పదును బెట్టి మానవతని చాటుతూ అనేక రచనలు చేశారు. తద్వారా తెలుగు దేశంలోని వేరే ప్రాంతాలల్లో కూడా ముఖ్యంగా తీర ప్రాంతాల్లో బ్రహ్మ సమాజ సిద్ధాంతాలైన వితంతు వివాహాలు, బాల్య వివాహాల నిర్మూలన, స్త్రీ విద్య, బహు భార్యాత్వ వ్యతిరేకత, అస్పృశ్యతా నిర్మూలన మొదలైన సంస్కరణలు బాగా వ్యాపించాయి. ఈ సమయంలో భారత రాజకీయ రంగంలో మహాత్మా గాంధి ప్రవేశించటం,

సామాజిక రంగంలో అనేక మార్పులకు పూను
కోవటం జరిగింది. అస్పృశ్యతా నివారణ, స్త్రీ
స్వాతంత్ర్యం మొదలైన సంఘ సంస్కరణ ప్రభా
థకాలైన మహాత్ముని అభిప్రాయాలు వెలుగులోకి
వచ్చాయి. మహాత్మా గాంధీ, కందుకూరి వీరేశ
లింగం పంతులు గారు మొదలైన వారి ప్రాబల్యంతో
గురజాడ వారి అడుగుజాడలలో నడవసాగారు. మ
హాకవి భాషయా, ఆనాడు గురజాడ వారి పుత్త
డి బొమ్మ పూర్ణమ్మ, కన్యాశుల్కం, బాల్యవివా
హాలపై, స్త్రీల సమస్యలపై స్పందించి, మానవతా
స్పృహతో స్ఫూర్తి నొంది, ఆనాటి ఉద్యమానికి
విశేష ప్రాచుర్యాన్ని కల్పించారు. అప్పుడే సామా
జిక పరిస్థితులకు సరియైన కవితా పరిశ్రమకు ఉ
ద్యమించిన భాషయా మన్నించి కందుకూరి వీ
రేశలింగం పంతులు గారు అన్న మాటలు గమ
నార్హం.

"కుల భేద శాకినుల్ మొదలెడ దేశమిద్ది, నిను
మెచ్చెదర, మెచ్చిన మెచ్చుకున్న శారద నిను మెచ్చు,
మానకుము ప్రాప్త కవిత్వ పరిశ్రమంబులున్"

(నా కథ : రెం. భా. పు.44) అని జాషువాను ప్రోత్సహించారు. కాబట్టి కందుకూరి వారి ప్రోత్సాహం, గురజాడ వారి ప్రేరణ జాషువా కవితా పరిశ్రమకు పునాది వేశాయి. వంగదేశంలో పుట్టి పెరిగిన రవీంద్రుడు, తెలుగు దేశంలో పుట్టి పెరిగిన జాషువా కంటే మూడు దశాబ్దాలు ముందు వాడు. అయినప్పటికీ సామాజిక సమస్యలపై స్పందించటంలో దాదాపు ఇరువురు ఒకే అభిప్రాయాన్ని కలిగి వున్నారని చెప్పవచ్చు.

3.1. <u>బాల్య వివాహాలు</u> :

"పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే
రక్షంతి స్థావిరే పుత్రాః నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి"

(మనుస్మృతి : 9-11) అని హిందూ

దేశంలో స్త్రీకి స్వాతంత్ర్యం పనికి రాదనీ, స్త్రీ
పుట్టినప్పటి నుండి మరణించే వరకు పురుషరక్ష
ణలోనే వుండాలని మనుధర్మ శాస్త్రం ఘోషిస్తుంది.
ఈ విధంగా ప్రాచీన భారతీయ హైందవ సంప్ర
దాయాలు సామాజికంగా స్త్రీలను కొన్ని కట్టు బాట్ల
తో అణచి వేయటం జరిగింది. ఆనాటి అస
మానతల కారణంగా ప్రారంభమైన బాల్యవివాహాలు
సంఘంలో వేళ్ళూనుకొని ఉన్నాయి. ఆనాటి సంఘ
సంస్కర్తలు, కవులు, మొదలైన వారు వీటిని వ్యతిరే
కిస్తూ అనేక ఉద్యమాలు చేపట్టటం జరిగింది.
రవీంద్రుడు కూడా బ్రహ్మ సమాజ వాతావరణంలో
పెరిగినవాడు కావటం వల్ల ఆనాటి సమాజంలో
పాతుకుపోయిన బాల్యవివాహాలను చూచి, అతని
హృదయం క్షోభించింది. మొగ్గ పువ్వుగా వికసించే
సమయంలోనే నలిపివేయటం అంటే నీచాతి నీచ
మైన ఈ ఆచారాన్ని రవీంద్రుడు తన రచనల ద్వారా

ఖండించారు. The Deserted (పరిత్యక్త) లో, "Playing our flutes let us bring home a bride of eight years. Let us snatch and tear open the bud of childhood; Let us force out the sweet of youth! Pressing a weight of scriptures on the new expanding life, let us make it one with the dust of the wrinkled ages". (వివిధ రచనలు. 1987. పు: 66) అని బాల్య వివాహాలు సమాజంలో ఎలాంటి అనర్థదాయక పరిణామాలకి దారితీస్తాయో తెలియచెప్పారు. బాల్యంలోనే బలిపశువులయిన స్త్రీల దుస్థితిని చూసి ఆవేదన చెందారు.

కందుకూరి వీరేశలింగం గారు స్ఫూర్తితో ఆంధ్ర దేశంలో గురజాడ వారు బాల్యవివాహాల పై పూర్ణమ్మ కథ ద్వారా ధ్వజమెత్తడం జరిగింది. అదే కాలంలో కాంచనా కూడా 'తెరచాటు' అనే

నాటకానికి రూపొందించాడు. ఈ నాటకం ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వెల్లడి చేయడం జరిగింది. ఈ నాటక రచనోద్దేశం సంఘ సంస్కరణలు, కథ కల్పితం. బాల్య వితంతువుల హృదయావేదన, సనాతనుల స్వార్థపరత్వం, ముసలి భర్తలు పడుచు భార్యలతో పడే కష్టాలు మొదలైన విషయాలను లోకానికి వెల్లడి చేయటమే దీని ప్రయోజనం.

" అని వార్ధంబున యౌవనంబు చిక్క సర్వాంగంబు
లన్ నిండివె
ల్లుని రక్తంబును రెచ్చగొట్టి మధు కోర్కుల్ రేగి
వేధింపఁగా
రని వైధవ్య దవాగ్ని లోన బడి మగ్న చ్ఛేదకం బైనదే
దిన పాలై వ్రతముల్ పొందెబుడ న నాథా! నీకు
శ్రద్ధాంజలుల్ "

( ఖండ కావ్యం : ఐ. భా. పు. 62) భాషయా రచించి న కావ్యాలలో, ఖండికల్లో స్త్రీ పాత్రలను సంస్కరణ

దృష్టితో రూపుదిద్దారు. క్రొత్తలోకంలో భాషయా

"బలిసిన కాలు చికిలిని బిర్రబడు చున్నది స్త్రీ స్వరూపము
కీలి యుగ కర్మసింజేరుపు గట్టునకుం బలి చేసి వేశ్యగా
తలచితి గాని కాదు, కడు దారుణ దాన వదుష్ట సంఘపుం
బులితిని వేయు చున్న యొక పూర్వ సువాసినినిస్సహా
యయుగ్"

(కొత్త లోకము : పు. 66) అని బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలకు స్త్రీ ఏవిధంగా బలి అవుతుందో తెలియ జేశారు భాషయా.

'ఆనాటి సమాజంలో ముసలివాడైన మగాడికి, అప్పుడే యౌవనంలోకి అడుగిడుతున్న పసిమొగ్గలను యిచ్చి వివాహం చెయ్యటం అనేది పురుషాహంకార సమాజ లక్షణంగా చెప్పుకోవచ్చు. అందుకే రవీంద్రుడు ఈ బాల్య వివాహాల వల్ల ఏర్పడ్డ అనర్థాలను, దురాచారాలను, తన రచనలైన

'చోఖేర్ బాలి', 'పరిత్యక్త' అనే నవలల్లో చిన్నతనంలో తృప్తి పొందని కోరికలతో, వైధవ్యం ప్రాప్తించిన స్త్రీ మనస్తత్వాన్ని చిత్రీకరించాడు ఠాగూర్. చోఖేర్ బాలి (వినోదిని) నవలలో "Annapurna is widowed at the tender age of eleven and has only a shadow memory of her husband" (Sarada 1988: 33) అన్నపూర్ణకి తన భర్త ఎవరో కూడా తెలియని వయస్సులో పెళ్ళి జరగటం, ఆమె వితంతువు కావటం మొదలైన సంఘటనల ద్వారా ఆనాటి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను ప్రతిబింబింప చేయటం జరిగింది.

అలాగే జాషువా మహాకవి కూడా రవీంద్రుని వలె బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే సమస్యలను గూర్చి 'తెరచాటు', 'క్రొత్తలోకం' మొదలైన కావ్యాల ద్వారా వ్యతిరేకించటం జరిగింది.

తెరచాటు అనే నాటకంలో " బుచ్చిరామమ్మ ముక్కు పచ్చలారని తన కూతురైన కల్యాణిని డెబ్బది యేండ్ల తన సోదరునికిచ్చి పెళ్లి చేసింది. ఆ దురన్యాయ ఫలితంగా ఊహ తెలియనప్పటికే కల్యాణి వితంతువైంది." (భాస్కర చౌదరి 1981 : 319) బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలకు కల్యాణి జీవిత మొక ఉదాహరణగా మలిచారు జాషువా. రవీంద్రుని నాటికి బాల్య వివాహాల సమస్య సమాజంలో తీవ్రంగా ఉన్నప్పటికీ, జాషువా సాహిత్యాభి వృద్ధి నాటికి సంఘంలో అది క్షీణదశలో వుండి వుండవచ్చు. అందుకే జాషువా తర్వాత రచనల్లో వాటిని గూర్చి అంతగా ప్రస్తావించలేదు.

ఈ విధంగా ఇరువురు కవులు ఆ నాటి సమాజంలో కరుడు గట్టిన సమస్యగా తయారైన బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ తమ తమ రచ

నల ద్వారా ఖండించటం జరిగింది.

3.2. <u>వితంతు వివాహాలు</u>:

బాల్య వివాహాల వలె ఆనాడు భారతీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న మరో సాంఘిక సమస్య వితంతులకు సంబంధించినది. బాల్య వివాహాల వలె ఆనాడు సమాజంలో వితంతువుల సమస్య తీవ్రంగా వేళ్ళూనుకొని ఉండేది. భార్య పోయిన ముసలివాడు కూడా చిన్న వయస్సులో ఉన్న ఆడపిల్లను పెళ్ళి చేసుకోవటం వల్ల వితంతువుల సంఖ్య పెరిగింది. అటువంటి పరిస్థితుల్లో యవ్వనంలో ఉన్న స్త్రీలు భర్త మరణంతో తృప్తి పొందని కోరికలతో జీవితాంతం వితంతులుగానే ఉండవలసి వచ్చేది. దుర్మార్గమైన ఈ నిబంధనలు కొన్ని వేల సంవత్సరాల స్త్రీ స్వాతంత్ర్యానికి సంకెళ్ళు వేయటం జరిగింది.

శ్లో|| "శయ్యా సనమలం కారం కామం క్రోధ మనార్జవం
ద్రోహ భావం కుచర్యాంచ స్త్రీ భ్యోను కల్పయత్"

(మనుస్మృతి : అ. 9. సం.1)(శయ్య, పీఠము, భూష
ణములను, కామ క్రోధములను, కపటమును, పరద్రో
హమును, పరహింస, కుత్సితపు నడవడి కలిగి యుం
డుట). అందుకే స్త్రీ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకిస్తూ
మనుస్మృతి ఇలా చెప్తుంది.

" అస్వతంత్రాః స్త్రియః కార్యాః పురుషైస్స్వైర్ది
వానిశం
విషయేషు చ సజ్జంత్యః సంస్థాప్యా ఆత్మనోవశే"

(మనుస్మృతి : అ. 9. సం. 2) అని స్త్రీ విషయం
లో అప్రమత్తంగా ఉండకపోతే ఆమె ప్రక్కదారి
తొక్కుతుందనే దారుణమైన నిందలు స్త్రీలపై వేస్తాడు.
భర్త స్త్రీని తమ ఆధిపత్యం నందుంచుకొనవలెనని
మనుస్మృతి స్త్రీ హక్కుల్ని అన్ని విధాల హరించివే
యటం జరిగింది. కాబట్టి భారతీయ హైందవ ధర్మ
శాస్త్రాల ప్రకారం వితంతువు వితంతువుగానే ఉండా
లిగానీ, తిరిగి పెళ్లి చేసుకోకూడదు అనే కట్టుబాటు

ని ఏర్పాటు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొందరు సంఘ సంస్కర్తలు వితంతువు మరల పెళ్లి చేసుకొనవచ్చుననే అభిప్రాయాన్ని ఒక ఉద్యమ రూపంగా తీసుకురావటం జరిగింది. సంఘ సంస్కర్తలతోపాటు కవులు కూడా వారికి వెన్నంటి నిలిచి స్త్రీని అన్నివిధాలుగా అణచివేస్తున్న ఈ సమాజాన్ని దూషించటం జరిగింది. వీరిలో విశ్వకవి రవీంద్రుడు, విశ్వనరుడు జాషువాలు ముఖ్యులుగా చెప్పుకోవచ్చు.

బ్రహ్మ సమాజ సిద్ధాంతాలకు అనుగుణంగా రవీంద్రుడు వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించి సంస్కరణ దృష్టిని అలవర్చుకున్నారు. అందుకే రవీంద్రుడు తన కొడుకుకు ప్రతిమదేవి అనే వితంతువుతో వివాహం చేయటం జరిగింది. తన రచనల ద్వారా వితంతు పునర్వివాహాన్ని గూర్చి వివిధ సందర్భాల్లో వివిధ పాత్రల ద్వారా తెలియజెప్పు

టం జరిగింది.

జాషువా కూడా ఆనాటి భారతీయ సమాజంలోని కరుడుగట్టిన ఈ దురాచారాన్ని ఖండిస్తూ వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించారు. తన రచనల ద్వారా. ఆనాటి సమాజంలో భార్య మరణిస్తే పురుషుడు వెంటనే మరొక స్త్రీని చేసుకోవటానికి ఉద్యుక్తుడవుతాడు. కాని భర్త చనిపోయిన స్త్రీ మాత్రం తన శేష జీవితాన్ని వైధవ్యంలోనే గడప వలసి వస్తుంది. అందుకే జాషువా స్త్రీ అమాయకత్వానికి ఆవేదన చెందుతూ మూఢాచారాన్ని ఖండిస్తూ

" పాములు సంతాన వరదాయకములంచు
ప్రార్థించుచు పెనువెర్రి బాగులయ్యె
ఔషధ సేవజేయక సత్తులకు మ్రొక్కి
ప్రాణాలు బలిపెట్టు పరమ మూఢ

కృతకంబులైన పుక్కిటి కథానేకములు
సత్యంబులని నమ్ముకు చపల హృదయ
వికట సాంఘిక శక్తులకు దేహమర్పించి
తలవ్రాత కేడ్చు విద్యా విహీన
పసుపురాయుచున్న ముసుగు బెట్టుచున్న
మారు పల్కలేని నట్టి మంద భాగ్య
ఖండ పరాధకమున కతికంబునకు వేరు
తలపవేల? భావదాసురాల!"

(ఖండకావ్యం: ఐ. భా. పృ.81) అని స్త్రీ జనదుస్థితికి ఆయన హృదయం ఏవిధంగా పరితపించిందో స్త్రీ యొక్క ముత్తైదు తనాన్ని తీసివేసి విధవరాలిగా ఉంటే చూచి జాలి పడని పురుషాహంకార సమాజాన్ని దూషించాడు జాషువా. స్త్రీ యొక్క అమాయకత్వానికి నిదర్శనగా వెర్రిబాగులమ్మ, పరమూఢ, చపల హృదయ, విద్యావిహీన, మంద భాగ్య, భావదాసురాల వంటి పద ప్రయోగాలు స్త్రీల దుస్థితికి అద్దం పడుతున్నాయి.

ఈ విధంగా విధవా పునర్వివాహాలను జాషువా వివి ధ రచనలలో ప్రోత్సహించాడు.

రవీంద్రుడు కూడా తన 'చతురంగ', 'చోఖేర్ బాలి' మొదలైన రచనలలోని దామిని, వినో దిని మొదలైన పాత్రల ద్వారా వితంతువులు ఎదుర్కొం టున్న సమస్యలను, వారికి పునర్వివాహాల ఆవశ్యకత ను వివరించాడు. తమ బంధువులే మతం పేర, సంప్రదాయం పేర వారి స్వలాభం కోసం వారి జీవితా లను పాడు చేశారని వినోదిని పాత్ర ద్వారా ఆనాటి సమాజంలో వితంతువుల దుస్థితిని తెలియ పర్చారు ఠాగూర్. వితంతు వివాహాలు చెయ్యటం పెద్ద సమ స్య కాదని తన రచనల ద్వారా నిరూపించటం జరి గింది. " That is why in his novel Chaturanga (1916), Tagore allowed the brilliant widow Damini to marry Sribilas. In farewell my

friend, Abanish Datta, the father of the heroine Labanya, married a widow in his old age, after the death of his first wife" (Sarada 1988:4)

జాషువా మహాకవి కూడా తన రచనలైన 'తెరచాటు', 'కొత్తలోకం' వివిధ ఖండకావ్యాలు, ఖండికలలో విధవాపునర్వివాహాలను గూర్చి సమాజానికి తెలియపర్చటం జరిగింది. అయితే ఆనాటి సమాజంలో కొందరు ఈ వితంతు పునర్వివాహాలను వ్యతిరేకించినప్పటికీ అనేక వడిదుడుకులను ఎదుర్కొంటూ జాషువా తన రచనల ద్వారా సంప్రదాయవాదుల ఆసడింపును ఖండించటం జరిగింది.

" సహగమనాచార దహనంబు చల్లార్చి
నట్టి శ్రీరామ మోహనుని యెడ

విధవల సొదార్చి పెండ్లిండ్లు జేసిన
వీరేశలింగ కోవిదుని మీద
అతి బాల్య వైవాహికాచార మడిపిన
హరిజనులను గుణోత్తరుని మీద
కన్న బిడ్డలను గంగాదేవి కర్పించు
దాసగు మాన్పిన సీమదొరల మీద"

(ఖండకావ్యం: వి. భా. పు. 60,61) కొందరు హైందవ సంప్రదాయ వాదులు ఉండెత్తుట జరిగింది. అయితే సంఘ సంస్కరణ ఉద్దేశంతో, సంస్కర్తల స్ఫూర్తితో జాషువా తన రచనలలో వాటిని ప్రోత్సహిస్తునే వచ్చాడు.

బ్రహ్మ సమాజ సిద్ధాంతాలకు అనుగుణంగా రవీంద్రుడు వితంతు పునర్వివాహాల్ని ప్రోత్సహించి, సంఘ సంస్కరణ దృష్టిని అలవర్చుకున్నారు. అయితే ఈ సంఘ సంస్కరణోద్యమాలను హైందవ

సనాతన పండితులు కొందరు వ్యతిరేకించి, భారతీయ ఆచారాలనే సమర్థించేవారు. రవీంద్రుడు ప్రగతి శీలుడు కనుక వారి వ్యతిరేకతను లెక్కచేయకుండా 1885-1900 సం॥ మధ్య సాంఘిక సంస్కరణాభిలాషతో అనేక గేయాలు, నవలలు, నాటికలు రచించారు. గోరాలో హరిమోహిని పాత్రద్వారా, స్నేహితునికి వీడ్కోలు (Farewell, my Fried) లో యోగమాయ పాత్ర, The Home and the World లో బరోరాణి పాత్ర, చతురంగాలో దామిని పాత్ర, చోఖేర్ బాలి లో వినోదిని అనే పాత్ర ద్వారా చిన్నతనంలోనే తృప్తి పొందని కోరికలతో, వైధవ్యం ప్రాప్తించిన స్త్రీల మనస్తత్వాల్ని వివరించారు. బ్రతికున్న శవం అనే కథలో వృద్ధ వితంతువు వేదన గూర్చి వివరిస్తాడు రవీంద్రుడు.

ఈ విధంగా ఠాగూర్ జాషువాలు

వితంతు వివాహాల్ని ఆనాటి సమాజంలో ప్రోత్సహించటం జరిగింది.

3.3. సతీ సహగమనం :

ఆనాటి సమాజంలో పేరుకు పోయిన మరో సమస్య సతీ సహగమనం. హైందవ సంస్కృతి లో అమానుషమైన సతీ సహగమనం ఎందరో స్త్రీలను బూడిద చేసింది. ఈ అమానుష చర్యను సమర్థిస్తూ హైందవ ధర్మశాస్త్రాలు అనేక విధాలైన సంప్రదాయక సూత్రాలను పొందు పరచటం జరిగింది.

పరాశర స్మృతిలో పరాశరుడు ఈ పాశవిక చర్యను గురించి వివరిస్తూ

"తిస్రః కోట్యర్ధ కోటి చయానిరోమాని మనుషే
తావత్కాలం వసే త్స్వర్గే భర్తారం యానను
గచ్ఛతి"

(పరాశర స్మృతి : చ : అ. శ్లో.33) అని మనుష్య శరీరము నందు

మూడు కోట్ల యాబది లక్షల రోమాలుంటాయని భర్త
మరణించిన పిదప సతీ సహగమనం చేసిన స్త్రీ అన్ని
సంవత్సరాలు భర్తతో స్వర్గలోకంలో ఉంటుందని 'సతి'
ని సమర్థించటం జరిగింది. అయితే రాను రాను
ఈ ఆచారాన్ని సమాజంలో రూపుమాపాలని అనే
క సాంఘికోద్యమాలు బయలుదేరినాయి. ఆంగ్లేయు
డైన విలియం బెంటింగ్ 1828లో భారత దేశానికి
రావటం, ఆ సమయంలో భారత దేశంలో కరుడు గట్టి
న సమస్యగా సతీసహగమనం ఆచారంలో ఉండటం
వల్ల, బెంటింగ్ మానవతా దృష్టితో ఆలోచించి
సతీ సహగమనాన్ని రూపుమాపటానికి ఒక సూత్రా
న్ని చట్టబద్ధంగా ప్రకటించటం జరిగింది. ఈ
సమస్యను రూపుమాపటానికి బెంటింగ్‌కి సహాయ
కారులుగా రాజారామ్ మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర
విద్యాసాగర్ మొదలైన సంఘసంస్కర్తలు ముందుకొ
చ్చి ఉద్యమించారు. వంగదేశంలో రవీంద్రుడు తన

రచనల ద్వారా ఈ సమస్యను ఖండించాడు. అదే విధంగా ఆంధ్ర దేశంలో కందుకూరి, గురజాడ మొదలైన వారి స్ఫూర్తితో జాషువా కూడా సతీ సహగమనాన్ని ఖండిస్తూ అనేక రచనలు చేశాడు. ఈవిధంగా స్త్రీ జనోద్ధరణకు జాషువా మహాకవి బహుముఖంగా కృషి చేయటం జరిగింది.

రవీంద్రుడు సతీసహగమనం అనే దురాచారాన్ని 'అచలాయతన' అనే కృతిలో ఖండించాడు. ఇంకా హైందవ సంఘంలోని మూఢాచారాల్ని, అంధ విశ్వాసాలనే ఖండించాడు. బ్రహ్మ సమాజ స్థాపకుడైన రాజారామ్ మోహన్‌రాయ్ సతీ సహగమనాన్ని నిషేధించడానికి అనేక చర్చలు తీసుకొని ఖండించినప్పటికీ, నిన్నటి రూప్‌కన్వర్ వరకూ సతీ సహగమనం కొనసాగుతూనే వుంది.

జాషువా కూడా భారతీయ వ్యవస్థలో సతీసహగమనాన్ని తీవ్రంగా ఖండించారు.

"పతి మరణింప నాతని శవంబునకున సతి నంట గట్టిన
క్షితి లభియించు నంచు కని కాల మొకించుక
తేక యున్నకా
హుతి యొనరించు కొంటి, పురుషోత్తముడెన్న
టికేని నీసము
న్నతికి ప్రసన్నుడై వదలునా చిరకాలలపుటుక్కు
పగ్గములే" (ఖండ

కావ్యం: ఐ.భా. పు. 57) అని ఆవేదన చెందాడు. రవీంద్రుని వలె జాషువా కూడా సతీసహగమనాన్ని నిరసిస్తూ అనేక రచనలు చేయటం జరిగింది.

ఠాగూర్ తన రచనలలోని పాత్రలైన మహామయ, గౌరి మొదలైన పాత్రలచే ఆ

నాటి సతీ సహగమన ఆచారాన్ని బహిష్కృతం చెయ్యటం జరిగింది. " అభిమాన ధనుడయిన అన్నగారు చెల్లెలిని ఒకానొక వృద్ధుని ఇంటికి నది తీరముకు పోయి మరణశయ్య మీద ఉన్న అతనికిచ్చి వివాహం చేశారు. ఆ ముసలివాడు త్వరలోనే ప్రాణాలు విడిచినాడు. అతనితో మహామాయను సహగమనం చేయించారు." (రవీంద్ర శత వార్షిక సంచిక: పు. 114) ఈ విధంగా ఆనాటి సతీసహగమనాన్ని నిరసిస్తూ ఠాగూర్ రచనల ద్వారా ప్రజలకు కనువిప్పు కల్గించటం జరిగింది.

జాషువా కూడా సతీసహగమనాన్ని నిరసిస్తూ అనేక రచనలు చెయ్యటం జరిగింది. తన రచనలలో స్త్రీ తల్లిదండ్రులే ఆమెకు శత్రువులుగా మారి, ఆమెను ఆమె భర్తతో బలి చేయుటకు పూనుకుంటారు. హైందవ సమా

వంటి సంప్రదాయాలు అలాంటివి. చిన్ననాడు తలిదండ్రుల అండన, వివాహిత యై భర్త చాటున, వృద్ధాప్యంలో బిడ్డల నీడన బతికి స్వేచ్ఛని పొందని జీవి భారతీయ మహిళ అని ఆవేదన చెందాడు జాషువా. ఈ పురుషాహంకార సమాజాన్ని దూషిస్తూ స్త్రీలపై సానుభూతితో

" ఉక్కు పదాల సాంఘికపు టుగ్ర పిశాచ
మొనర్చు గర్జనన్
గ్రుక్కిన పేనులై, ప్రతిభ గోల్పడి, పురుష జాతి
చేయుము
ష్కైకుల స్తోత్ర పాఠములచే బరితృప్తి వహిం
చు నీకునే
నిక్కపు సానుభూతులవి నీతులు గావు గదా?
సహోదరీ!

(ఖండ కావ్యం : ఐ. భా. పు. 59) అని స్త్రీల యెడల అతనికున్న సానుభూతిని తెలియజెప్పి తన

రచనలలో సతీసహగమనాన్ని ఖండించాడు.

రవీంద్రుడు కూడా సతీసహగమనాన్ని నిరసిస్తూ - అచలాయతన్ - పిన్ని - చతురంగ - బినోదిని - ఘర్ బాహర్ మొదలైన రచనలలో స్త్రీల దుస్థితిని గూర్చి సమాజానికి తెలియపరచాడు. ముఖ్యంగా సతీసహగమనాన్ని ఖండించే కవిగా, సంఘ సంస్కర్తగా స్థిరపడ్డాడు ఠాగూర్.

జాషువా కూడా ఆనాటి సమాజంలోని పాతుకుపోయిన సమస్యలను తన రచనల ద్వారా ఖండించాడు. తను కూడా సమాజంలోని సాంఘిక అసమానతలకు గురి అయి జీవించిన వాడే కనుక స్త్రీ జన దుస్థితిని తను కళ్ళార చూచి ఆవేదన చెంది తన రచనల ద్వారా వాటిని రూపు మాపటానికి పూనుకొన్నాడు.

సతీ సహగమనాన్ని నిర్మూలించటంలో ఇరువురు కవులు తమవంతు కృషి చేసి సాంఘిక కవులుగా పేరుగడించారు. ఈ సతీ సహగమనాన్ని నిర్మూలించటానికి బ్రహ్మ సమాజం వారు కూడా తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించారు. అయినా నేటికే భారతభూమిలో అప్పుడప్పుడు సతీసహగమనం వార్తలు వింటూనే ఉన్నాం.

3.4. <u>బహు భార్యాత్వం</u> :

ఆనాడు సమాజంలో తలెత్తిన మరో సమస్య బహుభార్యాత్వం. భర్త మరణిస్తే భర్తతో పాటే భార్య కూడా సహగమనం చేసేది. కాని భర్త మరణిస్తే భార్య పునర్వివాహానికి అంగీకరించదు సమాజం. కనుక యవ్వనంలో ఉన్న స్త్రీ తన కోరికలను అణచుకొని మోడు లాగ ఉండి పోవలసి వస్తుంది. ఆనాటి హైందవ ధర్మ శాస్త్రాలు స్త్రీని ఈ విధంగా శాసించాయి.

అంతే గాక భర్త దరిద్రుడైనా ఎటువంటి వాడై
నా అతనికి స్త్రీ అధీనురాలై ఉండాలని హైందవ
శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

" దరిద్రం వ్యాధితం మూర్ఖం భర్తారం యావ
మన్యతే

సాశునీ జాయతే మృత్వా సూకరీచ పునః
పునః (పరాశ
రస్మృతి: చ. అ. శ్లో. 17) అని పరాశర స్మృతిలో
భర్తని అవమాన పరచకూడదు. ఒకవేళ అవమా
ని పరచినచో ఆ స్త్రీ మరణించిన పిదప కుక్కగా
నో, పందిగానో అనేక పర్యాయాలు పుట్టును
అని శాసించబడింది. ఇంతకంటే ఘోరమైన శాపం
మనకు ఏ ధర్మ శాస్త్రాల్లోనూ కనిపించదు. అందు
కే పురుషుడు తన ఇష్టం వచ్చినట్లు ఒకర్ని, లేక
అంతకంటే ఎక్కువ మందిని చేసుకోవటానికి తహ
తహలాడుతారు. అందుకే ఈ సమాజం పురు

సాహంకార సమాజంగా ముద్రవేయబడింది. కాబట్టి స్త్రీ ఈ నాటికి అణగారి ఉండిపోవటానికి కారణం ఈ హైందవ శాస్త్రాలైన మనుస్మృతి, పరాశర స్మృతి, మొదలైనవిగా చెప్పవచ్చును. అందుకే సమాజంలో స్త్రీల దుస్థితిని మెరుగుపరచుటకు సంఘ సంస్కర్తలు, కవులు మొదలైన వారు బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం వంటి సంస్కరణ సమాజాల ద్వారా ప్రతిఘటించటం జరిగింది. బహు భార్యాత్వం అనేది ఆ నాటి రోజులలో ఎక్కువగా ఉండేది. దీనిని నిర్మూలించటానికి రాజారామ్ మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం మొదలైన సంఘసంస్కర్తలు ఈ సమస్యపై పోరాటం చేయటం జరిగింది. ఈ సమయంలోనే వంగదేశంలో రవీంద్రుడు, ఆంధ్రదేశంలో జాషువాలు ఈ సమస్యపై అనేక రచనలు చేశారు.

ఈ సమస్య వల్ల మగవాడు అహం

కారంతో చిత్రవేగటం, వీటన్నిటికి మూలం ప్రాచీన గ్రంథాలు మూలమని తలంచి, భారతీయ వ్యవస్థలో స్త్రీల దుస్థితిని చూసి రవీంద్రుడు ఆవేదన చెందటం జరిగింది. ఈ బహుభార్యాత్వాన్ని రవీంద్రుడు అనేక రచనల ద్వారా ఖండించాడు. మగవాడి అహంకారాన్ని గూర్చి 'హైమంతి' అన్న కథలో "మన సమాజంలో ఒక సారి పెళ్ళయ్యే వరకే మగవాడికి కొంచెం సంకోచం. తను ఏ స్థితిలో ఉన్నా ఏ వయసులో ఉన్నా భార్య కోసం ఎగబడతాడు" (రవీంద్రుని శత వార్షిక సంచిక : పు.114) అని పేర్కొంటాడు. అదేవిధంగా 'కళ్ళు' అనే కథలో భార్య అంగవైకల్యాన్ని ఆసరాగా తీసుకొని పురుషుడు మరొక పెండ్లికి పూనుకోవడాన్ని రవీంద్రుడు ఖండించాడు. ఈ విధంగా భార్యల మీద భర్తల అధికారాన్ని, భార్య బ్రతికున్నా మరొక భార్య కోసం ప్రాకులాడటం లాంటి సామాజిక జాడ్యాన్ని ఖండించాడీ విశ్వకవి.

అదే విధంగా జాషువా కూడా బహుభార్యాత్వాన్ని తీవ్రంగా ఖండించాడు. భార్య గొడ్రాలని కారణంగా రెండో పెళ్ళికి తయారయ్యే పురుష జాత్యాహంకారాన్ని ఈ మహాకవి ఖండించాడు. 'వింతవిధి' అనే ఖండికలో

"పిల్లలేరని వంకబెట్టుకొని నీప్రేమన్
విసర్జించి యా
ఇల్లాలిన్ గొనివచ్చి నీదు తలపై నెక్కించితి,
నీ పక్కలో
బల్లెంబున్ సవరించు దుష్టులకు బ్రాహ్మైవ
చచ్చు ధర్మాలెటుల్
చెల్లన్ నేరవా నీవు కొండొక పతిన్ జేపట్టి
పెండ్లాడినన్"

(ఖండకావ్యం: ఐ. భా. పు. ౬౦) అని పిల్లలేరనీ, భార్య గొడ్రాలనీ మరో వివాహానికి పూనుకొనే పురుషుని వలె స్త్రీ కూడా ఎందుకు చేసుకోరాదని ప్రశ్నించాడు.

ప్రభోధం, మేలుకొలుపు, అనే ఖండికలలో కూడా స్త్రీ జాతి దురాచారాల నుంచి విముక్తి కొరకు పడే ఆరాటాన్ని గూర్చి తెలిపారు. బహు భార్యల కోసం పురుష పుంగవులు పడే ఆరాటాన్ని ఖండించి భారతీయ స్త్రీలు పడే వేదనలను గూర్చి దేవునితో మొర పెట్టుకున్న మహాకవి జాషువా.

రవీంద్రుడు స్త్రీ విషయంలో పురుషుడి ప్రేమ పలువిధాలుగా ఉంటుందని చెప్తూ, పురుషుడు ఒకే సమయంలో భార్యగా ఒకస్త్రీని ప్రేమిస్తాడని, ప్రేమికునిగా యింకో యువతిని స్వీకరించడం జరుగుతుందని తన రచనలైన 'ఘరే బైరే', 'శేషేర్ కవితా' మొదలైన రచనల ద్వారా బహుభార్యత్వాన్ని ఖండించారు రవీంద్రుడు.

జాషువా కూడా ఆనాటి బహు

భార్యాత్వవిధానాన్ని స్త్రీల మొదల పురుషులకున్న చులకన భావాన్ని తన రచనల్లో ఖండించటం జరిగింది.

"సతి గతించిన యుత్తర క్షణము నాండ్ర
తరుణి కోసర మూరూరు పరుగులెత్తి
ప్రేయసీ వియోగంబును విస్మరించు
స్వార్థులే కద నీనమ్ము శాస్త్ర గురులు?"

(ఖండకావ్యం: ఐ. భా. పు. 57) అని భార్య మరణించిన మరుక్షణమే మరియొక భార్య కొరకు ప్రయత్నించే పురుష పుంగవుల అహంకారాన్ని ఖండించి, బహుభార్యాత్వాన్ని రూపుమాపటానికి, అనేక రచనలు చేయటం జరిగింది. జాషువా. 'వంచిత', 'మేలుకొలుపు' మొదలైన ఖండికల్లో 'తెరచాటు', 'కొత్తలోకం' మొదలైన కావ్యాల్లో ఈ బహుభార్యాత్వాన్ని ఖండించారు జాషువా.

3.5. <u>వరకట్న సమస్య:</u>

ఈ విధంగా ఆనాడు పురుషులు

పై చేయిగా వుండటం వల్ల సమాజంలో వరకట్న సమస్య వికృత రూపం దాల్చింది. వరకట్న సమస్య నాటి నుండి నేడు కూడ ప్రబలంగా వ్యాపించి నేటి సమాజంలో ప్రధాన సమస్యగా తీవ్ర రూపం దాల్చింది.

భారతీయ సమాజంలోని ఈ వరకట్న దురాచార సమస్యను గుర్చి ఠాగూర్, జాషువాలు ధ్వజమెత్తారు.

ఠాగూర్ వరకట్న దురాచారాన్ని గూర్చి, "ఓ ప్రేయసీ! ఒకటి మాత్రం గుర్తుంచుకో గుంజుకొని బలవంతానా పుచ్చుకొన్న కట్నం నలిపి వేయబడిన పుష్పంలా ఆర్పివేసిన దీపంలా నిష్ప్రయోజనమే అవుతుంది." (రవీంద్రుని కథవార్షిక సంచిక: పు.11) అని హెచ్చరించటం సంఘంలో అమ్మాయి తల్లిదండ్రులు కట్నం ఇవ్వలేక ఏ విధంగా కుమిలి పోతు

న్నారు, అబ్బాయిల తల్లిదండ్రులు కట్నం కొరకు ఏవి
ధంగా అర్రులు చాస్తున్నారో ఠాగూర్ తన రచనలలో వ్య
క్తపరిచాడు.

రవీంద్రుని కాలంలో వున్నటువంటి
వరకట్న తీవ్రత జాషువా కాలంలో కూడా ఉంది.
సంఘంలో కట్నం కోసం అత్తమామల వత్తిడి వల్ల భర్త
పెట్టే వేదన వల్ల భార్య వేరే దారిలేక ఆత్మహుతి
చేసుకోవటం వంటి సంఘటనలకు వ్యథ చెందిన
జాషువా,

“పురుషుల్ నిర్మితి చేయు సాంఘిక మహాభూతం
బు పెన్గోరలం
ఇరికింపబడి దుష్టభర్తల కృపాహీన ప్రవృత్తుల్
వ్యాదం
తరముల్ అంపపు కోతగోయు నిజ హత్యానేర
ముల్ చేయు సుం

దరుల నిన్న నెట్లు లాదరింతువో మహాత్మా! ప్రేమవారాన్నిధీ"

(కొత్తలోకం: పు.30) అని స్త్రీని తల్లిగా, చెల్లిగా గౌరవించే సమాజం భార్యగా గౌరవించలేక పోతున్నదని ఆవేదన చెందుతాడు.

జాషువాకు ముందే తెలుగు దేశంలో కందుకూరి వారిలాంటి వాళ్ళు ఈ సమస్యలపై బాగా ప్రతిస్పందించారు. ఆతర్వాత రవీంద్రుడు, జాషువా కూడా వరకట్న సమస్యను తమ రచనల ద్వారా ఖండించారు.

రవీంద్రుని కథానికలలో ఎక్కువ భాగం వరకట్న దురాచారంపై వ్రాయబడ్డాయి. హైమంతి, నిరుపమా అన్నీ కథానికలు ముఖ్యంగా వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ వ్రాయబడినాయి. 'నగదు'

అన్న కథలో నిరుపమ తండ్రి అనుకున్న సమయంలో కట్నం అంతా ఇవ్వలేక పోతాడు. పెండ్లికొడుకు తమ తల్లిదండ్రుల మాటలకు లొంగిపోతాడు. నిరుపమ అత్తమామలు పెట్టే బాధకు తోడు అనారోగ్యం తోడై మరణిస్తుంది. వెంటనే అతని తల్లి కొడుకుని రెండో పెళ్ళికి తయారు చేస్తూ, "ఈ సారి ఇరవై వేల రూపాయలు కట్నం అంతా నగదే" (రవీంద్రుని శతవార్షిక సంచిక : పు. 37) అని కొడుకుని రెండో పెళ్ళికి తయారు చేస్తుంది. ఈ విధంగా నిరుపమ కట్నం కోసం అత్తమామలు పెట్టే బాధలకు బలి కావటం ద్వారా ఆనాటి సమాజంలో వరకట్న దురాచారం ఎంత వికృత రూపం దాల్చిందో రవీంద్రుడు కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు.

జాషువా కూడా ఆనాటి వరకట్న సమస్యను గూర్చి క్రొత్తలోకం, తెరచాటు, ఖండికలు మొదలైన రచనలలో పేర్కొనటం జరిగింది. క్రొత్త

లోకంలో "పెండ్లి యాడిన భార్యల పిప్పి జేసి దరుము చున్నవి పురుష భూతములు కొన్ని స్త్రీ హత్యమిడి యత్నియా ని శిక్షింపవోయి" (కొత్త లోకము : పు. 30) అని స్త్రీలను కట్నకానుకల కోసం హీనంగా చూసే భర్తను శిక్షింపమని దేవునికి మొరపెట్టుకున్నాడీ మహాకవి. అందుకే అటు అత్తమామలు పెట్టే బాధలకు ఇటు తల్లిదండ్రులు కట్నం ఇవ్వలేక పడే వేదనలకు కృశించిపోయి చివరకు మరణమే శరణమని భావించి ఆత్మహత్యకి పాల్పడటం లాంటి ఘోరాతి ఘోరమైన సంఘటనలు జరుగుతుండేవి.

అందుకే రాజారామ్ మోహన్ రాయ్ కందుకూరి వీరేశలింగం పంతులు గార్లు, సుభద్రలతో ఠాగూర్, జాషువాలు తమ తమ రచనల ద్వారా వర కట్న సమస్యని ఖండించటమేకాక సంఘ సంస్కర్తలుగా ఈ సమస్యలపై పోరాడటం జరిగింది. అయిన

వృత్తికి నేటికీ ఈ సమస్త సమాజాన్ని పీడిస్తూనే ఉంది.

### 3.6. స్త్రీ విద్య :

ఆనాటి సంఘ సంస్కర్తలైన రాజారామ మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం పంతులుగారు మొదలైన వారు స్త్రీ సాంఘికంగా ఎదగాలంటే విద్య ఒక్కటే మార్గమని తలంచారు. 1819వ సం॥లో కలకత్తా జువెనైల్ సొసైటీ చే స్త్రీలకు ఒక పాఠశాల ప్రారంభించబడింది. అయితే స్త్రీలు ఆనాడు అనేకమైన సాంఘికమైన ఒత్తిడిలను ఎదుర్కోవటం వల్ల ఆ రోజులలో స్త్రీ విద్య అనేది అంతగా అభివృద్ధి చెందలేదని చెప్పవచ్చు. తర్వాత మరికొన్ని కళాశాలలు స్త్రీ విద్యకై ఏర్పాటు చేయటం జరిగింది. స్త్రీ విద్యను ప్రోత్సహించటంలో రాజారాయ్ మోహన్‌రాయ్ తర్వాత చెప్పుకోదగినవాడు గొప్ప సంఘ సంస్కర్తయైన

ఈశ్వర చంద్ర విద్యాసాగర్. ఈయన ఆనాడు స్త్రీ విద్యా వ్యాపించటానికి ప్రాముఖ్యమైన పాత్ర నిర్వహించారు. తర్వాత బ్రహ్మ సమాజాన్ని రవీంద్రుని తండ్రియైన దేవేంద్ర ప్రసాద్ ఠాగూర్ కొంతకాలం అభివృద్ధి పరిచి నడపటం జరిగింది. అప్పుడు స్త్రీ విద్యకై దేవేంద్రుడు పోరాడాడు. తండ్రి స్ఫూర్తితో రవీంద్రనాథ్ ఠాగూర్ స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ అనేక రచనలు చేశారు.

రాజారామ్ మోహన్‌రాయ్ స్థాపించిన బ్రహ్మసమాజం ఉద్యమ సంస్కృతి ఆంధ్రదేశంలో కూడా వ్యాపించింది. ఆంధ్రదేశంలో దీనిని నడిపిన వారిలో ప్రధానంగా పేర్కొనదగినవారు కందుకూరి వీరేశలింగం పంతులు గారు. ఈయన ఆనాటి కరుడుగట్టిన మూఢాచారాలను వ్యతిరేకించి, స్త్రీ విద్యకై ఆచరణాత్మకంగా ముందుకు వచ్చి, స్వతహాగా అనేక పాఠశాలలు నిర్వహించారు. ఈ విధంగా స్త్రీల

లో సామాజిక చైతన్యాన్ని తీసుకురావటానికి కందుకూరి బహుముఖంగా చేసిన కృషి ఆ తరువాత ఆంధ్రదేశంలో నడిచిన అన్ని సాంఘిక, సాంస్కృతిక ఉద్యమాలకు ఊపిరిగా నిలిచింది. ఈ క్రమంలో కందుకూరి వారిని అనుసరించిన సాహితీ వేత్తల్లో గురజాడ వారిది చెరగని స్థానం. గురజాడ వారి అడుగుజాడలల్లోనే జాషువా గారు కూడా పయనించి స్త్రీ విద్యను ప్రోత్సహించి, స్త్రీని సామాజికంగా చైతన్యవంతురాలిని చేయటానికి తమ రచనలను సాధనంగా చేసుకున్నారు.

భారతీయ మహిళ పడే వ్యథలకు ఇరువురు కవులు ప్రతిస్పందిస్తూ, స్త్రీలు విద్యావంతులు అయితే దేశం మేల్కొంటుందని ఉద్దేశంతో ప్రబోధాత్మకమైన కావ్యాల రచనకు పూనుకొన్నారు. ఇరువురు కవులూ ఆధునిక యుగంలో సంఘ సంస్కరణ నాయకులతో పాటు, స్త్రీ అభ్యుదయంకై పోరాడటానికి

కంకణం కట్టుకున్నారు.

అందుకే రవీంద్రుడు 'శారదోత్సవ్', 'ఫాల్గుని', 'ఇంటా-బయట' అనే రచనలు స్త్రీ స్వాతంత్ర్యానికి చెందిన సమస్యల్ని ఆధారంగా చేసుకొని స్త్రీ ప్రాధాన్యం గల పాత్రలుగా తీర్చిదిద్దటానికి రవీంద్రుడు అనేక రచనలు చేశాడు. అట్టివాటిలో 'గోరా' ఒకటి. 'గోరా' లోని ఆనందమయిని పరిశీలిస్తే 'మాతృమూర్తి' అనే పదానికి అర్థం గోచరిస్తుంది. వాస్తవంగా ఆనాటి సమాజంలో స్త్రీల అభ్యున్నతికి ఎంతో కృషి సల్పిన రవీంద్రుడు చిన్నతనమందే, తల్లిని కోల్పోయాడు. రవీంద్రుడు మాతృప్రేమకి దూరంగా పెరిగినప్పటికీ 'గోరా' లో ఆనందమయిని మాతృహృదయానికి ప్రతినిధిగా సృష్టించాడు. తల్లి అనే తీయని మాటకు పరిపూర్ణత సంతరించాడు. అయితే 'గోరా' నవలలో 'గోరా'కు ఆనందమయి పెం

పుడు తల్లి, అయినప్పటికీ గోరాను కన్న తల్లి వలె తల్లి లేని లోటు తీరుస్తుంది. అందుకే ఆనందమయి రవీంద్రుని కలం నుండి జాలువారిన 'మాతృమూర్తి' అని చెప్పవచ్చు. ఆనాడు భారతీయ సంప్రదాయంలో పాతుకుపోయిన సమస్యలను ఆనందమయి ఎదురొడ్డి స్త్రీ చైతన్యాన్ని చాటింది. "ఏవరి విశ్వాసములు వారివి, ఎవరి ఆత్మ ప్రత్యయము వారిది, ఆచారము నెంచి మనుష్యులను కించపరచుట అవివేకము" (గోరా : పు.425)
అని వెలుగెత్తి చాటినది. 'నౌకాభంగం', 'సెలవులో' మొదలైన వాటిలో స్త్రీ చైతన్యాన్ని చాటారు ఠాగూర్.

రవీంద్రుని వలె జాషువా కూడా స్త్రీ విద్యను ప్రోత్సహించి స్త్రీ చైతన్యాన్ని అనేక రచనల ద్వారా చాటాడు. జాషువా భారతీయ మహిళను ఉద్బోధించి

"అమ్మా! భారతనారీ! నీకడుపునం దావిర్భవించిన నీ
యొమ్మనల బెండి సుఖించు పురుషులు నిన్నెన్నాళ్ళ
సేవించెకా
లమ్మనన్ ఘోర్థము చేసుకొందువు? కరాళ స్వార్థ
ధర్మాలలో"
గవ్వనత్వాన గనిపెట్టి స్త్రీ జగము దుఃఖంబు న్నివారిం
పుమా" (ఖండ

కావ్యం: ఏ.భా. పు.55) అని స్త్రీలకు మేలుకొలుపు పాడి ఉద్బోధ చేశాడు. స్త్రీ స్వాతంత్ర్య ప్రబోధక కాలలో 'ప్రభాతం', 'మేలుకొలుపు', 'నేటి నెలత', 'వంచిత' అన్న ఖండికలు ముఖ్యమైనవి. రవీంద్రునివలె జాషువా 'మాతృమూర్తి' తోని లోటుకు గురికాలేదు. అయితే పుట్టుకతోనే సాంఘిక దురాన్యాయాలకు లోనైనాడు. ఠాగూర్ పుట్టుకతో గౌరవప్రదమైన స్థితిలో పెరిగినవాడు. అతడు సాంఘిక దురన్యాయాలకు ఎన్నడూ లోను కాలేదు.

ఆలోచనలతో సంఘదురాచారాల్ని ఎదుర్కొంటూ స్త్రీ విద్య ఆవశ్యకతను గురించి స్త్రీల మీద తనకున్న గౌరవభావాన్ని వ్యక్తం చేస్తూ రవీంద్రుడు 'ఇంటా బయటా', 'మహమయా', 'చతురంగ' మొదలైన రచనలు కావించారు.

భారతియా కూడా స్త్రీ విద్యావంతురాలైతేనే దేశం మేలుకుంటుందని భావించి తన రచనల ద్వారా స్త్రీకి మేల్కొలుపులు పలికారు.

“ ఆటంగను గామ్మా! పశ్చిమమునందు దురు
ష్కుల సుందరాంగి చే
కలిత పరదాల తోడ బురఖా దాలగించి సమం
చితాంశాంయ
భ్రూటులు చిగుర్చంగా జయపు సంఘాలు నేర్పి
న తమ్మి! విద్యకై
గుటక ప్రొంగ నేయనుగు సాంపునకమ్మా కల

మ్ము ఖడ్గమున్" (ఖండ కావ్యం : రెం. భా. పు. 58) అని స్త్రీలు విద్య ద్వారా మాత్రమే సామాజికంగా అభివృద్ధి చెందుతారని భావించి, మహిళాభ్యుదయానికి మార్గాలు బోధించారు జాషువా. స్త్రీ జాతి ఉదాత్త చరితను ఎంతో త్యాగమయంగా మలిచారు జాషువా. 'అనాథ' అనే ఖండికలో మాతృమూర్తి తామెబిడ్డల మొదలపడే ఆవేదనలను వివరిస్తారు. అలాగే 'పిరదౌసి' అనే కావ్యంలో స్త్రీ పై తనకున్న గౌరవ ప్రేమాభిమానాల్ని ప్రదర్శిస్తారు జాషువా. 'శ్మశానవాటిక' అనే ఖండికలో జాషువా తల్లి మరణించినప్పుడు

"ముదురు తమస్సులో మునిగి(పోయిన క్రొత్త సమా
ధి మీది(బై
బొదలు మిణుంగురుం బురుగు పోలిక వెల్గుచునున్న
దివ్వె, ఆ
ముదు ముదిలోయినన్ సమసి పోవుట లేదని దీప
మంటిమా?

హృదయము సుమ్మి, నిర్మించని యున్నత పుత్రిక్, యేయ
భాగ్యమో?"

(ఖండ కావ్యం : మొ.భా. పు. 27)

మాతృమూర్తి ప్రేమను శ్లాఘిస్తాడు మహాకవి జాషువా, అదేవిధంగా 'ముంతాజ్ మహల్' అనే కావ్యంలో 'ముంతాజ్' మరణశయ్య మీద ఉన్నప్పుడు చిత్రించిన విధానం కూడా స్త్రీ జాతి యొక్క త్యాగనిరతిని ఎంతో ఉదాత్తంగా మలిచాడు జాషువా మహాకవి.

ఠాగూర్ కూడా స్త్రీ యొక్క మాతృత్వపు వాత్సల్యాన్ని తన రచనలలో చిత్రించాడు. 'సెలవలకి' అన్న కథలో తల్లికోసం బెంగపెట్టుకున్న పిల్లవాని మాతృప్రేమను చిత్రించాడు ఠాగూర్ - రవీంద్రుడు కూడా చిన్నతనంలోనే తల్లిని కోల్పోయాడు. అందువల్ల ఆయన మాతృప్రేమని ఎరుగడు.

అయినప్పటికీ తల్లి అనురాగం అంటే ఏమిటో సమిం క్రింది మాతృమూర్తి హృదయాన్ని, మాతృ వాత్సల్యాన్ని చిత్రీకరిస్తాడు తనరచనలలో ఠాగూర్.

ఈ విధంగా ఇరువురు తల్లి ఎలాంటి వాత్సల్యాన్ని, ప్రేమని చూపిస్తుందో తమరచనల లో చిత్రించటం జరిగింది.

3.7. సాంఘిక మూఢాచారాలను ఖండించటం:

ఆనాటి సమాజంలో స్త్రీల సమస్యలతో పాటు, వర్ణ, వర్గ, కుల, అస్పృశ్యత, శ్రామికుల పై చిన్నచూపు మొదలైన దురాచారాలను ఠాగూర్, జాషువాలు తీవ్రంగా ఖండించారు. ఒకరు ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ మరొకరు ఆనాటి సమాజంలో అంటరాని కులంగా పిలవబడిన దళిత జాతికి చెందిన వాడైనప్పటికీ ఇరువురు సమదృష్టితో సామాజిక జాడ్యాలను ఎదుర్కొన్నారు.

రవీంద్రుడు ఆనాటి భారతీయులలోని మూఢాచారాలను విమర్శించాడు. సమాజంలో కూటికీ, గుడ్డకీ కరువైన ప్రజలలోనే దేవుడుంటాడని చెబుతూ, మతాన్ని మూఢంగా నమ్మే ప్రజలను హెచ్చరించారు. "అతడు ఎక్కడ ఉన్నాడో చూడు రైతు రాతినేలను దున్నుతూ ఉన్నచోట - రోడ్లు వేసే పనివాడు రాళ్ళు కొడుతూ వున్నచోట - అతడు వున్నాడు. అతని దుస్తులు కూడా వారి దుస్తులవలెనే దుమ్ము కొట్టుకొని వున్నవి" (గీతాంజలి: పు. 12) అని అన్నారు. 'అడియాసలు, 'నైవేద్యం' మొదలైన గేయ సంపుటాలలోనూ, 'దేశోద్ధారణ' వంటి కృతులలోనూ ఆనాటి సమాజాన్ని దృష్టించి రాయటం జరిగింది.

బాహ్యంగా కూడా శ్రామికులపై, నిరుపేదలపై అనేక రచనలు చేయడం జరిగింది. పేదలపై మతాలు, వర్గాలు ఏ విధంగా వత్తిడిని కల్గించాయో బాహ్య

రా 'అనాథ' అనే ఖండకావ్యంలో పేర్కొన్నారు

కష్టాలలో వున్న సోదర మానవుని చూచి ఒక కన్నీటి బొట్టును రాల్చడమే మానవత్వ మని, అన్నిమతాలూ ఉద్ఘోషిస్తున్నవి. అదే పరమ ధర్మమని ఎలుగెత్తి చాటుతున్నవి. మాధవ సేవకన్నా మానవసేవే సర్వోత్కృష్టమన్న భావాన్ని 'అనాథ' అనే ఖండ కృతిలో ప్రతిపాదించాడు. జీవకారుణ్యమే ఈ ఖండకావ్యానికి ప్రాతిపదిక.

"పరుల దుర్గతి గని గుండె గలఁగి వగచు, సదయహృదయుల వీక్షణాంచలముల నందు బుట్టుచుండును కన్నీటి బొట్టువోలె, ఏడి భగవంతుఁడని సంశయింతు వేల?" (అనాథ : పు. 1) అని కష్టాలలో వున్న మానవులను ఆదుకోవటమే మానవత్వమని చాటాడు జాషువా. మరియు 'బాష్పసందేశం', 'సమదృష్టి' 'ధర్మకిరీటం' మొదలైన ఖండికలలో ఆస్తిక దృష్టిని ఆకర్షి

చి, ఆర్థికమైనటువంటి వ్యవస్థనూ, వర్గ, వర్ణవివక్షతల్ని, అగ్రకుల అహంకారాన్ని ఖండిస్తూ రచించాడు.

ఠాగూర్ 'విశ్వభారతి' ని స్థాపించి సర్వమానవులను ప్రేమించి విశ్వకవి అయ్యాడు. ఆ నాడు హైందవ సమాజంలో పేరుకుపోయిన 'అస్పృశ్యత' ను ఖండించి సర్వమానవ సమానత్వాన్ని చాటాడు, జంతు బలులను, నరబలులను ఖండించారు. తను రచించిన 'గోరా' నవలలో అస్పృశ్యతను, కుల, మత, వర్గ వ్యవస్థను, మూఢాచారాలను నిరసించాడు. "మాతా! ఓ మాతా! నేను నిన్న నాటికి గుర్తించితి. నీకు కులము లేదు, నీదృష్టిలో ఉచ్ఛ నీచాలు లేవు. నీలో ద్వేషం లేదు నీకు యింకు శుభములు కూర్చు దేవతవు. నీవే మా భారత మాతవు" (గోరా [పరిశిష్టం]. పు. 549) అని సంఘీభావంతో, సామరస్యంతో అందరు కలిసిమెలిసి జీవించాలనే సందేశాన్ని గోరా చేత తెలియ

పర్చాడు రవీంద్రుడు. కాబట్టి సమాజంలో అస్పృశ్య తలకూ, అసమానతలకూ తావులేదని రవీంద్రుడు ఉపదేశించాడు.

జాషువా కూడా,

"ఇటు నస్పృశ్యత సంచరించుటకు దారే లేదు,
విశ్వంభరా
నటునంబున్ గబళించి గర్భమున విశ్రాంతంబు
గావించియు
క్రటు పుం బెబ్బులి జోడమేక నొక ప్రక్కన్ జేర్చి
జోకొట్టియున్
ఇట గల్పించ నభేద భావమును, ధర్మం బెందు
దారాడెడిన్"

(ఖండ కావ్యం : మొ. భా. పు. 8) అని 'శ్మశాన వాటిక' అనే ఖండికలో పేర్కొన్నాడు. శ్మశానంలో అస్పృశ్య తలకీ, హెచ్చుతగ్గులకీ తావులేదని ఆనాటి సాయం

జిక వ్యవస్థను హెచ్చరించాడు, జాషువా కూడా జంతు బలులను, నరబలులను ఖండించాడు. 'గబ్బిలం', 'శ్మశానవాటిక', 'ఆవేదన', 'ఆత్మస్తుతి', 'సంస్కృతి' మొదలైన వాటిలో సమాజంలోని అస్పృశ్యతను జంతు, నరబలులను హెచ్చుతగ్గులను ఖండించి సమసమాజ నిర్మాణానికి పునాది వేశాడు.

ఇరువురు కవులు సామాజిక స్పృహ కల్గి ఆనాటి భారతీయ సమాజంలోని స్త్రీల సమస్యలను, మూఢాచారాలను ఎదుర్కొని స్త్రీ జాతిని వెన్నుతట్టి నిద్రలేపి, 'తల్లిపాలు తాగి తల్లి రొమ్ము కాటేసే' మగవాడి అహంకారాన్ని అణచివేయమని ప్రబోధించారు. అదే విధంగా విగ్రహారాధనను సమాజంలో పాతుకుపోయిన అస్పృశ్యత, జంతు, నరబలులు మొదలైన దురాచారాలను ఉద్యమ స్థాయిలో ఖండించారు. ఈ విధంగా ఇరువురు కవులూ తమ తమ

కవితా దృక్కోణాలతో సమాజాన్ని, సమాజంలో నివసించే మానవజాతిని అభ్యుదయ పథంలో నడిపించి కవితా ప్రపంచంలో సూర్య చంద్రులుగా వెలుగొందినారు. సాహిత్యం ద్వారా సమాజసేవకు విశేష కృషి సల్పిన మహనీయులలో ఠాగూర్, జాషువాలు అగ్రగణ్యులని చెప్పవచ్చు.

## 3.8. మతపరమైన దురాచారాలను ఖండించుట :

ఆధ్యాత్మిక విషయాలలో ఇరువురి యొక్క ఉనికి దరిదాపు ఒకే ధోరణిలో ఉన్నప్పటికీ సామాజిక పరమైనవి మతపరమైనవి అయిన మూఢాచారాలపై ఇరువురిలో కూడా తిరుగుబాటు ధోరణి కన్పిస్తుంది. అయితే ఠాగూర్ కంటే జాషువాలో ఈ మూఢాచారాలను ఖండించటంలో నిర్మొహమాటంగా చెప్పే గుణం ఎక్కువ. ఠాగూర్ మాత్రం అటు పాము చావకుండా ఇటు కర్ర విరగకుండా ఉండే ధోరణిలో చెప్పాడనవచ్చు. అయితే దాదాపు ఇద్దరు కూడా మతపరమైన మూఢాచారాలపై ఉద్యమించిన వారే.

మన దేశంలో హైందవ సంస్కృతి అనాది కాలం నుండి వేళ్ళూను కొని పెద్ద వట వృక్షంలాగా స్థిరత్వాన్ని పొంది ఉంది. అయితే ఈ అమాయకమైన ప్రజలు హైందవం మోజులో తనివించి

నటువంటి చెట్టుకీ, పుట్టకీ అపురూపమైన భాగ
వతత్వాన్ని ఆపాదించి ప్రజలు, పూజలూ పునస్కా
రాలు చేస్తున్నారని ఠాగూర్, జాషువాలు ఆవేదన
చెందారు.

ఈ సభ్యసమాజంలో అమాయ
కులైన ప్రజలను, దేవుడు, దైవం అని మభ్యపెట్టి
కొన్ని స్వార్థపరశక్తులు ఏ విధంగా ఈ ప్రజలను
బలిగొంటున్నాయో ఠాగూర్ గీతాంజలిలో పేర్కొంటాడు.
మానవతా దృష్టి లేని దైవారాధన నిరుపయోగమ
ని రవీంద్రుడు నిరసిస్తూ "చాలించు నీ మంత్రో
చ్చారణలు, భజన సాధనలు, రుద్రాక్షమాల జపాలను,
ఎవరినయ్యా ఆరాధిస్తున్నావు ఈ గుడిలో తలుపులు
బిగించుకొని చీకట్లో మారుమూల? కళ్ళు తెర
చి దేవుడు నీ ఎదుట లేడని తెలుసుకో? - ....
నీ ధ్యాన సమాధిని విడిచిరా, నీ ధూప దీపాలు

ఆవల పెట్టు! నీకు స్వామి సాంగత్యం కావాలంటే నువ్వూ తత్సన్నిధిని నిలబడి కోరితే, చెమట ఓర్చి కష్టించు!" ( గీతాంజలి : పు. 12 )
అని రవీంద్రుడు గీతాంజలిలో పేర్కొంటాడు.

జాషువా కూడా మానవతా దృష్టితోని మూఢాచారాలకు అమాయకులైన ప్రజలు ఏ విధంగా బలి అవుతున్నారో వివిధ సందర్భాలలో పేర్కొనటం జరిగింది. జాషువా దృక్పథాన్ని, ఆలోచనను వివేచిస్తే, ఈ భారత భూమిలో దైవంగా ఎంచబడని పదార్థం ఏదీ కనిపించదేమో అని నిర్వ్యాహమాంటుంగా తన అభిప్రాయాన్ని ఈ క్రింది విధంగా చెప్పటం జరిగింది.

"కనుపడనేరదు దైవతముగాని పదార్థము భారతం
బునన్

గనుపడలేదు సత్కులము కన్న మహోత్కళ భారతంబునన్
కనుపడలేదు ధర్మమునకన్న పిశాచము భారతంబునన్
గనుపడలేదు పంచముని కన్నను నీచపు జంతువేదియు
(గబ్బిలం : పు. 42) అని దైవత్వం

లేని పదార్థం ఏది లేదని చెపుతూ ఈ భారత దేశంలో వర్గాలు, వర్ణాలు. కులాలు, ఉపకులాలు మొదలైనటు వంటి తెగలు సమాజంలోని ప్రజలను నాశనం చేస్తున్నాయని, ఏ వర్గానికి సంబంధించిన వారు ఆవర్గాన్ని గూర్చి పోరాడుతారు గాని, మిగిలిన వర్ణాల వారితో ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉండరని, ఈ వర్గాలలో అధమ కులానికి చెందినటు వంటి పంచమ కులాన్ని మరి జంతువుల కన్నా హీనంగా బలి ఇస్తున్నారని జాషువా తన ఆవేదనను వెలిబుచ్చాడు.

రవీంద్రుడు ఆ నాటి సమాజం

లోని మూఢాచారాలను నిశితంగా ఖండిస్తూ, సంఘ సంస్కరణోద్యమానికి పూనుకున్నాడు.

“భగవంతుడే సర్వాంతర్యామి అని మానవ మేధలో కల్గినప్పుడు అటువంటి సర్వేశ్వరుడికి పెద్ద పెద్ద పాలరాతి దేవాలయాల్లోనే గాక నిత్యం బ్రతుకు తెరువు కొరకు పాటుబడే దీనుల, పతితుల జీవితాలలో కూడా చూడగల్గుతాం” (గీతాంజలి : పు. 11, 12) అని, అప్పుడే నిజమైన ఈశ్వరానుభూతి పొందగలుగుతామని గీతాంజలిలో రవీంద్రుడు పేర్కొంటాడు.

జాషువా కూడా హైందవత్వం లోని మూఢాచారాలను ఖండిస్తూ సంఘ సంస్కరణానికి పూనుకున్నాడు. అందుకే చిన్నినాయకుడులో “భారత దేశమెవరికి తగిన దైవములను

వాటికి ప్రసాదించగలదు"
(చిన్నానాయకుడు: పు.7) అని జాషువా వ్యంగ్యంగా చిత్రించి రచించాడు.

మూఢాచారాలను ఖండించటంలో ఠాగూర్ కన్నా, జాషువా మరో మూడు మెట్లు ముందుకు సాగి, ప్రతి పదార్థానికి దైవత్వాన్ని అంటగట్టటమే కాదు, కులం, మతం, వర్ణం మొదలైన భేదాలను తన కవిత్వంతో ఖండించి, వాటికి వ్యతిరేకంగా పోరాటం సల్పిన వ్యక్తి జాషువా అని చెప్పవచ్చు.

రవీంద్రుడు సనాతనాచారాల పేరిట మానవుని అభ్యుదయానికి అడ్డుగోడలు కట్టే మతాచారాలను, భావాలను సమూలంగా నిర్మూలించాలని కోరాడు. ఆయన హైందవ

మతంలోని మూఢాచారాలను, అంధవిశ్వాసాలను, విమర్శిస్తూ 'అచలాయతన్' అనే కృతిని రచించారు. అదే విధంగా 'గోరా' లో కూడా భారతీయులలో పాతుకొన్న మూఢ మతాచారాలను, మానవుని స్వేచ్ఛను నిరోధించే పురాణ పద్ధతులను నాశనం చేయాలని కోరతాడు. అందుకే గోరాలో ఇలా అంటాడు ఠాగూర్ "మాతా! ఓ మాతా! నేను నిన్న నాటికి గుర్తించితి. నీకు కులము లేదు. నీ దృష్టిలో ఉచ్ఛనీచములు లేవు. నీలో ద్వేషము లేదు. నీవు మాకు శుభములు కూర్చు దేవతవు. నీవే మా భారత మాతవు" (గోరా : పు.549) అని అంటాడు.

జాషువా మహాకవి తన కావ్యాలలో కొన్నింటిలో మాత్రమే ఆస్తికునిగా,

ఆధ్యాత్మిక వాదిగా కనిపిస్తాడు. అయితే ఎక్కు
వగా జాషువా రచించిన కావ్యాలలో మత మౌ
ఢ్యాన్ని, మూఢాచారాలను ఖండించినవే. వాటి
లో ముఖ్యంగా గబ్బిలం, కొత్తలోకం, అనాథ
మొదలైన కావ్యాలు. ఆనాడు వెర్రితలలు వేసి
న మూఢత్వాన్ని గురించి " ఈ కల్ లోకలు
దేల్పు పంపెదరు నిన్న నాటి నా నామతోత్రి
కుల్ వాకొన నేల పెట్టు రాకరున్ తీర్థ ప్రసా
దంబులునే" ( కొత్తలోకం : పు. 23 )
అని కొత్తలోకంలో హెచ్చరించాడు జాషువా.

భారతీయ సమాజంలోని
కరుడు గట్టిన సనాతన మత సంప్రదాయాల
ఎడల, జాషువా కున్న ఏవగింపు అనుక్షణం
ఆయన సృష్టించిన పాత్ర చిత్రణలో వ్యక్తమ
వుతూనే ఉంటుంది.

ఈ విధంగా ఆనాటి సమాజంలో పేరుకు పోయిన సనాతన మత మూఢాచారాలను ఖండించి, సర్వమత సమానత్వాన్ని పాటించాలని తమ రచనల ద్వారా ప్రజలకు తెలియ పర్చారు ఠాగూర్ - జాషువాలు. అందుకే సూర్య చంద్రుల వలె ఇరువురూ నలుదిశలా తమ కవిత్వమనే కాంతులను వెదజల్లి దేదీప్యమానంగా వెలుగొందుతున్నారు.

# టాగూర్ - జాషువాల
# రచనలలో దేశభక్తి

1857 సిపాయిల తిరుగుబాటు
మొదలుకొని 1947 ఆగస్టు 15 దాకా భారతదేశ
స్వాతంత్ర్య సముపార్జన కోసం మన నాయకులు ఆం
గ్లేయులపై అవిశ్రాంత పోరాటం జరిపారు. పరదేశ
న పాలన కింద బానిస బతుకులు గడుపుతున్న భార
త జాతి దీనావస్థను చూసి మహాత్మా గాంధీ, సు
భాస్ చంద్రబోస్, గోపాల కృష్ణ గోఖలే, బిపిన్
చంద్రపాల్, లాలాలజపతి రాయ్, బాల గంగాధర తి
లక్ వంటి నాయకులు భారతీయుల విముక్తి కోసం
నడుం కట్టారు. 1885లో భారత జాతీయ కాంగ్రె
స్ ఆవిర్భవించింది. అప్పటి నుండి భారత జా
తీయోద్యమం ఉధృతమయింది. మన నాయకులందరూ
స్వాతంత్ర్యాన్ని సంయమనంతో సాధించాలనే ప్రతిన
పూనారు. ఆ సమయంలోనే దేశభక్తి ప్రేరణతో భా
రత గడ్డపై అనేక మంది రచయితలు వెలిశారు.
వారు మన జాతీయ నాయకులతో పాటు జాతి

ఉద్యమంలో పాల్గొంటూ అనేక దేశభక్తి గేయాలు, నాటికలు, హరికథలు రాయటం జరిగింది. అట్టి వారిలో వంగదేశంలో రవీంద్రుడు, ఆంధ్ర దేశంలో జాషువాలు ముఖ్యులు అని చెప్పవచ్చు. వీరిరువురు జాతీయ భావనను కల్గి దేశభక్తి ప్రబోధకాలైన అనేక రచనలు చేశారు. అంతే కాక భారత స్వాతంత్ర్యోద్యమంలో నాయకులతో పాటు పోరాడారు. కాబట్టి రవీంద్రుడు, జాషువాలు జాతీయోద్యమంలో తమ కవితా వస్తువులతో పాటు తమశక్తిని ఏ విధంగా ధారపోశారో ఈ అధ్యాయంలో వివరించటం జరుగుతుంది.

రవీంద్రుడు బెంగాల్‌లో అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజలను తన రచనల ద్వారా ఉత్తేజపరిచాడు. పబ్నాలో జరిగిన సమావేశంలో స్వదేశీ ఉద్యమం భారత స్వాతంత్ర్య సమరానికి

మొదటి ఘట్టంగా రవీంద్రుడు భావించిన తన ప్రసంగాల ద్వారా ప్రజలను విశేషంగా ఉత్తేజపరచాడు. 1905లో జరిగిన బెంగాల్ విభజనను ఖండిస్తూ 'we are Bengalis we are one' అని బెంగాలీలు ఎక్కడ ఉన్నా ఒకే రక్తం కల్గి ఐకమత్యంతో ఉంటారని సందేశమిచ్చాడు ఠాగూర్. బెంగాల్ విభజనతో హిందూ ముస్లింలను విడగొట్టాలనేది బ్రిటిష్ వాళ్ళ దురుద్దేశంగా ఠాగూర్ భావించాడు. ఈ విభజన బాహ్యంగా గాయపరచనప్పటికి ఆంతరంగిక భావాన్ని దెబ్బతీయటం జరిగిందని ఠాగూర్ ఆవేదన చెందాడు.

ఆంధ్ర దేశంలో కూడ జాషువా అనేక ఉద్యమాల్లో పాల్గొని ఆంధ్ర జాతిని తన రచనల ద్వారా ఉత్తేజపరుస్తాడు. 1905లో వంగ దేశాన్ని రెండు ముక్కలుగా చేయటంతో భారతావని మొత్తం అట్టుడికి పోయింది. ఈ ఆందోళనే ఆంధ్ర

ల గుండెల్లో జాతీయోద్యమానికి నాంది పలికింది. బి పిన్ చంద్రపాల్ వంటి నాయకులు ఆంధ్రాలో పర్యటించి తమ ఉపన్యాసాల ద్వారా ప్రజలను ఉత్తేజితులను చేయటం జరిగింది. ఆ సమయంలోనే కృష్ణాపత్రిక, ఆంధ్ర పత్రిక మొదలైన ప్రసార సాధనాలు స్వాతంత్ర్య ఉద్యమానికి సమిష్టి కారణాలయ్యాయి. జాషువా మహాకవి ఆంధ్రుల దేశభక్తిని, ఆంధ్రాభిమానాన్ని చాటుతూ.

"గడన కెక్కిన యాంధ్ర పుత్రుడను నేను
మడమ త్రిప్పని యాంధ్ర వీరుఁడను నేను
అని వాక్రుచ్చు నింగితము
నా వాణి శాశ్వత కీర్తిని నాకు సమకూర్చ
గలదు" (ఖండకావ్యం : మొ. భా. విజ్ఞప్తి)

అని జాషువా తన నవనాడులలో పొంగిన ఆత్మవి శ్వాసాన్ని వ్యక్తం చేశాడు.

జాతీయోద్యమ కాలం నాటికి రవీంద్రుడు వంగ సాహిత్యంలో ప్రాముఖ్యత సంతరించుకున్నాడు. హేమచంద్ర బెనర్జి, బంకిం చంద్ర చటర్జీలు దేశభక్తి ప్రబోధకాలైన అనేక గేయాలను అప్పటికే రచించారు. బంకిం చంద్రుడు రూపొందించిన 'వందేమాతరం' గీతం రవీంద్రునిచే సంగీతం సమకూర్చబడి దేశభక్తి ప్రేరణతో భారత జాతీయ కాంగ్రెస్ కలకత్తా సమావేశంలో పాడటం జరిగింది. 1900 నుండి 1907 వరకు స్వదేశీ ఉద్యమానికి ప్రభావితుడై, "Blessed am I that I am born to this land and that I had the luck to love." (Tagore Poems : P : 54) అని రవీంద్రుడు మాతృదేశాభిమానాన్ని చాటాడు. మరియు తన దేశభక్తిని గొప్ప గీతాంజలిలో, " ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో, మానవుని శిరస్సు నిట్ట నిలువుగా నిలుస్తుందో ఎక్కడ విజ్ఞానం నిర్నిరోధంగా అందరి

కి అందుబాటులో ఉంటుందో, ఎక్కడ ఉనికి పట్టును బట్టి ఎల్లలు గీసే అడ్డగోడల వలన లోకం చీలకలై పోకుండా ఉంటుందో, ఎక్కడ సత్యసంధత ప్రబలంగా ఉంటుందో, ఎక్కడ పరిపూర్ణత సాధించడం కోసం నిర్విరామమైన కృషి కొనసాగుతుందో, ఎక్కడ నిర్జీవ ఆచారమనే ఇసుక పర్రలు పట్టి ఇంకి పోకుండా, వివేచనమనే స్వచ్ఛవాహిని తనదారిన సాగిపోతుందో, ఎక్కడ యోచనా రంగంలోను, కర్మక్షేత్రంలోను నిరంతరాయమైన పురోగమనం ఉంటుందో అట్టి స్వాతంత్ర్య స్వర్గంలో నా దేశం మేలుకొనేటట్లు అనుగ్రహించు ప్రభూ." (గీతాంజలి: పు.30) అని ప్రార్థించాడు.

జాషువా కాలం నాటికి జాతీయోద్యమంలో రచింపబడిన దేశభక్తి గేయాలు భారతావని అంతటా ప్రాచుర్యం పొందాయి. ఆంధ్రదేశం

లో ఆంగ్లప్రభుత్వాన్ని విమర్శించిన మొట్టమొదటి కవి చిలకమర్తి వారు. తరువాత రాయప్రోలు, మంగిపూడి వెంకటశర్మ, దువ్వూరి, బసవరాజు మొదలైన వారు జాతీయోద్యమంలో కవితాగానం చేశారు. వీరి అడుగుజాడల్లోనే బాలలు కూడా జాతీయోద్యమానికి నడుం కట్టారు. ఆంధ్రదేశంలో స్త్రీలు, పురుషులే కాకుండా "చిన్నపిల్లలు, తుదకు గోరువంకలు కూడ 'వందేమాతరం' 'మందే రాజ్యం' అని పలుకుట పరిపాటి అయినది." (సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము.సం: 19 పు: 496) ఈ విధంగా బాలలు వందేమాతర ఉద్యమంలో, బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభ మొదలైన వాటిలో పాల్గొనటం ద్వారా ప్రగాఢమైన దేశాభిమానాన్ని చూపారు. బాలల కవితాభివృద్ధి జరుగుతున్న తొలినాళ్ళలోనే ఈ దేశభక్తిని కూర్చి మొదటి ఖండ కావ్యంలో

"సింధు గంగా నదీజల క్షీరమెపుడు
సరిసి బిడ్డలఁ బోషించుకొనుచు నున్న
పచ్చి బాలెంతరాలు మా భారత మాత
మాతలకు మాత, సకల సంపత్సమేత"

(ఖండకావ్యం: మొ.భా.పు.1) అని భరతమాతని కొనియాడాడు. రవీంద్రుని వలె భాషయా కూడా జాతీయోద్యమంలో పాల్గొంటూ దేశభక్తి ప్రేరణతో అనేక గేయాలు రచించాడు.

1912లో 'ధర్మ సంగీత్' అనే శీర్షికతో వ్రాసిన 'జనగణమన అధినాయక జయ హే' అన్న గేయంలో భారత దేశం యొక్క అఖండ వైభవాన్ని కీర్తించాడు. భారతదేశంలోని నదులను, పర్వతాలను స్మరించాడు.

"Touched by golden rays of the love
India awakes up and bends her

head at the feet" (Tagore Poems : P. 70) అని భారతదేశం యెడలగల భక్తియుతను వ్యక్తీకరిం-చారు. మరియు, " Make us strong that our worship may flower in love and bear fruit in wrote" (Tagore Poems : P. 72) వంటి పంక్తులలో జాతీయోద్యమ కృషికి సంబంధించిన భావాలు గోచరిస్తాయి.

జాషువా కూడా మాతృభూమి వైభవాన్ని తన ఖండ కావ్యాలలో ప్రశంసించి, భారతావనిలోని నదీ, నదాలను, పర్వత శ్రేణులను తన పద్యాల లో స్ఫురించటం జరిగింది. ఖండకావ్యం రెండవ భాగం లో " స్వాభావికంగా భారత భూమిని అలంకరిం చిన గంగానదిని జిలకంబులాడు చెలికత్తె అని, ప్రపంచ ప్రసిద్ధిగన్న హిమాలయోన్నతిని 'తలయెత్తి గుండె మల్లెల దండ , అని పాదపద్మంగా అమరిన

సింహళ దీవిని, ప్రాంత బంగారు సొమ్ముల పెట్టి పొం దూ మహాసముద్రాన్ని, 'నిగ్గుటద్దమని' నైసర్గిక శోభను వర్ణించాడు" (సుందర రావు 1986 : 89) స్మరిం చారు. జాతీయోద్యమ కృషికి సంబంధించిన రచనలు చేయుటలో రవీంద్రుని వలె భారతి కూడా ఉత్సా హం చూపాడు. అయితే తెలుగులో జాతీయోద్యమ కవిత్వం వెల్లివిరియటానికి దేశంలోని ఉద్యమాలతో పాటు రవీంద్రుని జాతీయగేయాలు కూడా కొంతవరకు ఉప కరించాయని చెప్పవచ్చు.

1907 వ సం॥లో ప్రభుత్వం లాలా లజపతి రాయ్‌ను బంధించి బర్మాలో నిర్బంధించినప్పు డూ, అందుకు నిరసనగా బెంగాల్ మొదలైన ప్రధాన నగరాలలో విద్యార్థులు చేసిన సమ్మెలు, హర్తాళ్‌లు మొ దలైన ఆందోళన కార్యక్రమాలు ఠాగూర్‌లో జాతీయో ద్యమం ఎడలగల అభిమానాన్ని తీవ్రతరం చేసింది.

అదేవిధంగా 1915లో గోపాల్ కృష్ణ గోఖలే మరణ వార్త కూడా ఠాగూర్ లోని జాతీయ స్ఫూర్తికి దోహదం చేసింది. ఈ సమయంలోనే అనేక జాతీయోద్యమ గేయాలు రాయటం జరిగింది.

1907లో లాలాలజపతి రాయ్‌ని బర్మాలో నిర్బంధించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా విద్యార్థులు సమ్మెలు చేసారు. ఈ సంఘటనే ఆంధ్రలో జాతీయోద్యమానికి పురికొల్పినట్లయింది. అయితే అప్పటికి జాషువా వయస్సులో చిన్నవాడు కావటం వలన అంతగా ప్రేరితుడు కాలేదు. చిలకమర్తి, రాయప్రోలు, మంగిపూడి వెంకట శర్మ మొదలైన వారు జాతీయ కవితా గానం చేశారు. 1915లో గోఖలే నిర్యాణ వార్త తెలియగానే రాయప్రోలులో జాతీయ కవిత్వం పెల్లుబికింది. అదేవిధంగా మొట్టమొదట ఆంగ్ల ప్రభుత్వాన్ని విమర్శించిన జాతీయకవి చిల

కవర్తి యారే, తర్వాత వీరి మార్గంలోనే నడిచిన జాషువా మహాకవి జాతీయతాగానం చేశాడు.

రవీంద్రుడు ఆరోజులలో రాష్ట్రాభిమానమును ప్రబోధిస్తూ బంకించంద్రునివలె ఎక్కువగా జాతీయతను తన కావ్యాలలో, గేయాలలో చాటేవాడు. అందుకే ఆనాడు జాతి ఉద్యమాలవంటి తీవ్ర వత్తిడికి రవీంద్రుని కవితాగానం ఎంతో ఉపకరించినది.

అయితే తెలుగుదేశంలో జాషువాతో పాటు రాయప్రోలు, విశ్వనాథ, కొడాలి, తుమ్మల మొదలైన వారు కూడా భారత జాతీయతను ప్రబోధించే రచనలు చేస్తూనే, ఎక్కువగా తమ రచనలలో ఆంధ్రాభిమానాన్ని చాటారని చెప్పవచ్చు.

బ్రిటిషు వారు భారతీయులపై పెత్తనం చెలాయించటం, భారతీయులను బానిసలుగా చూడటం మొదలైన సంఘటనలు ఠాగూర్‌లో ఆలోచనలను రేకెత్తించాయి. మొదటి ప్రపంచ యుద్ధానంతరం భారతదేశంలో సంభవించిన ప్లేగు వ్యాధిని నివారించేందుకు బ్రిటిషువారు చూపిన అశ్రద్ధకి ఠాగూర్ ఆవేదన చెందాడు. గాంధీజీ మొదలైన దేశనాయకులతో పాటు రవీంద్రుడు అనేక సభలు, సమావేశాల్లో పాల్గొనటం జరిగింది. 1917లో కలకత్తా సమావేశ సందర్భంలో 'India's Prayer' అనే గేయాన్ని పఠించాడు. 1919లో జరిగిన జలియన్ వాలా బాగ్ దురంతం ఠాగూర్ మనస్సును కలవరపరచింది. ఆ సంఘటనకు ప్రతిస్పందిస్తూ రవీంద్రుడు తన 'సర్' బిరుదాన్ని త్యజించాడు. " మానవ మాత్రులెవ్వారికి తగని దారుణ పరాభవానికి నా సాటి భారతీయులు గురి అవుతూ ఉన్నప్పుడు, మీరు ప్రసాదించిన గౌర

తలాంఛనాలు మా కళంకాన్ని మరింత స్పష్టంగా చాటి చెపుతున్నా" (రవీంద్ర శత వార్షిక సంచిక : పు. 184) యని వైస్రాయికి వ్రాసిన లేఖలో ఠాగూర్ పేర్కొన్నాడు.

జాషువా బ్రిటిష్ వారిపై ధ్వజ మెత్తె నాటికి జలియన్ వాలబాగ్ దురంతం జరిగిపో యింది. అయితే బ్రిటిష్ వారికి బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో భారతీయులందరు ఐకమత్యంతో ఉండాలని ఎలుగెత్తి చాటాడు. భారతీయుల వీరత్వాన్ని, ఘనత ను తన గబ్బిలంలో

"బహుదేశ మత మహా పరిషత్తు తలయూచ
పతికి వచ్చినది మా భరత సుతుడు
కండబొట్టున వైదు ఖండాల నోడించి
కొలువులందినది మా కోమటన్న
సీమలో నాచార్య సింహపీఠిక మీద
నిలిచి వచ్చినది మా తెలుగువాడు

విశ్వసన్మానము వెలయ నోబెలు కీర్తి
రంగమెక్కినది మా వంగ సుకవి
చెట్టు చేమల సుఖ దుఃఖ జీవితములు
నిజము తెల్పినవాడు మా నేలవాడు"

(గబ్బిలం : పు. 38) అని స్వాతంత్ర్యం కోసం పోరాడుచున్న మహనీయులైన మహాత్మా గాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణన్, రవీంద్రనాథ్ ఠాగూర్, జగదీశ్ చంద్రబోస్ వంటి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాయకులను ప్రశంసించాడు.

స్వరాజ్య సిద్ధికి ఠాగూర్ భారతీయులను సమర్థులుగా చేయటానికి ఈ విధంగా తన అభిప్రాయాన్ని Towards universal Man అనే Book లో "The responsibility for Swaraj is accepted fully and not as a matter of homespun yarn alone ' Health, recreation, the activities of the

body and mind thrown together into one Combination, they make the Picture Complete we must have before us, in many Parts of the Country examples of different types of revived life the Spread of Cooperative Self determination in Concrete form, with its resultant inword experience of glory and Pride, would be a Solid foundation for Swaraj. Its absence, within and without, is the root cause of all our demands, denails of food and health swaraj Could become a reality inspite of this Poverty of Spirit is absurd" (Towards Universal man : P. 274) అని పేర్కొంటారు.

ఠాగూర్ వలె [illegible] కూడా 'స్వరాజ్యం నా జన్మహక్కు' అన్న తిలక్ మాటను ఆదర్శం గా తీసుకొని స్వరాజ్య సాధనను ప్రోత్సహిస్తూ అనేక

రచనలు గావించాడు. నేతాజీ, బాపూజీ అని ఖండిక
లలో భారతీయులందరూ కుల మత భేదాలను విస్మరించి
ఒకే తల్లి బిడ్డలవలె మెలిగినపుడే స్వరాజ్య సిద్ధి కలుగు
తుందని ఉద్బోధిస్తూ

"ఒక తల్లి పిల్లలై యొక మహోన్నత జాతికి
చెందిన భారతాం
బిక ప్రసవించు సంపదలు వెల్లువలన్నెల జెం
దుచుండ : ను
ప్పుకు గాలిగాని వర్ణముల పోరవుల కాయువ్వ
బోయు శాంతియం
తికులకు దాపు లేదు సమతా క్రమబద్ధ స్వరాజ్య
సంస్థలో"

అని స్వరాజ్య యాత్రకు కలిసి
కట్టుగా కదలవలెనని ప్రజలలో సమైక్యత ప్రాధాన్యాన్ని
నొక్కి చెప్పాడు.

రవీంద్రుడు జాతీయోద్యమ కాలంలో గాంధీజీతో భారతీయుల స్థితిగతుల గూర్చి పలుమార్లు చర్చించటం జరిగింది. 1915 లో దక్షిణాఫ్రికా నుండి గాంధీజీ రాగానే రవీంద్రుడు ఆయనను కలిశాడు. అప్పటి నుండి తరచుగా అనేక సందర్భాలలో ఇరువురు కలవటం జరిగింది. జాతీయోద్యమంలో గాంధీజీ పాత్రను ప్రశంసిస్తూ రవీంద్రుడు మహాత్ముడని పేరు గాంధీజీకి సార్థకమైనదని కొనియాడాడు. ఈ సందర్భంలో రవీంద్రుని మాటలను ముఖర్జీ ఇట్లా ఉటంకిస్తున్నారు: "He (Gandhi) stopped at the thresholds of the huts of the thousands of the dispossessed, dressed like one of their own. He spoke to them in their own language; here was living truth at last, not quotations from books. For this reason the 'Mahatma', the name given to him by the people of India is his real name. (Mukerjee 1961 : 138)

భావియా కూడా గాంధీ మహాత్ము-
ని అనేక సందర్భాలలో ప్రశంసించటం జరిగింది. భారత
దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు గాంధీ మహాత్ముడు
పాటుబడిన విధానాన్ని, ఆయన త్యాగమయ జీవనా-
న్ని గూర్చి 'బాపూజీ' కావ్యంగా రచించాడు. ఈ కావ్యం
లో

"ఎవడే యర్ధ దిగంబరేశ్వరుడు మాయుర్ద్యం బ్రవేశించునం
చిత మానంబుగ చర్ఖిలాడగ బరంగెహా సౌధమున్
ద్రాకౌ : హైపం
దిత జాతీయత తను, మేల్పలక నాట్యం బాడ(శ్ర
జార్జి భూ
ధిపు సింటను ఫలహారముల్ సలుపు తానన్ గాంధి
నర్పించె దేవన్"

(బాపూజీ : పు. 83) అని బాపూజీ వస్త్రధార
ణని, భారతీయుల వేషభాషల్ని ప్రశంసించాడు. ఇలాం
టి నాయకుడ్ని కన్న భరతమాత మాతృ హృదయం

ధన్యమైనదని కొనియాడాడు. అయితే రవీంద్రుని వలె జాషువా గాంధీజీని ఎక్కువగా కలవకపోయినప్పటికి ఇరువురి మధ్యన పరస్పర సంబంధాలు తక్కువైనప్పటికి మహాత్ముని అనుచరునిగా అనేక సందర్భాలలో ఆయన త్యాగాలను కొనియాడటం జరిగింది.

సహాయ నిరాకరణోద్యమ సమయం లో గాంధీజీ రవీంద్రుని శాంతినికేతన్ లో పలుమార్లు కలవటం జరిగింది. తాను చేపట్టిన ఉద్యమానికి రవీంద్రుని మద్దతు పొందటం జరిగింది. గాంధీజీ యరవాడ జైలులో ఉన్నప్పుడు కూడ రవీంద్రునికి లేఖలు వ్రాస్తుండేవాడు. గాంధీజీ ఆశయాలన్నిటికి ఆంగ్లప్రభుత్వం ఒప్పుకున్న తరుణంలో గాంధీజీ నిరాహార దీక్ష విరమించే ముందు తన ప్రార్థనా గీతం ద్వారా గాంధీని రవీంద్రుడు ప్రశంసించాడు.

“హృదయం ఎండి బీటలు వారినప్పుడు

నీ దయావృష్టిలో ముంచేయి ప్రభూ!
జీవితం రసహీన మైనప్పుడు
సంగీత సంరంభంతో సమీపించు!" (రవీంద్ర

శతవార్షిక సంచిక. పు: 185, 186) అని ప్రార్థించాడు. 1921లోనే ఠాగూర్ విశ్వభారతిని స్థాపించాడు. తరువాత శ్రీనికేతన్‌ను స్థాపించటంతో గాంధీజీతో ఠాగూరికి ఎక్కువ సన్నిహితం ఏర్పడింది.

జాషువా కూడా మహాత్ముని ఉద్యమాలన్నిటికి ప్రభావితుడై 'హిందూదయ' అనే ఖండికలో యెర్రవాడ జైలులో నిరాహార దీక్ష చేస్తున్న మహాత్ముని త్యాగాన్ని కొనియాడాడు. మహాత్ముని ద్వారానే స్వాతంత్ర్య సిద్ధి కలుగుతుందని ఆకాంక్ష వ్యక్తం చేశాడు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీజీ నాయకత్వాన్ని సమర్థిస్తూ.

"జయ జయ నాదముల్ దశదిశాంతట మ్రోయగ మాచరింపఁగ
శ్రేయముగ సర్వ భారత భుజాంబల సంపద సంతరించె, భూ
దయుతులతో నెదుర్కొను సుధా చరితుం గుజరాతు సెట్టి; తా
తియగని హైందవంబు ముదితంబుగ పొంగె మహోదయము

(దుమ్మై)"

(బాపూజీ : పు. 92) అని పేర్కొంటాడు. రవీంద్రునివలె జాషువా స్వాతంత్ర్యోద్యమంలో అంత చురుకుగా పాల్గొనక పోయినప్పటికి తన కవిత్వం ద్వారా ప్రజలను ఉత్తేజ పరిచాడు. తన దేశ భక్తికి నిదర్శనంగా జాషువా యుద్ధ ప్రచారకుడుగా నియమింపబడినాడు.

బ్రిటీషు వారు భారత దేశాన్ని, భారత సంపదను ఏ విధంగా దోచుకు తిన్నారో ఠాగూర్ తన చివరి రచనల ద్వారా తెలియ పరిచాడు. Eleanor అనే బ్రిటీష్ మహిళ బ్రిటీష్ వారి పరిపాలనకు భారతీయులు ఏ విధంగా ఋణపడి వుంటారని ఠాగూర్‌ని ప్రశ్నించినప్పుడు ఠాగూర్ తన ఆవేదనను క్రింది విధంగా

వ్యక్తం చేశారని కృష్ణ కృపాలనీ తెలిపారు.

"What have the British who have held tight the pursestrings of our nation for more than two centuries and exploited its resources done for our poor people? I look round and see famished bodies crying for bread. I have seen women in villages dig up mud for a few drops of drinking water, for wells are even more scarce in Indian villages than schools. I have seen our people perish of hunger not even a cart load of rice brought to their door from a neighbouring district" (Mukerjee 1961:143)

భారతీయుల స్వాతంత్ర్యాన్ని ఎంతగానో కాంక్షించిన గురుదేవుడు స్వాతంత్ర్యానికి పూర్వమే 1941లో మరణించాడు. గురుదేవుని మరణం భారతీయుల గుండెల్లో తీరని దుఃఖాన్ని మిగిల్చింది.

అయితే స్వాతంత్ర్యం వచ్చేనాటికి జాషువా జీవించే ఉన్నారు. పరతంత్ర పాలన పోయి 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం లభించిం దని -

"అపరంజి వరిసి మా కన్నంబు మినిపించు
తల్లి భారతి నేడు దక్కె మాకు
పదియు రెండగు పుణ్యనదులు నదంబులు
చిరకాలమునకు చేజిక్కె మాకు
అమర సన్నుతమైన హస్తినాపుర రత్న
పీఠంబు తిరుగ ప్రాప్తించె మాకు
తలవంచి పగర కత్తులకు జోహారించు
దీన భావము నెమ్మదించె మాకు
అనను భూత ఆసానంద జనితమైన
చేతన జ్యోతి దిక్కుల చెంగలించి
గోచరంబయ్యె మా నేత్ర గోళములకు
అచ్ఛముగ భారతీయుడ నయితి నేడు"

( ఖండ కావ్యం : నా. భా. పృ. 16) అని ఆ సందర్భంలో స్వాతంత్ర్య గానం గావించాడు మహాకవి భారతి.

ఈ విధంగా ఠాగూర్, భారతియారిరువురు భారత స్వాతంత్ర్యంలో తమ కవితా కరవాలాలను ఝుళిపిస్తూ పోరాడారు. అందుకే భారతీయుల గుండెలలో వారి ఆలోచనలు, ఆశయాలు శాశ్వతంగా నిలచేలా బీజాలు నాటారు. దాదాపు రెండు శతాబ్దాలకు పైగా భరతమాతను కృంగదీసిన బ్రిటిష్ సామ్రాజ్య వాదుల్ని తరిమి కొట్టే పవిత్ర కార్యక్రమంలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.

# టాగూర్ జాషువాల రచనలలో
# ప్రతిబింభించే  మానవత విలువలు

మానవునిలోని మంచి లక్షణాలే దేశ శ్రేయస్సుకి సమాజ శ్రేయస్సుకి దోహదకారకమౌతాయి. తనతోటి మానవ సంతతిని ప్రేమించాలనే భావం ఎప్పుడైతే మానవ మేధలో కల్గుతుందో అప్పుడే ఈ సృష్టిలోని ఇతర జీవరాసుల్ని గూడ ప్రేమించాలనే భావన ఏర్పడుతుంది. ఆ భావనే మానవునిలో దాగి వున్న విలువలను వ్యక్తీకరింప జేస్తుంది. మానవుడు వ్యక్తీకరించే ఆ విలువల వల్లే సమాజంలో అతనికి గౌరవం, హోదా మొదలైనటువంటి ఉన్నత స్థానాలను సంపాదించి పెడతాయి. అటువంటి వ్యక్తులే చరిత్రలో చిరస్థాయిగా నిలువగలరు.

బుద్ధుడు, క్రీస్తు, వివేకనందుడు, శంకరాచార్యుడు మొదలైన ఆధ్యాత్మిక తత్వవేత్తలూ, సోక్రటీస్, రూసో, అరిస్టాటిల్ మొదలైన రాజనీతి సామాజిక తత్వవేత్తలు ఆనాటి నుండి నేటి వరకు వారి ఉన్నతమైన విలువలు సమాజాభివృద్ధికి ఎంతగానో తోడ్పడినాయి.

శ్రీ అరవిందులు తన సమగ్ర తత్వశాస్త్రంలో మానవ విలువలు మానవుని పరిపూర్ణ వికాసాన్ని అభివృద్ధిపరచటానికీ, మానవుని వ్యక్తిత్వాన్ని వ్యాప్తి చేయటానికి ఉపయోగపడతాయని విశ్వసించాడు.

మానవ తత్వ శాస్త్రాల వలనే ఇతర ఆధ్యాత్మిక తత్వశాస్త్రాలు గానీ మానవునిలో దాగివున్న ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని, నైజాన్ని వ్యక్తీకరింప జేస్తాయిగాని, తప్పుడు మార్గాన్ని అనుసరించనివ్వవు.

నేటి ఆధునిక కాలంలో కూడా సాహిత్యం అనేది మానవునిలో పరిపూర్ణతనీ, ఆశయసిద్ధినీ అభివృద్ధి అనే మూడు భూమికలను ప్రధానంగా ఆశ్రయిస్తుందని చెప్పవచ్చు. మానవ విలువలు నేటిలో అతి ముఖ్యమైన విలువలుగా వర్ణించబడినాయని చెప్పవచ్చు. కాబట్టి మానవుడే అన్నింటికీ గీటురాయని మానవుడు తన తనాభివృద్ధి చెందాలనే విషయాలను ఈ ఆధునిక కాలంలోని అనేక సాహిత్య సాంఘిక గ్రంథాలు బోధిస్తున్నాయి.

మానవతా విలువలు వ్యక్తిగతం గాను, కవితాపరంగాను సమవ్యక్తీకరణ కల్గిన వారు ఠాగూర్ - జాషువాలు. ఒకరు ఎక్కడో వంగ దేశంలో పుట్టి పెరిగిన వారు. మరి యొకరు తెలుగు దేశంలో పుట్టి పెరిగిన వారు. ఐనప్పటికీ ఇద్దరి చేత ఒకే రకమైన అభివ్యక్తి, కవితా వస్తువు గల్గిన రచనలు సృజింపబడటం చాలా గొప్ప విషయం. అందుకే ఇరువురు మానవతా మూర్తులుగా ప్రజలకు సన్నిహితులై భారతమాత ముద్దుబిడ్డలుగా వెలుగొందినారు.

విశ్వప్రేమకు మానవుడే కేంద్రమన్నది ఠాగూర్ సిద్ధాంతం. అందుకే మానవతను ప్రేమించి గౌరవించి ఆదరించినాడు రవీంద్రనాథ్ ఠాగూర్. The religion of man అనే గ్రంథంలో "For the sake of this love heaven longs to become Earth and Gods to become

men" (The Religion of Man : P. 69)' అని పేర్కొన్నాడు. ప్రకృతి, సమాజం, మానవ సంబంధాలు ప్రధానాంశాలుగా కవితాలతలను విశ్వాంతరాలకు ప్రాకించిన మానవతావాది రవీంద్రుడు. అలాగే జాషువా కూడా 'క్రీస్తుచరిత్ర' అనే ఖండకావ్యంలో "ప్రేమ తత్వంబు రూపించి విశ్వమ్ములను కౌగలించిన నిన్ను నే కౌగలింతునని" (ఖండకావ్యం : మొ. భా. పు. 74) భక్తి పారవశ్యంతో ఆ మానవ మూర్తిని హత్తుకుంటాడు. కాబట్టి "మరణం లేని మానవత్వాన్ని కావ్యం చేసి కవితా వీణపై నేను మ్రోయించిన వ్యథా తంత్రులే ఖండకావ్యాలు" (అరుణ కుమారి 1985:224) అని తన కవితా తత్వానికి మానవతే ఆధారం అని పేర్కొంటాడు జాషువా. రవీంద్రుని వలె విశ్వమానవ శ్రేయస్సును, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కాంక్షించిన మానవతావాదిగా జాషువా గారిని కూడా చెప్పుకొనవచ్చు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్

'గోరా' అనే నవలలోను 'అచలాయతన్' అనే కృతి లోను భిన్న తత్వాలు గల్గిన వ్యక్తుల్లో దాగి ఉన్న అంటరానితనాన్ని, అనర్థదాయకాలైన ఆచారాల్ని, హైందవ సంఘం యొక్క మూఢాచారాన్ని నిశితంగా విమర్శించాడు. సామరస్యంతో మానవులు జీవించవలెననే సందేశాన్ని కూడ 'గోరా' నవల ద్వారా మనకందించాడు.

అలాగే జాషువాగారి 'గబ్బిలం' కూడ చాతుర్వర్ణ్య వ్యవస్థను కఠినంగా తిరస్కరించింది. అందుకే హేమలతా లవణం గారు "అత్యంత ప్రత్యాగ్రవేదనతో 'అస్పృశ్యత' అనే సాంఘిక దురాచారానికి, అమానుషత్వానికి నిరసనగా, సర్వ మానవ సమానత్వానికి ప్రకటనగా అవతరించిన కావ్యం గబ్బిలం" (కు కటేశ్వరరావు 1972. ) అని అన్నారు. హిందూ మతంలోని

వర్ణవ్యవస్థ. విగ్రహారాధన, అంటరానితనం మొద
లైన సంప్రదాయాలను నిశితంగా ఖండిస్తూ హరావము
డని ఖండికలో

"ముసలివాడైన బ్రహ్మకు పుట్టినారు
నలుగురు కుమారులనుట వింటిమే గాని
పసరమున కన్న హీనుడై భ్రష్టుడైన
అయిదవ కులస్థు డెవ్వరయ్యా! సవిత్రి"

(ఖండకావ్యం: రెం. భా. పు. 15) అని ప్రశ్నించి
ఐదవ కులం అంటరానిది కావటమేమిటని భారతీ
యులు ఎందుకు దీనికి ఆశ్రయమిస్తున్నారని కుల
మత వ్యవస్థని నిశితంగా విమర్శించారు.

"తలిదండ్రి లేని బిడ్డల బెంచి కన్నారు
దానంబుచేయు నేత్రములు నావి
జంతుకోటికి గల్గు స్వామి భక్తిని మెచ్చు
తృప్తి నొందెడు నవ్యదృష్టి నాది
సకల కార్మిక సమాజముల జీవితకథా

సకము లాలించు కర్మములు నావి
కఠిన చిత్తుల దురాగతములు ఖండించి
కనికర మొలికించు కలము నాది" (

(ఖండకావ్యం: ఐ. భా. పు. 2)) అని తన మానవతా దృక్పథాన్ని తెలియ పర్చారు జాషువా మహాకవి. అంటరానితనాన్ని నిరసిస్తూ, మానవతా ధర్మాన్ని చాటే సాంఘిక వ్యవస్థ నెలకొనాలని ఆశించారు.

"విశ్వ సన్మానంబు వెలయు నోబెలుకీర్తి
రంగమెక్కెనది మావంగ సుకవి"

(గబ్బిలం: రెం. భా. పు. 38) అని కీర్తించటం జరిగింది.

రవీంద్రుని గీతాంజలి (1913) ద్వారా రవీంద్రుడు నోబెలు బహుమతి పొందారు. ఈ సమయంలోనే భారతదేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు మన నాయకులతో పాటు రవీంద్రుడు కూడా పోరాడు

తున్నాడు. 1900 నుండి 1907 వరకు రవీంద్రుడు స్వదేశ ఉద్యమంలో పాల్గొని దేశభక్తి ప్రేరణతో అనేక గేయాలు, నాటికలు రచించాడు.

జాషువా మహాకవి కూడ తన ఖండ కావ్యంలో

"సింధు గంగానదీ జలక్షీరమెపుడుఁ
గురిసి బిడ్డలఁ బోషించుకొనుచున్న
పచ్చి బాలెంతరాలు మా భరతమాత
మాతలకు మాత, సకల సంపత్సమేత"

(ఖండ కావ్యం : మొ. భా. పు.9) అని తన దేశభక్తిని వెల్లడించుకున్నాడు. ఠాగూర్ వలె జాషువా ఉద్యమాల్లో అంతగా పాల్గొనక పోయినప్పటికీ ఆనాడు జరిగిన భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో మన నాయకులను వారి త్యాగాలను కీర్తిస్తూ అనేక గేయాలు, ఖండికలు రాశారు.

ఆనాడు సమాజంలో పాతుకుపోయి
న స్త్రీల సమస్యలను కూడా ఇరువురు కవులు తమ
తమ కవితా కరవాలాలతో ఖండించటం జరిగింది.
రవీంద్రుని 'శరదోత్సవ్', 'అచలాయతన్', 'ఫాల్గుని'
మొదలైన నాటకాల ద్వారా స్త్రీల సమస్యలను చూ
పుతూ స్త్రీ పాత్రలను ప్రాధాన్యంగల పాత్రలుగా
తీర్చిదిద్దాడు. ఇంకా స్త్రీ కౌశల్యాన్ని, స్త్రీ మాతృ
ప్రేమతత్వాన్ని, 'గోరా' నవలలోని ఆనందమయిగా
రూపొందించాడు. ఆమెను మానవతా స్వరూపి
ణి అయిన మాతృమూర్తిగా తీర్చిదిద్దాడు. రవీంద్రుడు
'పరిత్యక్త' (Deserted) ద్వారా ఆనాడు సమాజంలో
బాల్య వివాహాలు ఎలాంటి అనర్థాలకు దారి తీస్తా
యో తెలియపర్చాడు. 1916లో 'ఇంటా బయటా'
( అనే నవల స్త్రీ స్వాతంత్ర్య సమస్యని
ఆధారం చేసుకొని రాయటం జరిగింది. వితంతు
వివాహాలను, స్త్రీ విద్యను తన కవితల ద్వారా

ప్రోత్సహించాడు రవీంద్రుడు.

రవీంద్రుని వలె వితంతు వివాహాల్ని స్త్రీవిద్యను ప్రోత్సహించి స్త్రీ పురుష సమానత్వాన్ని సమర్థించినాడు మహాకవి జాషువా.

అందుకే ఇద్దరూ సాంఘిక స్పృహ కల్గిన కవులు కాబట్టే వినుకొండ నుండి విశ్వావని వరకు జాషువా, వంగదేశం నుండి విశ్వకవి దాకా రవీంద్రుడు అంచెలంచెలుగా ఎదిగినారు. వారు ఖండించినటువంటి సాంఘిక జాడ్యం, వారు చేసినటువంటి దేశసేవ, వారి ధైర్య సాహసాలకు, మానవతా వాదానికి నిదర్శనాలు. అందుకే వారు నవ సమాజ నిర్మాతలుగా ఇప్పటికీ ఎప్పటికీ దేదీప్యమానంగా వెలుగొందుతూనే ఉంటారనటం అతిశయోక్తి కాదు.

# ప్రకృతి పట్ల టాగూర్ - జాషువాల స్పందన

'ప్రకృతి' అనే పదాన్ని 'గురుబాల ప్రబోధిక' "ప్రారంభః క్రియతే అనయేతి ప్రకృతిః" (గురుబాల ప్రబోధిక : 1953. పు.109) అంటే ప్రకృతి చేత జగత్ ప్రారంభం చేయబడుచున్నదన్న మాట. కాబట్టి ఈ సృష్టి ప్రకృతి అయినప్పుడు ఈ విశ్వం అంతయు ప్రకృతి అని పేర్కొనవచ్చు. కాబట్టి మానవ జీవన విధానంలో 'ప్రకృతి' ప్రధానమైనది. ప్రకృతిలోని ఋతుక్రమాన్ని అనుసరించే మానవ జీవన వికాసం అభివృద్ధి చెందుతుంది. ఎలాగంటే మానవుడు ఒక ప్రత్యేకమైన ఋతువులోని పంటలు పండిస్తాడు. దీన్ని ప్రకృతి ధర్మం అనవచ్చు. అదేవిధంగా ఈ ప్రకృతిలో మానవుడు ఎన్నో విఘాతాలు ఎదుర్కొంటూ ముందడుగు వేస్తున్నాడు. ఏదో ఒక సమయంలో ప్రకృతి విజృంభించి మానవులకు తన ప్రతాపాన్ని చూపిస్తుంది. అయినప్పటికీ, ప్రకృతి వైపరీత్యానికి మానవులు అల్లాడిపోయినా, ఏదో విధంగా తిరిగి తమ మను

గడను నిలుపుకుని తమ జీవన విధానాన్ని పెంపొందించుకుంటూ సాగిపోతున్నారు.

అందుకే ప్రకృతి భగవత్ స్వరూపంగా భావించి పూజించటం మానవుల సహజ నైజంగా మనం చెప్పుకొనవచ్చు. మానవులతో పాటు ఈ ప్రకృతిలో జీవిస్తున్న పశు పక్ష్యాదులకు అవి చేస్తున్న దేమిటో వాటికి తెలుసో లేదో మనం చెప్పలేం గాని, మానవులకు మాత్రం తాము చేస్తున్నది ధర్మమో, అధర్మమో నిర్ణయించుకునే శక్తి జ్ఞానం ఉంది.

కాబట్టి మానవ జాతి 'ప్రకృతి' ని సౌందర్య స్వరూపంగా దర్శించి, దానిలోనే భగవత్ స్వరూపాన్ని చూడగలుగుతున్నారు. వేదకాలం నుండి భారతీయులు ప్రకృతి పూజారులుగా పేరు గడించారు.

శంకరాచార్యులు ప్రకృతిని మాతృమూర్తిగా కొలవటం జరిగింది. అలాగే కాళిదాసు ప్రకృతిలో సౌందర్య వర్ణనమొనర్చి రసనిరూపణ యొనర్చినాడు.

ఇదే మార్గంలో పయనించి ప్రకృతిలో జగత్ స్వరూపాన్ని గాంచి తనకంటూ ఒక ప్రత్యేకమైన 'ప్రకృతి' (అనే మూర్తి) తత్వాన్ని ఏర్పరచుకొని, అందు దైవాన్ని గాంచినవాడు రవీంద్రుడు.

తనకు తానుగా ప్రకృతి పట్ల ప్రతిస్పందించి, కేవలం సౌందర్యవర్ణనలనే కాక తను జీవించటానికి అనువుగా ప్రకృతిని మలచుకొన్నాడు జాషువా.

రవిని బట్టి ఠాగూర్ - జాషువాలు

ప్రకృతి వల్ల స్పందించిన తీరుతెన్నులు పరిశీలిం చినట్లైతే సామ్యాలు కన్నా భేదాలే ఎక్కువగా ఉంటాయని తెలుస్తుంది.

రవీంద్రుని కవిత్వానికి ప్రాణ భూతమైనది ప్రకృతి వర్ణన అని చెప్పవచ్చు. ప్రకృతి వర్ణనలో కాళిదాసు తర్వాత చెప్పుకోదగిన వారు రవీంద్రుడేనని చెప్పవచ్చును. అందుకే ఊర్వశిలో

" మాతవు కావు, కన్యవు కావు, వధువువు కావు,
సుందరివి రూపసివి
ఓ నందన వాసినీ ఊర్వశీ" (బెజవాడ. గోపాల్ రెడ్డి. 1953. పు:41) అని ముగ్ధమై ప్రకృతిని మూర్తిరూపాన వర్ణించటమే రవీంద్రుని పద్ధతి.

జాషువా కూడా ప్రకృతిని సౌందర్య వంతంగా తీర్చిదిద్దిన సందర్భాలు ఉన్నాయి. ఆయన

కవిత్వంలో వ్యక్తిత్వం ధరించిన కావ్య శిల్ప సుందరి ప్రకృతి ఫిరదౌసి తన 'షానమా' కావ్యాన్ని సృష్టించిన తీరు కృషిని వివరిస్తూ చేసిన ప్రకృతి వర్ణన అపూర్వమైనది.

"ముగ్ధమోహన సౌందర్య పూర్ణమైన
ప్రకృతి రమతోడ స్నేహ భావమున మెలగి
ముప్పదేడులు సర్వాంగ పుష్టి మెరయ
గబ్బము రచించె ఫిరదౌసి కవి వరుండు"

(ఫిరదౌసి: పు. 11) అని జాషువా ప్రకృతిని ముగ్ధమోహన సౌందర్యరమగా ప్రకృతి యొక్క సత్తును తెలిపారు.

ప్రకృతితో సంబంధం కవీంద్రునికి పుట్టుకతోనే అబ్బినది. ప్రకృతితో గల అనుబంధాన్ని వర్ణిస్తూ

"The joy ran from all the world to build my body. The light of the skies kissed and kissed till she awoke.

Flowers of hurrying summers sighed in her breath and voices of winds and water sang in her movements.

The passion of the tide of colours in clouds and in forests flowed into her life and the music of all things caressed her limbs into shape.

She is my bride - she has lighted her lamp in my house" ( Tagore : P. 99 ) అని వర్ణిస్తాడు టాగూర్.

జింషుయా కూడా ప్రకృతి పట్ల తన కున్న ఆకాంక్షను తెలియజేస్తూ 'ఏ గిజిగాడి లోనో, ఏ నెమలి నెలతలోనో, ఏ చంద్రభానుని లోనో ఏ అంశాన్ని, ఏ పద్యాన్ని పరిశీలించినా జింషుయాకి ప్రకృతి పట్ల ఉన్న ఆకాంక్ష కనిపిస్తుంది.

" తెలుగుం బంగరు రంగులం గులుకు పేర్మిన్నార్ద్ర
ప్రాసత్తి సా
మ్నాలు కలిగించిన తమ్మికొమ్మలకు, నీవున్న సత్తిరత్నము
మొలకముల్ దగిలించి రేఁ బవలు హాయిం దూఁగఁగాడ్పు?
ల్గులు మీ కూడిక మాచరింప, నిజేగాఁడా నీకు దిక్కు
యునా! "

(ఖండకావ్యం. మొ.భా. పు: 2) అని అంటారు జాషువా.

ఒకానొక సందర్భంలో రవీంద్రుడు భగవంతుడ్ని ప్రకృతి లోని భాగమైన సముద్రంతో పోల్చి చెప్పటం జరుగుతుంది.

"Thou ocean of things, they say, in thy dark depths there are pearls and gems without end.

Many a diver learned in the sea seeking for them.

But I care not to join in their search. The light that flashed on your surface, the mystery that leaves on your bosom the music that maddens your waves and the dance that trips on your foam are enough for me" (Tagore : P. 25) అని ప్రకృతిని తన దైవంగా మలచుకొని, తన సొంతం చేసుకున్నాడు ఠాగూర్.

అయితే జాషువా ప్రకృతి శక్తులపై దైవానికున్న ఆధిక్యతను వర్ణించి చెప్పటం జరిగింది.

'తప్పు క్షమియించుమని జగద్దైవమునకు
అంజలి ఘటించుచున్నట్లో యన్న యట్లు
లలిత తరగల పలుకుల తళుకు లొలయ
నదుల శాంతంబు వహియించె సబ్ధిరాజు''

(క్రీస్తు చరిత్ర: పు: 54) ఇక్కడ యేసు భగవానుని ఆజ్ఞను శిరసా వహించిన తీరు చెప్పబడింది.

అంటే ఠాగూర్ ప్రకృతే దైవం, దైవమే ప్రకృతి అని భావిస్తే జాషువా అందుకు భిన్నంగా ప్రకృతిపై దైవం యొక్క ఆధిక్యతను నిరూపించాడు అని చెప్పవచ్చు.

రవీంద్రుడు జీవించిన సమాజం వేరు, ఆయన వర్ణించిన ప్రకృతి వేరు, సామాన్యునికి అందుబాటులో ఉన్న ప్రకృతి సౌందర్యాన్ని రవీంద్రుడు వర్ణించాడు. "మొయిళ్ళ మంచుల మీద జారిపోవు వెన్నెల పర్వతముల ఒడిలో నిదురపోవు సరోవరము ప్రియాప్రియుల రాకపోకలకెదురుచూచు సంధ్యాదీపములు, పర్వత సానుభూములపై ధ్వజమెత్తిన అరణ్యములు రవీంద్రుని ఆకర్షించినంతగా మరెవరినీ ఆకర్షించలేదు" (వివిధ రచయితలు: 1987 పు.49) నిత్య జీవనంలో ఆయన పెరిగిన స్థాయికి ఆయన వర్ణించిన ప్రకృతి వర్ణన తీరుకు తేడా ఉందని చెప్పవచ్చు.

జాషువాకు ప్రకృతితో ఆత్మబంధువై తనను కాపాడినదని చెప్పవచ్చు. ఎందుకంటే ఆనాటి సామాజిక పరిస్థితులు జాషువాను ఊరునుండి వెలి వేశాయి. ఎందుకంటే "కొంగ భక్తి పోకడలను పులుముకొన్న కొందరు క్రైస్తవ మత బోధకులను నిర్భయంగా ఎదిరించినందుకు. అటు క్రైస్తవ సంఘంచేత, స్మృతి శాస్త్ర పురాణేతిహాసాలను అంటరాని వాడు చదవడమా అన్న ఈ పడింపుతో సవర్ణ హిందువులచేత వెలివేయబడినాడు" (భాస్కర చౌదరి 1979: 119) జాషువా మహాకవి ఈ సమయంలోనే జంతువులు, పిట్టలు, కొండలు, కోనలు అతనికి మిత్రులై కవితకు వస్తువులుగా మారినాయి. అందుకే జాషువాకు ప్రకృతిలోని అందం కవితా వస్తువు కాలేకపోయింది. కాబట్టి జాషువాకు, రవీంద్రునికి ప్రకృతి వర్ణనలో తేడా గోచరిస్తుంది.

ఠాగూర్ ప్రకృతిని వర్ణిస్తే అది భగ

వంతుని వర్ణిస్తే అది ప్రకృతి వర్ణన అవుతుంది. ఏవిధంగానంటే "It has fallen upon me, the service of thy singer.

In my songs I have voiced thy spring flowers, and given rhythm to thy rustling leaves.

I have sung into the hush of thy night and peace of thy morning.

The thrill of the first summer rainish as passed into my tunes, and the waving of the autumn harest.

Let not my song cease at last, my master thou breakest my heart to come into my house, but let it bust into thy welcome" (Tagore : P.112,113)

ఇందుకు భిన్నంగా ప్రకృతిలోని అన

మానవత్వం, అన్యాయం, అమానుషత్వం, జాషువా హృద యాన్ని స్పందింపజేశాయి. "మేటి జన్మంబు నాదని మిక్కిలి పడెడు, మానవుని కన్న శాంతి సంపాదనమున జంతు జాలంబు మెఱుగన్న సత్యమింత బోధపడదది పదివేల గ్రంథతతుల" (నా కథ. మొ. భా. పు: 56) అని జాషు వా శిష్యునిగా ప్రకృతి ఒక గురువుగా అతనిని శిక్షించిన విధానాన్ని తెలియపర్చటం జరిగింది.

అంటే ఇక్కడ ఠాగూర్ చెప్పిన తీరుకి, జాషువా చెప్పిన తీరుకి భావంలో గానీ, వస్తు వులో గానీ ఎంత తేడా ఉందో స్పష్టంగా తెలియుచు న్నది.

రవీంద్రుని గీతాంజలి చదువుతుం టే ప్రకృతి పరిశీలనంలో వ్రాసిన కవన మని మనకు స్ఫురిస్తుంది. మసక మబ్బులు, వర్షము, చిరుపిట్ట, చిన్న అలలు, పడవలు, పడవవాళ్ళు, దేవాలయాలు, దీపాలు,

వీణ, వేణువు, ఎగిరే పక్షులు, విరిసే పువ్వులు, అలసి సొలసిన బాటసారులు మొదలైన ప్రకృతి వర్ణనలన్నీ మనకు కన్నులకు కట్టినట్లు వర్ణించబడతాయి. అలాగే 'మానసి' లాగానే 'వసుంధర', 'బంగారు పడవ' లలో రవీంద్రుడు ప్రకృతిని లోతుగా పరిశీలించటం జరిగింది.

జాషువా తీరును పరిశీలించినట్లు యితే తన క్రీస్తు చరిత్రగాని, ఫిరదౌసిలో గాని ఇతర కావ్య ఖండికల్లో గాని ప్రకృతి ఒడిలో అడుగడుగునా నెలకొన్న మానవుల అసమానత్వాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని పట్టిపీడించే చీకటిని, సమాజంలో నెలకొన్న హింసాయావరణాన్ని సూక్ష్మ ఆయన పొందిన ఆవేదన కుల మత విద్వేష భావాలను నిరసించటానికి జాషువా ప్రకృతిని ఒక ప్రతీకగా గ్రహించి ఉన్నాడని చెప్పవచ్చు. అంతేగాని రవీంద్రుని లాగా సౌందర్యవంతమైన ప్రకృతిని జాషువా అంతగా వర్ణించలేదని చెప్పవచ్చు.

అందుకే రవీంద్రుని, ప్రకృతి వర్ణనలలో కాళిదాసుతో పోలిస్తే జాషువాను ఎవరితో పోల్చాలి. రవీంద్రునితో పోల్చలేము గదా! కాబట్టి జాషువాను జాషువాతోనే పోల్చుకోవాలి.

ఠాగూర్ జాషువా కంటే విలక్షణమైన ప్రకృతి వర్ణన గావించినప్పటికీ ఎక్కడో దుర్గమ భూములలో ఉన్న ప్రకృతిని ఆయన వర్ణించలేదు. మానవుడు నిత్యం ఆనందాన్ని అనుభవించే ప్రకృతినే ఆయన వర్ణించటం జరిగింది. నవవర్షంలో

"గురు ఘన మేఘములు తిరుగుచు తిరుగుచు
గర్జించుచున్నవి గగన గగనమున
గర్జించుచున్నవి గగనమున
పరుగిడి ఏతెంచుచున్నవి వర్షధారలు
పచ్చపైరు నారులు ఊగుచున్నవి జోరుగా
కులాయమున కంపించుచున్నది కొంతారక పోతము

మందహాసము సఫునముగ అరచూయున్నది" (బెజవాడ. గోపాలరెడ్డి. 1953. పు.47,48) విధముగా ఠాగూర్ వసంత ఋతువు కంటే వర్ష ఋతువుని తన కవితల్లో, కథల్లో ఎక్కువగా వర్ణించాడు.

జాషువా కూడా వసంత, వర్ష ఋతువులను వర్ణిస్తూ ప్రకృతి వర్ణన చేసి నప్పటికీ, అది ఠాగూర్ చేసిన వర్ణనకి పూర్తి భిన్నంగా ఉంది. జాషువా రచించిన ఖండికల్లో 'శ్మశాన వాటిక' అనే ఖండికలో హృదయావేదనా భరితమైన ప్రకృతిని స్వాభావిక సిద్ధంగా ఎలా వర్ణించాడో చూడండి.

"ఎన్ని యేండ్లు గతించి పోయినవి గాని, యీ శ్మశా
న స్థలిన్
గన్నుల్ మోడ్చిన మంద భాగ్యుడొకడైనన్ లేచిరాఁ
డక్కటా!
యెన్నాళ్ళీ చలనంబు లేని శయనం? బేతల్లులల్లాడిరో

కన్నీటంబడి క్రాఁగి పోయినవి నిక్కించిందు పాషాణముల్
(ఖండ కావ్యం. మొ. భా. పు: 26).

జాషువావలె ఠాగూర్ స్వాభావిక సిద్ధంగా, సమాజంలో ఉన్న సాంఘిక అసమానతల్ని హృదయవేదనా భరితంగా ఎక్కడా వర్ణించి ఉండలేదని చెప్పవచ్చు. ఎందుకంటే జాషువా పుట్టి పెరిగిన వాతావరణం వేరు, ఠాగూర్ పుట్టి పెరిగిన వాతావరణం వేరు. అందుకే ఇరువురు వేదనాభరితమైన ప్రకృతి వర్ణన చేసినప్పటికీ తేడా కనిపిస్తుంది. ఠాగూర్ కూడా వేదనాభరితమైన, అశ్రు నీరములతో చిత్రింపబడిన విరహ గాథల్ని కూడా వర్ణించి దర్శించాడని చెప్పవచ్చు.

"అమర వేదన నాది, వసంతా ఉండిపోయెను నీదు
మర్మర నిశ్శ్వాసముల
ఉత్తప్త యౌవన మోహము రక్త రౌద్రమున్
రంజితమాయెను

చైత్ర సంధ్యా కాశమున్" (బెజవాడ. గోపాలరెడ్డి. 1953. పు:86) అని వసంతంలో కూడా సంభోగం కంటే వేదనా భరితమైన విప్రలంభ భరితమైన వర్ణన చేయటం జరిగింది.

జాషువా ప్రకృతి పరిశీలనలో గ్రామీణ వాతావరణంలోని, పొలాలు, పంటలు, పక్షియులు పొలాలపై నడిచే ప్రయాణం, ఆ ప్రయాణంలో వారు గమనించే పిట్టల అరుపుల స్వభావాన్ని పల్లెల్లో కనిపించే నల్లతుమ్మ తెల్లతుమ్మ చెట్లను వివిధ రకాలైన పల్లెప్రకృతిని తాను పుట్టి పెరిగి తిరిగి అనుభవ పూర్వకంగా కళ్ళకు కట్టినట్లు వర్ణించటం జరిగింది. రైలులో ప్రయాణించేవారు నిదానించి ప్రకృతి వైపు దృష్టిని సారిస్తే సముద్రతీరాలపై ఎగురుతు, నీటిపై ప్రాలుతూ ఉండే సముద్రపు చిలుకను జాషువా మహాకవి ఎలా వర్ణించాడో చూడండి.

" ఎలమి సముద్రపు చిలుక

యాంకల కంఠియు( బూని తాంటిక
మ్నల భర మూపతోని జిగి
మాలిన కర్ణయు లాఁగి యూడఁ గో
మలముగ జాజి పూవులదు
మార మలంది చరించు లోఁతగా
ద్వలాలయు విచుచుమండెనగు
మోమున సాందర వీక్షణంబులన్"(

(స్వాప్నకథ. పు: 12) ఇట్లు సముద్రపు చిలుకను తనకవిత్వంలో నిత్యత్వాన్ని కల్పిస్తున్నాడు జాషువా.

ఠాగూర్ కూడా పల్లె వాతావరణాన్ని ప్రకృతి వర్ణనల్నీ వర్ణించినప్పటికీ, జాషువా తీరు వేరు, ఠాగూర్ తీరు వేరుగా కన్పిస్తుంది. అంటే కొంత సామ్యం కనిపించినప్పటికీ ఎక్కువగా భేదమే కన్పిస్తుంది. "దినమంతా గడిచిపోయింది, సాయంకాలం మాత్రం ఇంకా ఊగిసలాడుతుంది. దిగాంత మందు

సూర్యుడు అలసిపోయి కాంతి తగ్గి ఉన్నా, ఇంకా భూదేవికి వీడ్కోలు ఇవ్వడు. ఆశతో అలా చూస్తూనే ఉండిపోతాడు. ఆకాశంలో చెదురుమదురుగా ఉన్న మబ్బులలో రోజు ఇంకా చిక్కుకొనే ఉంది, పొలాలలో ఇంకా పచ్చే ఉంది, నదీనదాలలో తానికి సలాడుతూనే ఉంది, వృక్షాగ్రాలలో ఇంకా ఊగుతూనే ఉంది, తన దీర్ఘచ్ఛాయని ప్రసరిస్తూ, చెరువు గట్టు బాటు పొంద స్తబ్ధంగా నిలచి ఉంది" (సుకుమార్ సేన్ పు: 283).

జాషువా దర్శించి వర్ణించిన ప్రకృతి దృశ్యాలు వేరు, తాను నిత్య జీవితంలో పుట్టిపెరిగిన గడ్డను, తోటా, సీమను తోటా రాష్ట్రాన్ని అంతకు మించి, జాషువా చూసినది భారతావని పరంగా దర్శించి వర్ణించినది మాత్రమే.

అయితే యిందుకు భిన్నంగా ఠాగూర్ పుట్టిపెరిగిన గడ్డతో పాటు, తన రాష్ట్రాన్నే, దేశాన్నే కాకుండా ప్రపంచంలోని అనేక ఇతర దేశాలలోని ప్రకృతి అందాల్ని కూడా తిలకించి వర్ణించి అనేక కావ్యకుసుమాలు అల్లిక చేయటం జరిగింది. అయితే 'గీతాంజలి', 'మానస', 'బంగారు పడవ' మొదలైన కావ్యాలు చదువుతుంటే ప్రకృతి పరిష్వంగంలో వ్రాసిన కావ్యాలుగా మనకు స్ఫురిస్తాయి. విశేషంగా ఎన్నో దేశాలు తిరిగినప్పటికీ, ఠాగూర్ వంగ, ఒడియా మొదలైన రాష్ట్రాలలో తన సొంత పనుల నిమిత్తం తిరిగేటప్పుడు, ఆయన జరిపిన ప్రయాణమంతా నదులలో, పడవల మీద జరగడం చేత (1891-1897) ఆయనకు నదీ జీవితం, వంగ రాష్ట్రంలోని గ్రామజీవితం ఆయన మనస్సులో స్థిరస్థాయిగా నిలిచాయి. ఈ ప్రకృతిలోని అనుభూతుల్ని ముఖాముఖి తన కళ్ళ ద్వారా చూపటం

వల్లా 'బంగారు పడవ' మొదలైన కావ్యాల్లో రమ్యం
గా చిత్రించబడినాయి.

భాషయా కూడా తాను పుట్టి
పెరిగిన వాతావరణాన్ని ఎక్కువగా తన కావ్యాలలో,
ఖండ కావ్యాలలో వర్ణించటం జరిగింది. 1936లో
ప్రకృతి విలయ తాండవం చేసి బాపట్ల ప్రాంతంలో
తాకిన తుఫాను దృష్టిలో ఉంచుకొని

"చలివి తుఫాను దెబ్బలకుఁ జెంది జలాశయ
ముందుఁ బడ్డవూ
వుల ముఖసీమలందాలఁగి పోవఁగలేదు విలాసు
లక్ష్మియూ
మొలల పసిరాకు బిడ్డల ముఖేందులఁ గ్రమ్మగ
లేదహా! జల
ప్రళయనిశాటి నోటఁ దల వాల్చిన మాతృ వియోగ
మేఘము" (ఖండ

కావ్యం. రెం.భా.పు.56) అని మాతృ నేలపై తనకున్న మమకారా
న్ని చాటుకొన్నాడు మహాకవి. ఇంకా జాతీయతను
బోధిస్తూ, మన ప్రకృతి సంపదలను కీర్తిస్తూ అనేక
ఖండికలు రచించటం జరిగింది. అదేవిధంగా
హింసాయుత వాతావరణాన్ని గురించి జాతీయంగా,
అంతర్జాతీయంగా జాషువా కవి పొందిన ఆవేదన
అంతాయింత కాదు. 'నీలి మబ్బులు', 'చీకటి', 'సుభా
సుబోసు' మొదలైన ఖండికల్లో యుద్ధ వాతావర
ణంతో కూడిన ప్రకృతి వర్ణన చేయటం జరిగింది.

ఈ విధంగా ప్రకృతి పట్ల ఇరువురు
కవుల స్పందన దాదాపు భిన్నంగానే ఉందని చెప్ప
వచ్చు. ఎక్కడో ప్రాంతీయతలోనో, జాతీయతలోనో
కొంచెం సామ్యం కనిపించినప్పటికీ పూర్తిగా భిన్నప్ర
కృతి వర్ణనాలు చేసారని చెప్పవచ్చు. రవీంద్రుని కవి
త్వానికి ప్రాణభూతమైనది ప్రకృతి వర్ణనని చెపితే

ఆ ప్రకృతి ఒక ఉపాధ్యాయుడు (గురువు) గా జాషువాను శిక్షించిన విధానాన్ని సూచిస్తుంది. ఈ మానవ ప్రకృతిలో అడుగడుగునా నెలకొన్నటువంటి 'అసమానత' జాషువా దృక్పథాన్ని మార్చివేసింది. అందుకే ఠాగూర్ ఎక్కడెక్కడో విహరించి ప్రకృతి నంతా సౌందర్యవంతంగా తన కళ్ళముందుంచుకొంటే, జాషువా అనేక రకాలైన 'అసమానతలకు లోనై, తన చుట్టూ ఉన్న చెట్టు, పుట్టా, పిట్టా, మనిషి మొదలైన వానిని తన జీవితానికి అన్వయించుకొని వర్ణించాడని చెప్పవచ్చు. అందుకే ప్రకృతి పట్ల ప్రతిస్పందించి కేవలం సౌందర్య వర్ణనలకే కాక, కథా వస్తువుకి వన్నెలు, చిన్నెలు సమకూర్చినది జాషువా ప్రకృతి వర్ణన. రవీంద్రునికి కూడా ప్రకృతి పారవశ్యం పుట్టుకతో వచ్చినది అందుకే చిరుగాలిలో ఆకులు అల్లల్లాడినట్లుగా రవీంద్రుని హృదయం నర్తిస్తుంది. కాబట్టి ఇరువురు కూడా వారి వారి

పద్ధతులలో ప్రకృతి పట్ల స్పందిం చాలని
చెప్పవచ్చు.

# ఠాగూర్ - జాషువాల
# ఆధ్యాత్మిక దృక్పథం

ఈ ప్రకృతిలో జీవించే మానవుల జీవనాభ్యుదయానికి, మానవ జీవన పరమావధికి మార్గం చూపేది మతం. మతమనేది మనిషిలోని మానవతను ప్రేరేపించి మనిషిని మంచి మార్గంలో నడిపించటానికి మార్గం చూపుతుంది. అందుకే J. B. Frazer " Religion is a Propelation or Concileation of Powers superior to man which are belived to direct control the course of nature and human life." ( Maurice - A - Chaney : P.305) అని పేర్కొన్నాడు. మతం మానవునికి, దేవునికి మధ్య సంబంధ బాంధవ్యాన్ని చూపుతుంది. సృష్టి ప్రారంభదశనుండి మానవుడ్ని ఏదో ఒక రూపం వెంటాడుతునే ఉంది. ఆరూపాన్నే మానవుడు దైవంగా భావించి దానికొక పేరుపెట్టుకోవటం జరిగింది.

" Religion is nothing but the out come of human experience, the institutions,

traditions, Convictions, sacred writings are open to inspection. This examination is done by philosophy of Religion." (Feaver: 1972:6)

ఈవిధంగా సృష్టిలో అనేక రకాలైన దేవుళ్ళు వెలయటం, వారిని వివిధ పేర్లతో పిలుస్తూ, వారికి సంబంధించినటు వంటి ఏదో ఒక ప్రత్యేకతను వారికి ఆపాదించటం, తద్వారా అది ఒక ప్రత్యేక మతంగా రూపు దిద్దుకోవటం జరుగుతుంది. అందుకే

"Recognition on the part of man of some higher unseen power as having Control of his destiny and as being entitled to obedience, reverence, and worship, the general mental and mutal attitude resulting from this belief, with reference to its effect upon the individual or the Community Personal or general acceptance of

this feeling as a standard of spiritual and Practical life !" (The Oxford English Dictionary. Vol. XIII. P. 569).

ఇదే పద్ధతిలో అనాది నుండి భారత దేశంలో నివసించే భారతీయులు కూడా వివిధ రకాల దేవుళ్ళను, దేవతలను ఆరాధిస్తూ వారికి దివ్యత్వాన్ని ఆపాదించి, పవిత్రమైన జీవనాన్ని గడుపుతున్నారు.

అయితే మన సంస్కృతి, వేదాలకి, ఉపనిషత్తులకి, ధర్మశాస్త్రాలకి ప్రసిద్ధి చెందింది. అందువలన ఈ సంస్కృతిలో అనేక మంది ఋషులు, మేధావులు, తత్వవేత్తలు వెలయటం జరిగింది. వీరు మతానికి సంబంధించిన శాస్త్రాలన్నింటినీ సమగ్రంగా, సంపూర్ణంగా పఠించి వివిధ రకాలైన అభిప్రాయాలను వెలువరించారు. మతమనేది మానవుడ్ని ఆటవిక దశనుండి క్రమక్రమంగా నాగరికతను సంతరించు

కొన్ని సామాజిక నీతిగా తయారు చేసిందని కొందరు మేధావులు చెప్తున్నారు.

"characteristics, Religion are beliefs, Practices, feelings, moods, attitudes etc" (Encyclopeadia of Religions and Ethics. Vol. X P. 662)

అయితే మరికొందరు మతాన్ని ద్వేషిస్తూ మానవ జీవన ధర్మానికి మతం అడ్డుగోడ వంటిదని అధిక్షేపించటం జరిగింది. మతాన్ని అధిక్షేపించిన వారిలో జర్మనీ దేశస్థుడైన కారల్ మార్క్స్ ముఖ్యుడు. ఈయన "Religion is the opium of the People" (Nikolai Bukharin 1970 : 247) అని అన్నాడు. అయితే మతాన్ని ఆధ్యాత్మిక దృష్టి తో చూసి సమర్థించిన వారే ఈ సంస్కృతిలో ఎక్కువ మంది ఉన్నారు. అట్టి వారిలో ప్రముఖంగా

టాల్‌స్టాయ్, వివేక నందుడు, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారిని పేర్కొనవచ్చు.

ప్రస్తుతం ఈ అధ్యాయంలో ఠాగూర్ - జాషువాల మత దృక్కోణాలను సూక్ష్మ పరిశీలించటం జరుగుతుంది. వీరిలోని మత భావాలను రెండు విధాలుగా మనం చూడవచ్చు. ద్వైతానికి తల వంచి ఏవిధంగా తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారో పరిశీలించటం ఒకటి. రెండవది ద్వైతాన్ని నమ్ముతూనే ఏవిధంగా విమర్శించారో పరిశీలించటం.

అయితే ముందుగా ఠాగూర్ - జాషువాల పూర్వీకుల ఆధ్యాత్మిక నేపథ్యాన్ని పరిశీలించాలి.

ఈ సువిశాల భారతదేశంలో వంగ రాష్ట్రానికి ఒక ప్రత్యేకత ఉందని చెప్పవచ్చు. ఈ రాష్ట్రంలో అత్యున్నతమైన మేధా సంపత్తి గల్గిన మహానుభావులు ఎందరో కనబడతారు. అట్టి వారిలో అందరికంటే ఉన్నతంగా ప్రతి విషయంలోనూ 'ఠాగూర్' వంశం ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని చెప్పవచ్చు.

వంగ రాష్ట్రం వలె ఆంధ్ర రాష్ట్రం కూడా భారతదేశంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కల్గి ఉంది. ఈ రాష్ట్రంలో కూడా మేధా సంపత్తి కల్గిన మహానుభావులు ఎందరో ఉన్నారు. అయితే గుర్రం జాషువా వంశం జాషువాతోనే ఒక ప్రత్యేకమైన స్థానాన్ని పొందిందని చెప్పవచ్చు. ఎందుకంటే జాషువా పూర్వీకులు ఎవ్వరు కూడా ప్రత్యేకతను సంతరించుకోలేదు.

రవీంద్రుని తండ్రి మహర్షి దేవేంద్ర నాథుడు తల్లి శారదాదేవి, ఆ కాలంలో భారతదేశంలో అనేక భక్తి సంప్రదాయాలు అమలులో ఉండేవి. వాటిలో శైవ, వైష్ణవ సంప్రదాయాలు ముఖ్యమైనవి. దేవేంద్రనాథుడు వైష్ణవులుగా పేరెన్నికగన్న 'ఠాకుర్' వంశాన జన్మించాడు. ఆయన వైష్ణవ సంప్రదాయంలోని భక్తితత్వాన్ని అందిపుచ్చుకొని, ఇదే పరమార్థం అని తలంచాడు. ఎందుకంటే ఆనాడు వంగదేశంలో వైష్ణవ తత్వానికి సంబంధించిన రచనలు, ఆధ్యాత్మిక భావనలు దాదాపు పదిహేను, పదహారు శతాబ్దాల నుంచే ప్రచారంలో ఉన్నాయి. వాటి ప్రేరణే మహర్షి జీవితంలో ఆధ్యాత్మిక భావనకు కారణమయ్యింది.

గుర్రం జాషువా తండ్రి గుర్రం వీరయ్య గారు యాదవ కులానికి చెందిన వారు. వీర

రయ్య గారి పూర్వీకులు హైందవులుగా పేరుగడించిన వారు. వీరయ్యగారు వినుకొండలోని క్రైస్తవ మిషన్ స్కూల్లో చేరి చదువుతూ, క్రైస్తవ మిషన్ వసతి గృహంలోనే ఉండే వారు. ఆ సమయంలో ఆది ఆంధ్ర కులానికి చెందిన అంగయమ్మతో పరిచయం ఏర్పడటం వల్ల, వీరయ్య గారు సాహసించి ఆమెను కులాంతర వివాహం చేసుకోవటం జరిగింది. ఆ నాడు భారత దేశం ఆంగ్లేయుల పాలనలో ఉంది. భారతదేశంపై ఆంగ్లేయులు రాజకీయంగా పోరాడుతూనే, క్రైస్తవ - మత ప్రచారం చేయటం జరిగింది. వీరు సవర్ణ హిందువులచే వెలి వేయబడ్డ జాతులను దగ్గరకు తీసి వారికి విద్య, ఆరోగ్య, ఆర్థిక పరమైన యిబ్బందులను తీర్చటం జరిగింది. హిందూ మతం వల్ల అణగారి పోయిన వారు క్రైస్తవ మతంలో చేరటం జరిగింది. ఆ సమయంలోనే సత్రం వీరయ్యగారు క్రైస్తవ మతాన్ని స్వీకరించి బైబిలు ట్రైనింగ్ పొంది. వినుకొండలో పాస్టరుగా

ఉద్యోగాన్ని పొందారు.

రవీంద్రుని తండ్రి ఉన్నత కుటుంబంలో జన్మించినా పూర్వీకుల ఆశయ సిద్ధికోసం, వారి బాధ్యతల్ని నెరవేర్చటం కోసం, సామాన్య కుటుంబంలో పెరిగిన వ్యక్తిలా జీవించారు. దేవేంద్రనాథ్ కి " ఉపనిషత్సిద్ధాంతాల మీద ఆదరం హెచ్చు, సంకుచితత్వం లేని సార్వదేశిక దృష్టి, భారతీయ మూల సిద్ధాంతాల మీద పరమ విశ్వాసం, భారతీయ భావం" (వీరభద్రరావు 1971 : 278) మెండుగా కలవారు. కాబట్టి ఠాగూర్ వంశం ఆధ్యాత్మిక నేపథ్యం కలది అని చెప్పవచ్చు.

జాషువా తండ్రియైన వీరయ్యగారు ఉన్నత కుటుంబంలో జన్మించక పోయినప్పటికీ, సామాన్య కుటుంబంలోనే జీవించి, ఆధ్యాత్మికంగా

కొన్ని నైతిక లక్ష్యములను కల్గిఉన్నారు. "కఠోర నియమ నిష్ఠలను, వైష్ణిక మతజీవితాన్ని అభ్యసించిన భక్తిగా, క్రైస్తవ మతంలో ఆయనొక గురువు" (సుందరరావు 1986:128) గా ఆయన ప్రసిద్ధి చెందారు. అందుకే వారి పూర్వీకులు ఆధ్యాత్మికంగా అంతగా ప్రసిద్ధులు కాక పోయినప్పటికీ, వీరయ్యగారు ఆధ్యాత్మిక చింతన, తాత్విక చింతన గలవాడుగా పేరు గడించాడు. ఈ విధంగా ఠాగూర్ బాంధువాలకు తమ తమ తండ్రుల నుండి ఆధ్యాత్మిక తాత్విక వారసత్వం లభించిందని చెప్పవచ్చు.

ఠాగూర్ - బాంధువాల ఆధ్యాత్మిక చరిత్రను పరిశీలించినట్లయితే రవీంద్రుడు వైష్ణవులుగా పేరెన్నికగన్న 'ఠాకుర్' వంశంలో జన్మించాడు. చిన్నతనంలోనే హిమాలయ పర్వతశ్రేణులందు ఉపనయన సంస్కారాన్ని పొంది, గాయత్రీ

మంత్రోపదేశాన్ని పొందాడు.

అదే విధంగా బాపయ్యా కూడా ఉత్తమ క్రైస్తవ భావాలు గల్గిన 'గుర్రం' వారి వంశంలో జన్మించాడు. చిన్ననాటి నుండి ప్రార్థనాశీలు డై, భక్తి శ్రద్ధలతో మెలిగేవాడు. బాపయ్యాకూడా "ధరయించి నాడె నందరు వోలె ఆయమ్మన చిరుతగా నరిది బాప్తిస్మముద్ర" (నాకథ: మొ. భా. పు. 15)

రవీంద్రుని తండ్రియైన మహర్షి దేవేంద్రనాథుడు, చిన్నతనంలోనే రవీంద్రుని హృదయంలో ఆధ్యాత్మిక బీజాలు నాటటం జరిగింది. రవీంద్రుడు చిన్ననాటి నుండే వైష్ణవ గీతాలు ఆలపించటం, కబీరు భజనలకు ఆకర్షితుడవటం జరిగింది. జయదేవ్, విద్యాపతి, చండీదాస్, దాదూదయాలు, మీరా బాయి లాంటి కవుల రచనలను చదవటమే కాక,

వాల్మీకి రామాయణం, కృత్తివాస రామాయణం మొదలైన ఆధ్యాత్మిక రచనలు చదివి భక్తి సాహిత్యాన్ని ఆధునిక పద్ధతులలో రూపొందించటం జరిగింది. అందుకే రవీంద్రుని మీద వైష్ణవ భక్తి గేయాల ప్రభావం, వాటిలోని కవితా మాధుర్య ప్రభావం బాగా కనబడుతుంది. రవీంద్రుని భక్తిశ్రద్ధలపై అతని తండ్రి ప్రభావం బాగా కనబడుతుంది. తండ్రి ప్రభావమే కాక, ఇతరుల ప్రభావం కూడా అంతే ఉందని చెప్పవచ్చు.

అలాగే జాషువా తండ్రి గుర్రం వీరయ్య గారు కూడా తన కుమారునికి చిన్ననాటి నుండి బైబిలు పఠనమందును, ఇతర ఆధ్యాత్మిక విషయాలను దీక్షతో నేర్పేవారు. అందుకే తన తండ్రిని గూర్చి "క్రైస్తవుల యందున్ భాస్కరుడట్లాగనై నాకున్నేరిపినాడు మత్తి త యఖండ పూర్ణ సాహిత్యమున్" (నా కథ : మొ. భా. పు. 14) అని తన తండ్రి క్రైస్తవ మత సారాన్ని

ఆపోశన పట్టించి నట్లు 'నాకథ' లో జాషువాయే చెప్పుకొన్నాడు. అయితే రవీంద్రుని వలె జాషువాపై ఆధ్యాత్మిక విషయాలలో, ఇతరుల ప్రభావం అంతగా లేదని చెప్పవచ్చు.

రవీంద్రుని కాలం నాటికి బెంగాలులో వైష్ణవ భక్తి సంప్రదాయం అమలులో ఉంది. అందుకే రవీంద్రునిలో ఎక్కువగా వైష్ణవ భక్తి తత్త్వపు భావం కనబడుతుంది. 'సాధన' లో ఇలా అంటాడు రవీంద్రుడే, "నాకు ఉపనిషత్తులోని శ్లోకాలు, బుద్ధుని ప్రవచనాలు ఆత్మానుభవానికి సంబంధించిన విషయాలు కాబట్టి అవి జీవన స్రవంతులలో వెళ్ళి వికసిస్తూ ఉంటాయి. వాటినే నా అనుష్ఠానంలో ప్రతిబింబింప జేసుకున్నాను, నా ప్రవచనాలలో కూడా వాటినే నేను ప్రచారం చేస్తూ వుంటాను" (సాధన : తొలి పలుకులు) అని తన ఆధ్యాత్మికతను చాటుకున్నాడు.

భిన్న మత సంస్కృతులకు నిలయమైన ఆంధ్రదేశంలో, జాషువా క్రైస్తవ మత సంప్రదాయంలోనే మెలగటం జరిగింది. క్రీస్తు ప్రేమ తత్వాన్ని ఆకళింపు చేసుకొని, చర్చి ప్రార్థనా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, క్రీస్తు దివ్య సందేశాలను, సిద్ధాంతాలను అనుసరించేవాడు. బైబిలును చిన్నతనం నుండి జాషువా ఉత్సాహంతో చదివేవాడు. "పదియుండి నాడను పలుమారు చర్చిలో బైబిలు సిద్ధాంత భాష్యములను" (నాకథ: మొ. భా. పు. 15) అని పేర్కొన్నాడు. మరియు జాషువా దళిత జాతిలో జన్మించటంవల్ల ఆనాడు దేవాలయ ప్రవేశం లేకపోవటం, ఆకలి, మానసిక వేదన మొదలైనవి కొంతవరకు ఆయనను ప్రభావితం చేస్తే, తల్లిదండ్రులు నేర్పిన బైబిలు పఠనం క్రైస్తవ మత సిద్ధాంతాలు మరింత ప్రభావితం చేశాయి. అందుకే ఠాగూర్‌లో ఏవిధంగా వైష్ణవ మత బీజాలు నరనరాన ఇంకి రక్తంలో కలిసిపోయినాయో, జాషువాలో కూడా

క్రైస్తవ మత బీజాలు అదేవిధంగా కలిసిపోయాయి.

ఆధ్యాత్మికంగా భగవంతుని ఎడల ఇరువురి భావన, దృక్పథం ఒకటే అయినప్పటికీ, వారి మతాలు వేరు. భగవంతుని గూర్చి రవీంద్రుడు "ఓయి పూజారి ఇక నీ జప తపాలను, కీర్తనాల్ని విడిచిరా, తలుపులన్నీ మూసికొని ఈ దేవాలయపు చీకటి కోణంలో ఎవరి కోసం నీవు పూజిస్తున్నావు. ఒక్కమాటు కళ్ళు తెరచి చూడు. నీవు ఏ దేవుని ఆరాధిస్తున్నావో అతడు నీ ముందు లేడు. అతడు ఎక్కడున్నాడో చూడు. రైతు రాతి నేలను దున్నుతూ వున్నచోట అతడున్నాడు. ఎండనకా వాననక పనిచేస్తున్న వారివద్దనే అతడున్నాడు. (గీతాంజలి : పు. 12)
అని గీతాంజలిలో దేవుడు పేదలున్న తావులలోనే ఉంటాడన్నాడు.

భగవంతుని ఉనికిని గూర్చి బాష్యం కూడా వివిధ గ్రంథాలలో కొనియాడటం జరిగింది. చిన్న నాయకుడు అనే నవలలో, " భగవంతుడెక్కడున్నాడని సంశయించ పనిలేదు. పరుల దుర్గతి గని సందెగరిగి వగచు సత్పురుషుల పేర్మి గుండెలయందు అతడు కన్నీటి బొట్టుగా సాక్షాత్కరించును" ( చిన్నా నాయకుడు : పు.45) అని ధనశెట్టి అనే పాత్ర చేత చెప్పిస్తాడు బాష్యం.

రవీంద్రుడు పరమేశ్వరుణ్ణి ప్రభువుగా, తండ్రిగా, అన్నగా, మిత్రునిగా వివిధ సందర్భాలలో వర్ణిస్తూ దేవుని ఎడల తన ఉత్సాహాన్ని కనబరుస్తాడు. " నీవు నాదేవుడవని తెలుసు ..... నీవు నా తండ్రివని తెలిసి నీపాదాలకు వందనం చేస్తాను. కాని స్నేహితుని కరాన్ని గట్టిగా పట్టుకున్నట్టు నీ కరాన్ని పట్టుకోలేను. నా అన్నలలో నీవు అన్నవు.

కానీ నా అన్నలను నేను వెక్కిరించను. వారికి భాగం పెట్టక నాసంపదనంతా నీతోనే పంచుకుంటాను." (గీతాంజలి : పు. 68, 69) అని పరమాత్మునికి తన హృదయాన్ని అర్పించుకుంటాడు ఠాగూర్.

జాషువా భగవంతుని గూర్చి ప్రత్యేకంగా 'క్రీస్తు చరిత్ర' వ్రాసి తన హృదయాన్ని క్రీస్తుకి అర్పించుకొంటాడు. అయితే 'క్రీస్తు చరిత్ర' సర్వజన సమ్మతమైనదిగా పేర్కొంటాడు జాషువా. ఇదే అభిప్రాయాన్ని కడియాల రామ్ మోహన్ రావు గారు వెలిబుచ్చారు. "ఏసు క్రీస్తుని దేవుని బిడ్డగానే కాక మానవునిగా రచించిన కావ్యం క్రీస్తు చరిత్ర. బైబిలు ఆధారంగా గ్రహించినా కేవలం క్రైస్తవ మత దృష్టితో జాషువా గారు ఈ కావ్యాన్ని రచించలేదు." (రామ్ మోహన్ రావు: 145) అన్ని మతాల వారు చదివి ఆనందించదగ్గ కావ్యం క్రీస్తు చరిత్ర అన్నారు. క్రీస్తు చరిత్రలో

క్రీస్తును 'మానవాకారిగా, రాకుమారుడిగా, సర్వాధికారి
గా, తండ్రిగా' వివిధ సందర్భాలలో వర్ణిస్తాడు.

ఆధునిక యుగమందు రచింపబడిన భక్తిరస ప్రధానాలైన గ్రంథాలలో ఠాగూర్ గీతాంజలి ఉత్తమమైనదిగా చెప్పవచ్చును. ఇందులో సర్వజన సమ్మతమైన 'మతసారం' వర్ణించబడింది. గీతాంజలిలో మానవ ప్రాణిని అనంతమయిన దానిగా దేవుడు సృష్టించాడని ఒకానొక సందర్భంలో పేర్కొంటాడు.

"నీవు నన్ను అనంతంగా సృష్టించావు అది నీ విలాసం. తాకితే చాలు, పగిలిపోయే యీ పాత్రికను నీవు మాటిమాటికి ఖాళీ చేసి నింపుతూ ఉంటావు. ఈ చిన్ని వేణువును ఊదుతూ కొండలూ, కోనలూ తిరుగుతావు. నిత్య నూతనమైన మధుర గీతాలు ఆలపిస్తావు. (గీతాంజలి : పు. 1)

అని చెప్తుంటాడు. అందుకే ఠాగూర్ గీతాంజలి సర్వజన సమ్మతమైన మతగ్రంథంగా చెప్పుకొనవచ్చు.

జాషువా కూడా తన కావ్యాలలో మానవుణ్ణి దేవుడు అనంతమైన శక్తిగా సృష్టించాడని చెప్తుంటాడు. సమస్తమైన శక్తులు భగవంతుని ఆధీనంలోనే ఉన్నాయని, ఈ శక్తులలో మానవుణ్ణి అనంతమయిన శక్తిగా దేవుడు సృష్టించాడనీ జాషువా చెప్తుంటాడు.

"విత్తనంబు మహావృక్షంబు నిమిడించి
సృష్టించి గారడీ చేయువాడు
కడుపులో శిశువును గల్పించి పదినెలల్
మోయించి యూపిరి పోయువాడు
కరువు నిండ నన్నుగన్నవాడు"

(పిరదౌసి : పు. 22) అని సృష్టిక్రియాన్ని వివరించి మానవుణ్ణి అనంతమయిన శక్తిగా చెప్తా

వాడు జాషువా. దేవుణ్ణి తండ్రిగా, మానవులు ఆయన బిడ్డలుగాను పేర్కొన్నాడాయన.

రవీంద్రుడు నిజభక్తుని వలె తనలోని లోపాలను రూపుమాపమని సర్వవేళల యందు జగదీశ్వరుని ధ్యానిస్తాడు. "నా ఋణాలు అసంఖ్యాకం, నా అపజయాలు అనంతం. నా అవమానం భరించరానిది. కాని నేను నీ వద్దకు నాకు శుభం చేకూర్చుమని వరం కోరడానికి వచ్చినప్పుడు - నీవు నిజంగా నాకు వరం ప్రసాదిస్తావనే భయంతో గజ గజ వణికి పోతాను" (గీతాంజలి : పు. 25) అని అంటాడు.

ఠాగూర్ వలె జాషువా కూడా దేవుని ఎడల భయం భక్తి కొంచెమైనా మానవ హృదయంలో ప్రభవిస్తే భగవంతుడు సంతోషిస్తాడని ఈ క్రింది పద్యంలో సూచిస్తాడు.

"సృష్టి తన ధర్మమును నిర్ణయించు నన్న
నీశ్వరుని మనః కమలంబు తృప్తి పడదు.
భక్తి కిరణంబు నీలోన ప్రజ్వలింప
పరమపిత కంట మెండ బాష్పములు నిండ"

(ఖండకావ్యం: రెం. భా. పు. 8) అని అంటాడు. కాబట్టి మానవుడు తన తప్పులతో కూడిన హృదయాన్ని ఇవ్వ కోమని భగవంతుని ఎడల నిజ భక్తునివలె మెలగ వలె నని బాధయా వేడొంటాడు.

ఆధ్యాత్మిక సాధన అంటే ఉపని షత్తులు ప్రతిపాదించిన బ్రహ్మను భావాన్ని తనసృష్టి ద్వారా సాధించ గల్గటమే నంటాడు రవీంద్రుడు. రవీంద్రుని ఆధ్యాత్మిక తత్త్వం వివిధ వ్యాసాలలోనూ, నాటకా లలోనూ, నవలల్లోనూ, కథానికలలోనూ, గేయాలలోనూ మనకు కన్పిస్తుంది. గద్యాలలో ముఖ్యంగా 'సాధన' పద్యాలలో 'గీతాంజలి' మరియు 'మానవుని మతం'

'ఊర్వశి', 'నైవేద్య' మొదలైన గ్రంథాలలో రచయిత్రుని ఆధ్యాత్మిక హృదయం మనకు అర్థమవౌతుంది.

జాషువా కూడా క్రైస్తవమత సిద్ధాంతమూలాధారమైన బైబిలును ఆధ్యాత్మిక సాధనంగా చేస్కొంటాడు. ఇంకా తాను రచించిన కావ్యాలలోనూ, ఖండ కావ్యాలలోనూ, నాటకాల్లోనూ, వ్యాసాల్లోనూ జాషువా ఆధ్యాత్మిక తత్వం మనకు కన్పిస్తుంది. ముఖ్యంగా పద్య కావ్యమైన 'క్రీస్తుచరిత్ర' నాటకమైన 'చిదానంద ప్రభాతం' మరియు కొత్తలోకం, ఫిరదౌసి, స్వప్నకథ ముంతాజ్ మహల్ మొదలైన కావ్యాల్లో జాషువా ఆధ్యాత్మిక హృదయం మనకు అర్థమవౌతుంది.

వారిద్దరు ఆవిష్కరించిన ఆధ్యాత్మిక భావనలు ఈ దిగువన వివరించటం జరుగుతుంది.

గీతాంజలిలో నిజమైన ఈశ్వరాను
భూతిని గూర్చి రవీంద్రుడు ఇలా వర్ణిస్తారు

తలుపులన్నీ మూసుకొని, ఈ దేవాలయపు చీకటి కోణంలో ఎవరి కోసం నీవు పూజిస్తున్నావు? ఒక్క మాటు కళ్ళు తెరచి చూడు. నీవు ఏ దేవుని ఆరాధిస్తున్నావో అతడు నీ ముందు లేడు, అతడు ఎక్కడ ఉన్నాడో చూడు. రైతు రాతినేలను దున్నుతూ వున్నచోట, రోడ్లువేసే పనివాడు రాళ్ళు కొడుతూ వున్నచోట అతడున్నాడు. ఎండనక, వాననక పనిచేస్తున్న వారి వద్దనే అతడు వున్నాడు. అతని దుస్తులు కూడా వారి దుస్తుల వలెనే దుమ్ము కొట్టి వున్నవి. నీవు కూడా అతని వలెనే ధూళి ధూసరితమైన నేల పైకిరా"
(గీతాంజలి : పు. 12,13) అని అంటాడు. కాబట్టి పెద్ద పెద్ద పాలరాతి దేవాలయాలలోనే కాక, దీనుల ముఖాలలోనూ, పతితుల జీవితాలలోనూ, కన్పించే

పని చేసే కూలీలన్నీను, దేవుణ్ణి దర్శించగల్గుతాం. ఇది మే నిజమైన ఈశ్వరానుభూతిగా ఠాగూర్ పేర్కొన్నాడు.

జాషువా కూడా నిజమైన ఈశ్వరానుభూతి ఎక్కడో లేదు, కష్టాలతో ఈ నేలమీద ప్రాకులాడే అభాగ్యుల జీవితాలలోనే దేవుని ఐశ్వర్యం ఇమిడి వున్నదని సూచిస్తాడు. అందుకే 'స్వప్న కథ' లోను 'అనాథ' అనే ఖండికలో జాషువా తిరుగులేని ఈశ్వరవాదిగా మనకు కన్పిస్తాడు.

"పరుల దుర్గతి గని సంతాపకరిగి వగచు
సరళ హృదయుల వీక్షణాంచలము నందు
బుట్టుచుండును కన్నీటి బొట్టువోలె
ఏడి భగవంతుడని సంశయింతువేల?"

(అనాథ : పు. 36) అని దేవుడెక్కడో దూరతీరాల్లో లేడు. భూమి మీద కష్టాలు పొందేవారికి సానుభూతిగా, ఆయావ్యక్తులు సంతాపకరిగి చింతిం

ప్రేమ లోనే దేవుడున్నాడని అంటాడు జాషువా. అదే విధంగా బిడ్డల్ని ఒడిలో చేర్చుకొని అనాథ ఒకానొక నాడు ఒక గురువరుడ్ని చూసి చరణాలు వేడినది. అంతట ఆ గురువరుడు జాలిపడి ఇలా అంటాడు

"దుఃఖపడవలదు సతీ పరమేశ్వరుడు లేడా? నరుండు నరుని ఉద్ధరించును వెఱ్ఱిదానా" (స్వప్న కథ : పు. 63) అని ఓదారుస్తాడు. అంటే ఇక్కడ నరుని క్రౌర్యానికి, దైవకరుణకి గలభేదాన్ని జాషువా మహాకవి తెలపటం, ఆయనకి ఈశ్వరానుభూతి పై గల స్థిరమైన నమ్మకాన్ని తెలియజేస్తుంది.

ఆధ్యాత్మిక సాధనలో సిద్ధిలభించనిదే ఈ అనంతమైన విశ్వానికి కొత్త అర్థం చెప్పుకోవాలంటే కుదరదు, కాబట్టి ఈ ఆధ్యాత్మిక శక్తి సామర్థ్యాలతోనే మనిషి క్రొత్త సృష్టి చేయగలడని ఠాగూర్ అంటా

డు. ఈ సూత్రాన్ని ఆధారం చేసుకొని ఠాగూర్ 'సాధన' లో ఉపనిషత్సారాన్ని, సాధనానుభావాలను రసమయంగా అందిస్తాడు. "ఆత్మను భావాన్ని, ప్రేమ పారవశ్యంలో అచంచల కార్యదీక్షలో, సౌందర్యాలసాస్వాదనలో అఖండ బ్రహ్మతత్త్వైక్యములో సాధింపగలమని" ( సాధన : పు.120) నిరూపించాడు ఠాగూర్.

జాషువా కూడా ఆధ్యాత్మిక సాధనే మానవ జీవితానికి మూలం అని పేర్కొంటాడు. అందుకే "ప్రేమ తత్త్వంబు రూపించి విశ్వములను కౌగలించిన నిన్నునే కౌగలింతు" ( ఖండ కావ్యం : మొ. భా. పు. 49)నని క్రీస్తు భగవానుని యొక్క ప్రేమను, సౌందర్యాన్ని రసమయంగా వర్ణిస్తాడు జాషువా.

రవీంద్రుడు సకల సృష్టికే కారకుడైన దేవుణ్ని, ఈ ప్రకృతిని ఎప్పుడూ పూజిస్తూనే ఉంటాడు.

ఈ ప్రకృతి లోని సౌందర్యాన్ని భగవంతుని దివ్యవిలాసంగా ఠాగూర్ పేర్కొంటారు. గీతాంజలిలో భగవంతుణ్ని వివిధ రూపాలలో వర్ణించి, ప్రశంసిస్తారు. 'దప్పిక గొన్న బాటసారిగా, బిచ్చగాని ముందు చేయి చాచిన బాటసారిగా, గాయకునిగా, ప్రేయసి దగ్గర తన చేతిని ప్రణయ చిహ్నంగా విడిచిన ప్రియునిగా, నిత్య యాత్రికునిగా, ఒంటరి తెరువరిగా వర్ణిస్తారు. మరియు అడవులూ, కొండలూ, కోనేళ్ళూ, కోయిలలూ మొదలైన ప్రకృతిలోని జీవజాలం రవీంద్రుని మాటలను, పాటలుగా పాడినవి గీతాంజలిలో.

జాషువా కూడా భగవంతుణ్ని, ఈ ప్రకృతిని ఎన్నడూ ఆరాధిస్తూనే ఉండేవారు. దేవుణ్ని దీనులకు అభయమిచ్చే మనుష్య కుమారుడిగా, దప్పిక గొన్న వారలకు దప్పిక తీర్చే ప్రభూత్తముడుగా, ప్రేమ సారాంశాన్ని ఆరాధించే ప్రేమకరుడుగా, రక్షకుడుగా,

స్వర్గ రాజ్యమని పేథాభేశుడుగా వర్ణించటం జరిగింది. క్రీస్తు చరిత్ర మొదలైన గ్రంథాలలో, ప్రకృతిలోని నదీనదాలు, జంతుజాలం, పశుపక్ష్యాదులు బాహ్యంగా ఆధ్యాత్మికతకు ఆలంబనంగా నిలిచాయి.

ఠాగూర్‌ని ఆధ్యాత్మిక వాదిగా స్పష్టించినది 'వైష్ణవతత్వమే' అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈ వైష్ణవ తత్వానికి తోడు జయదేవుని 'గీతగోవిందం' యొక్క ప్రభావం ఎక్కువగా ఉందని కూడా చెప్పవచ్చు. అందుకే ఠాగూర్ 'వైష్ణవగీతాలను 'భాను సింహ పదావళి' అనే పేర రాసి పూర్వ కవులైన జయదేవ్, చండీదాస్, విద్యాపతుల కవిత్వంలా ఉందన్న ప్రశంసా గౌరవాన్ని పొందాడు. అందుకే ఈ సకల సృష్టికి కారకుడైన భగవంతుడ్ని ఎప్పుడూ ఆరాధిస్తూనే వచ్చారు ఠాగూర్. ఈ విధంగా రచించినవే 'గీతాంజలి', 'సాధన', 'నైవేద్య', 'మానవుని మతం', 'ఊర్వశి',

'చైతాలి', 'బలాకా' మొదలైన కావ్యాలు. "నిన్ను నా సర్వస్వంగా చెప్పుకొనే ఆకాంక్ష, ఔదార్యం నాకు మిగిలిస్తే నాకు అంతే చాలు. అన్ని దిక్కులు నిన్నే చూచి, నీ వద్దకు వచ్చి ప్రతి చిన్న సేవనూ నీకే సమర్పించే ఆకాంక్ష శక్తిని నాలో మిగిలిస్తే అంతే చాలు". (గీతాంజలి : పు. 29)

అని ప్రార్థియపడి భగవంతుణ్ణి అడిగేవాడు ఠాగూర్. అందుకే రవీంద్రుడు మానవాళ్ళకు, భగవంతునికీ గల సంబంధాన్ని రెండు వ్యక్తిత్వాల మధ్యగల అనుబంధంగా సృష్టించాడు.

జాషువాను ఆధ్యాత్మిక వాదిగా సృష్టించింది క్రైస్తవ తత్వమేనని చెప్పవచ్చు. బైబిలును ఆద్యంతం పఠించి, దానిలోని సారాన్ని గ్రహించి లోకోత్తరమైన ఏసుక్రీస్తు దివ్యరూపాన్ని సర్వజనులకు పరిచయం చేయాలనే తపనతో జాషువా ఆస్తిక వాదిగా, ఈశ్వర వాదిగా, కొన్ని రచనల్లో కనిపిస్తాడు. అతి

క్రీస్తు చరిత్ర, చిదానంద ప్రభాతం, కొత్తలోకం, ముసాఫి
ర్లు, స్వప్నకథ మొదలైనవి.

"నీవు నిలిచిన పున్నెంపు నేలయందు
చిరునగవు మీర మొలిచిన గరికపోచ
ఎండిపోలేదు నేడు శ్రీయేసు నాథ
వచ్చిపోవయ్య మా ఇంటి వరకు నీవు."

(ఖండకావ్యం: మొ.భా.పు.48) అని దేవుణ్ణి తన యింటికి ఆహ్వానిస్తాడు జాషువా. సర్వసృష్టికి దేవుడే మూలమనే సిద్ధాంతాన్ని జాషువా కూడా లోకానికి తెలియపర్చాడు. తన తండ్రి ద్వారా విన్న బైబిలు కథల ప్రభావమే దేవుని పై జాషువాకు గల భక్తి శ్రద్ధలను తెలియజేస్తాయి.

రవీంద్రుడు వేదకాలం నాటి, సంస్కృతి, సంప్రదాయాలకు వారసుడిగా చెప్పుకొనవచ్చు. అందుకే కాబోలు 'ఊర్వశి' అనే కావ్యంలో భారతీ

య సంస్కృతికి తోడు, బెంగాలులో ప్రచారంలో ఉన్న వైష్ణవ మధుర భక్తిని జోడించి చిత్రించాడు ఠాగూర్. తన 23వ ఏట ఉపనిషత్తులను ఆధారం చేసుకొని ఆది బ్రహ్మ సమాజానికి కార్యదర్శి అయ్యాడు.

జాషువా కూడా ఆనాటి భారతీయ సంస్కృతికి, కట్టుబాట్లకి అనుసంధాన కర్తగా నిలిచి, అటు హైందవ తత్వాన్ని అనుసరిస్తూ ఇటు క్రైస్తవ తత్వాన్ని కఠోర నిష్ఠతో ఆచరిస్తూ ఆనాటి సంప్రదాయాలకు వారసుడిలా నిలిచాడు. అయితే రవీంద్రుని వలె ఏ మత సంస్థకీ కార్యదర్శిగా లేడు జాషువా.

ఈ విధంగా రవీంద్రుని కవిత్వం భక్తి రసప్రధానమైనదిగా, ఆధ్యాత్మిక తత్వ చింతనకు సంబంధించినదిగా పేర్కొనవచ్చు. ముఖ్యంగా రవీంద్రుని 'గీతాంజలి' లోని కవితా కుసుమాలు భగవంతుడికై

అతడు పరవశించి పలికిన ప్రశంసా ప్రవచనాలుగా పేర్కొనవచ్చు. అందుకే రవీంద్రుని గీతాంజలి పాశ్చాత్య విద్వాంసుల చేత మెప్పు సంపాదించి, అత్యున్నత గౌరవ ప్రదమైన 'నోబెల్' పురస్కారానికి పాత్రమైనది. రవీంద్రుని 'సాధన', 'మానవుని మతం', 'ఊర్వశి', 'చైతాలి', 'ఉత్సవ', 'బలాక', 'నైవేద్య' మొదలైన గ్రంథాలు కూడా ఆధ్యాత్మిక తత్త్వాన్ని, ఆధ్యాత్మికత యొక్క విశిష్టతను తెలియ పరుస్తున్నాయి.

జాషువా సాహిత్యం కూడా ఆధ్యాత్మిక మార్గంలో నడిచిందని చెప్పవచ్చును. అయితే రవీంద్రునికన్న జాషువా ఆధ్యాత్మిక తత్త్వ నిరూపణలో రెండు మెట్లు దిగువనే ఉన్నాడని చెప్పవచ్చు. జాషువా 'క్రీస్తు చరిత్ర', గీతాంజలి వలె విదేశాలలో మెప్పు పొందలేనప్పటికీ, దేశీయంగా ఉత్తమ ఆధ్యాత్మిక కావ్యంగా ఎంచబడి దేశంలో అత్యున్నత గౌరవ పురస్కార

మైన 'కేంద్ర సాహిత్య అకాడమీ' అవార్డునందుకొంది. శాంఘయాం కొత్తలోకం, చిదానంద ప్రభాతం, స్వప్నకథ, ముసాఫర్లు మొదలైన కావ్యాలు ఆధ్యాత్మిక తత్త్వ విశిష్టతను కొనియాడుతున్నాయి.

ఈ విధంగా ఇరువురు కూడా భగవంతుని యెడల తమ భక్తి భావనను చాటారు.

ముగింపు

ఈ అధ్యాయంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధుడైన రవీంద్రనాథ్ ఠాగూర్ సాహిత్యాన్ని, ఆధునికాంధ్ర సాహిత్య నిర్మాతలలోని ముఖ్యులలో ఒకరైన జాషువా సాహిత్యాన్ని తులనాత్మకంగా అనుశీలించటం జరిగింది. కవిత్వ తత్వం పరిపూర్ణంగా తెలిసిన ఇద్దరు కవులు ఒకే రకమైన అభివ్యక్తిలో, వస్తువులో పోలిక కల్గిన రచనలు సృజించబడటం చాలా అరుదు. ఇది ఒకొక్కసారి కాకతాళీయంగా సంభవించవచ్చు. సరిగ్గా అలాంటిదే ఈ సంఘటన. ఎక్కడో వంగదేశంలో జన్మించిన రవీంద్రునికీ, తెలుగు దేశంలో పుట్టి పెరిగిన జాషువాకు కొన్నింటిలో భావైక్యత, వస్త్వైక్యత కల్గి ఉన్నాయంటే ఆశ్చర్యం కల్గక మానదు.

ఇరువురికి గల సామాజిక నేపథ్యం

లో ఎంతో తేడా ఉన్నప్పటికి సమాజం పట్ల బాధ్యా
త గల కవులుగా వారు తమ సమకాలీన సమాజ
సమస్యల పట్ల స్పందించిన తీరులో ఎన్నో పోలికలు
గుర్తించటం జరిగింది. బాల్య వివాహాలు, సతీ సహ
గమనం, వితంతు వివాహాలు, వరకట్న సమస్య, స్త్రీ
విద్య మొదలైన సంఘటనల పరంగా ఠాగూర్ - జాషు
వాలు స్పందించిన తీరు పోల్చి చూడటం జరిగింది.
ఇద్దరు కవులలో కూడా క్రొత్తపాతల మేలు కలయిక కని
పిస్తుంది. ప్రాచ్య పాశ్చాత్య భావాలను సమ్మిళితం
చేసి కవితా జగత్తుకు నూతన ఔషధాన్ని తయారు
చేసి బ్రహ్మ సమాజానికి, సాహితీ లోకానికి అందించారు
ఠాగూరు. ప్రాచీన కవితా సంప్రదాయాల్ని, నడకల్ని,
సంస్కారాన్ని బామికల దాకా ఇంకించు కొని పాతసీసాలో
క్రొత్త ఔషధాన్ని నింపారు జాషువా. తరతరాలుగా
అణచివేతకు గురి అయిన దళిత కుటుంబంలో పుట్టి
న జాషువా అంటరానితనం, అణచివేత మొదలైన

సామాజిక సమస్యల పట్ల స్పందించిన తీరుకు, అగ్రవర్ణానికి చెందిన ఠాగూర్ అటువంటి సమస్యల పట్ల స్పందించిన తీరుకు వ్యత్యాసం ఉండటం గమనించదగిన అంశం. దళితుల సమస్యలను దళిత కవి మాత్రమే సమర్థవంతంగా వ్యక్తం చేయగలడన్న నేటి దళితవాద రచయితల అభిప్రాయాన్ని ఈ అంశం సమర్థిస్తున్నది.

కమనీయమైన పదాలు, వైష్ణవ గీతాలు, ఉపనిషద్ వాక్యాలు రవీంద్రుని కవిత్వానికి ప్రాణంపోస్తే, తిక్కన పలుకు, పోతన మాధుర్యం జాషువా కావ్యాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అందుకే కవితా ప్రతిభలో ఇరువురి సామ్యాలను మూల్యాంకనం చేయటం సాధ్యం కాకపోయినప్పటికీ వారి కవితాభివ్యక్తిని, ప్రకృతి చిత్రణ, మానవతా విలువల ఆవిష్కరణ మొదలైన అంశాల పరంగా పోల్చి

చూడటం జరిగింది.

భగవంతునికీ, ముఖ్యంగా మహా నికి సంబంధించిన ఆలోచనా దృక్పథాల్లో, వాస్తవిక చింతనలో అంచెలంచెలుగా ఎదుగుతూ చివరికి అత్యున్నత ఆధ్యాత్మిక శిఖరాలని అందుకున్నారు జాషువా రవీంద్రులిద్దరూ. అందుకే భగవంతునికి సంబంధించిన భావనలో ఈ యిద్దరు కవుల దృక్పథాల్లో యెంతో సారూప్యత కనిపిస్తుంది.

ఏ ఉత్తమ కవిత్వంలోనైనా, వస్తువు, భావాభివ్యక్తి, ధారాశుద్ధిరచన త్రివేణి సంగమంగా ప్రవహించాలి. ఈ మూడు లక్షణాలు జాషువా రవీంద్రులలో సంపూర్ణంగా, స్పష్టంగా ఒకదానితో ఒకటి పోటీపడుతున్నట్లనిపిస్తుంది. అందుకే ఒకరు విశ్వనరుడు, మరొకరు విశ్వకవి.

ఈ విధంగా రెండు భాషలలోని వై
ఠకలు గల సాహిత్యాంశాలను అనుశీలించటం తుల
నాత్మక సాహిత్య పరిధిలోకి వస్తుంది. అటువంటి
ఈ అధ్యయనం రెండు భాషలకు చెందిన ఇరువురు
మహాకవుల సృజనలోని భేద సాదృశ్యాలను, వాటికి
మూలమైన సామాజిక, తాత్విక నేపథ్యాలను వెలికి
తీసి వారివ్యక్తిత్వాలు వారి రచనలలో ప్రతిబింబించి
న వైనాన్ని నిరూపించటానికి చేసిన ఈ ప్రయత్నం
తులనాత్మక సాహిత్యపు పరిధికి లోబడి, దాని ప్రయో
జనాలను సాధించే దిశవైపుకు వేసిన ఒక అడుగుగా
భావించబడగలది.

# అనుబంధం - I

# ఠాగూర్ గ్రంథాల పట్టిక

కావ్యాలు :

చబి ఓ గాన్

కడి ఓ కోమల్

సిష్ఫల్ కామనా

చిత్రా

ఊర్వశీ

వసుంధరా

స్వర్గహైతే బిదాయ్

కథా

కాహినీ

శ్రేష్ఠ బిక్షు

పూజారిణీ

అభిసార్

గాంధారీర్ ఆవేదన్

కర్ణకుంతీ సంవాద్

వైశాఖి

శిశు

గీతాంజలి

గీతిమాల్య

గీతాలి

పలాతకా

వీథికా

ప్రాయశ్చిత్త

జన్మదినే

భగ్న హృదయ

పూర్వస్మృతులు

సంధ్యా సంగీత్

దురంత ఆశా

సింధుపారే

సాధన

నా జన్మభూమి.

చివరి మాట

చారులత

శేష కవిత

పడవ మునక

అతడు

రాణీ ఘాటీ

జల్ జలా

నాటకాలు :

కాల్ మృగయా

ప్రకృతిర్ పరిశోధ్

నటినీ

రాజా ఓ రాణీ

తపతీ

విసర్జన

చిత్రాంగదా

బిదాయ్ అభిశాప్.

మాలినీ

చిరకుమార్ సభా

కర్మఫల్ (శోధ్ బోధ్)

శరదోత్సవ్

ఫాల్గుని

వసంత

రాజా (అరూప్ రతన్)

అచలాయతన్

ఢాక్ ఘర్

ముక్తధారా

రక్త కరబీ

గృహప్రవేశ్

నటీర్ పూజ

చండాలిక

తాసేర్ దేశ్

బాంశరీ

శ్యామా.

నవలలు :

రాజర్షి

కర్మఫల్

బౌఠాకురాణీర్ హాట్

చోఖేర్ బాలి

నౌకాడుబి

గోరా

చతురంగ

ఘరే బాయిరే

యోగాయోగ్

శేషేర్ కవితా

చార్ అధ్యాయ్

లెబరేటరి

అక్క చెల్లెలు

ప్రేమ కానుక

కుముదిని

తిన్ సంగీ

కథానికలు :

నయన్ జోడ్ బాబులు

హైమంతి

నగదు

కళ్ళు

పోస్టుమాస్టర్

బంగారు లేడి

అతిథి

దాన ప్రతిదానాలు

భాయి ఫోటా

బ్రతికున్న శవం

శలవలకి

ఆ కొన్ని రాత్రుళ్ళు

మిన్ని

ముయ్ బన్

మాలంచ

గీతాలు :

భాను సింహ

ప్రభాత్ సంగీత్

మానసీ

సోనార్ తరీ

చైతాలీ

కల్పనా

క్షణిక

నైవేద్య

ఖేయ

స్మరణ్

కడి ఓ కోమల్

బలాకా

శిశు భోలానాథ్

పూరబీ

ముక్తి

243

మహాం ఆయా

వనయాణీ

పరిశేష్

ది నావసాన్

పునశ్చ

శేష్ సప్తక్

పుత్రపుట్

శిల్పామతీ

వి-చిత్రలేఖా

ఖాప్ – ఛాడా

ఛడార్ ఛబి

పిచుఢాకాం

ప్రాంతిక

షేఁజూతి

ప్రహాసినీ

ఆకాంక్ ఖోష్

నవజాతక

సానై

రోగశయ్యాయ్

ఆరోగ్య

ఛడా

వ్యాసాలు :

పంచ భూత

ప్రహసనాలు :

గోడాయ్ గలద్

వైకుంఠేర్ ఖాతా.

# జాషువ గ్రంథాల పట్టిక

కావ్యాలు :

అనాథ

కాందిశీకుడు

కుశలవోపాఖ్యానము

కొత్తలోకము

క్రీస్తుచరిత్ర

ఖండకావ్యము (మొ.భా.)

ఖండకావ్యము (రెం.భా.)

ఖండకావ్యము (మూ.భా.)

ఖండకావ్యము (నా.భా)

ఖండకావ్యము (ఐ.భా.)

ఖండకావ్యము (ఆ.భా.)

ఖండకావ్యము (ఏ.భా.)

గబ్బిలము (మొ.భా.)

గబ్బిలము (రెం.భా.)

చిన్నినాయకుడు

చిదానంద ప్రభావము

తెరచాటు

ధ్రువ విజయము

నా కథ (మొ. భా.)

నా కథ (రెం. భా.)

నా కథ (మూ. భా.)

నాగార్జున సాగర్

నేతాజీ.

పిలదోసి

బాపూజీ

ముంతాజ్ మహలు

ముసాఫరులు

రక్తగానము

రాష్ట్ర పూజ

రుక్మిణీ కళ్యాణము.

మీరాం బాయి.

స్వప్న కథ

స్వయం వరం

హిమ కుమార్కి పరిణయము

కన్యకా పరమేశ్వరి

మదాలస.

# అనుబంధం-II

## ఠాగూర్ - భూషణాలు పొందిన బిరుదులు - పురస్కారాలు.

ప్రాచీన కాలం నుండీ కవులకు, వారి సాహిత్య సేవలను గుర్తిస్తూ, సత్కరించటం అలాగే దేశసేవకోసమే అంకితమైన నాయకులకు సన్మానాలు జరిపి, శాలువాలు, ప్రశంసా పత్రములు మొదలైన వాటితో వారిని సత్కరించటం జరుగుతుంది. ఆనాటి రాజరికం అంతరించినా నేటికి కూడా ఈ ఆచారం సంప్రదాయంగా నిర్వహించబడుతుంది.

అయితే ఇట్టి కోవకు చెందిన ఠాగూర్ - భూషణాలు కూడా అనేక బిరుదులు, సన్మానాలు పొందారు.

<u>రవీంద్రుడు</u> : రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్లభాషలో

"గీతాంజలి" ప్రకటించి ప్రపంచంలోనే అత్యున్నతమైన నోబెల్ బహుమతిని 1913 నవంబరులో అందుకున్నాడు. ఈ స్వీడిష్ నోబెల్ బహుమానం లక్షా ఇరవై వేల రూపాయలు. ఈ విధంగా రవీంద్రుడు సాహితీపరంగా, దేశసేవ పరంగా అనేక గౌరవ సత్కారాలు పొందారు.

రవీంద్రునికి ఆంగ్లప్రభుత్వం 'సర్' అనే బిరుదాన్ని ఇచ్చి సత్కరించింది. అయితే తేన్ని 1919 సంవత్సరంలో అమృతసర్‌లో జలియన్ వాలా బాగ్ వద్ద ఘోర హింసాకాండ జరగటం, అమాయకులైన ప్రజలను జనరల్ డయ్యర్ కాల్చివేయటం చూసిన రవీంద్రుని హృదయం క్షోభించింది. ఆ సమయంలో ఆంగ్లప్రభుత్వం ఇచ్చిన ఆ "సర్" బిరుదాన్ని త్యజించాడు.

జాషువా: తెలుగు సాహితీవనంలో జాషువా పొందిన బిరుదులు సన్మానాలు ఎక్కువనే చెప్పాలి. 1933వ సంవత్సరంలో 'ఆంధ్రాయూనివర్సిటీ' 'రిసెర్చి సొసైటీ' వారు జరిపిన సభలో జయపుర సంస్థానాధీశ్వరుడైన శ్రీ విక్రమదేవ వర్మ గారిచే 'కవితావిశారద' బిరుదు ప్రదానం చేయబడింది.

1936లో వినుకొండ పురవాసులచే 'కవికోకిల' బిరుదూ, 1947లో విజయవాడ నగరవాసులు ఏర్పాటుచేసిన సన్మాన సభలో 'కవిదిగ్గజ' 'నవయుగకవి చక్రవర్తి' అన్న బిరుదాలు చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి ద్వారా ప్రదానం చేయబడినాయి. తిరుపతి కవితా సమితి వారి ఆధ్వర్యంలో 1952 'మధుర శ్రీనాథ', 1964లో ఏలూరు హిందూ యువజన సంఘం వారిచే 'విశ్వకవి సామ్రాట్' అనే బిరుదాలు అందుకున్నారు. 1970లో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

వారు 'కళాప్రపూర్ణ' తో సత్కరించారు. 1970లో రిపబ్లిక్ దినోత్సవం నాడు భారత ప్రభుత్వం 'పద్మ భూషణ్' బిరుదు ప్రధానం చేసింది.

వీరు వ్రాసిన 'క్రీస్తు చరిత్ర' ని తెలుగులో ఉత్తమ కావ్యంగా 'కేంద్ర సాహిత్య అకాడమి' వారు ఎన్నిక చేసి 1964లో అప్పటి రాష్ట్రపతి డా|| సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు కేంద్ర సాహిత్య అకాడమి అవార్డుతో పాటు, ఐదువేల రూపాయలు అందజేశారు. 1964లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ 'శాసన మండలి సభ్యునిగా' నియమించారు.

# ఉపయుక్త గ్రంథసూచి


అరుణకుమారి, జి. 1985. ఆధునికాంధ్ర కవిత్వంలో మానవతా వాదం. హైదరాబాదు విశ్వవిద్యాలయం పి.హెచ్.డి. సిద్ధాంత గ్రంథం. (అముద్రితం).

కుక్కుటేశ్వరరావు, గాదేపల్లి. 1972. 'ఒక సందేశ కావ్యం! ఒక సంస్కరణ కావ్యం!' జాషువ కవిత్వ తత్వం. పూర్ణచంద్రరావు, అర్సుమిల్లి (సంపా). విజయవాడ: అభ్యుదయవేదిక.

గోపాలరెడ్డి, బెజవాడ. 1979. ఊర్వశి కాళిదాసు. (ద్వి.ము.) హైదరాబాదు: నాట్యకళా ప్రెస్. (ప్ర.ము. 1953).

నారాయణరెడ్డి, సి. 1976. 'గుఱ్ఱం జాషువా'. కవితాలతో. యువభారతి, సికింద్రాబాదు.

భాస్కర చౌదరి, బి. 1979. జాషువా జీవిత కవితా ప్రస్థానం. చిత్తూరు : రచయిత.

రామ్మోహన్‌రావు, కడియాల. తెలుగు కవితా వికాసం.

వివిధ రచయితలు. 1987. రవీంద్ర దర్శనం. విజయవాడ: జయంతి పబ్లికేషన్స్.

వీరభద్రరావు, కొత్తపల్లి. (అను.) 1972. వంగ సాహిత్య చరిత్ర. న్యూఢిల్లీ: సాహిత్య అకాడెమి. (మూలం : సుకుమార సేన్).

సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశ సమితి. హైదరాబాదు. 1964.

సుందరరావు, ఆర్. ఆర్. 1986. <u>మహాకవి జాషువా వ్యక్తిత్వం - కవిత్వం.</u> హైదరాబాదు: సౌవార్తిక ప్రచురణలు.

సుబ్రహ్మణ్యం, జి.వి. 1979. 'లాస్యకింకిణి'. బెజవాడ గోపాలరెడ్డి <u>ఊర్వశి కాళిదాసు</u> పు.1-29 హైదరాబాదు: నాట్యకళా ప్రెస్.

## ఆంగ్ల గ్రంథాలు.

Bukkarin, Nikolai. 1970. *ABC Communism.* Mechigan: Universily of Mechigan Press.

Dhawan, R.K. (ed.) 1987. *Comparative Literature.* New Delhi: Bhavani Publications.

Dhawan, R.K. 1987. 'The case for Comparative Literature.' in Dhawan (ed.) 1987. PP. 1-9.

Feavers, Claitan. 1972. *Religion in Philosophical and Cultural Perspectives.*

Jain, Nirmala. 1989. 'Comparative Literature' *Comparative Literature: The Indian Context* (ed.) Amiya Dev, Sisir Kumar Das. New Delhi: Allied publishers.

Mukerjee, Hiren. 1961. <u>Himself A True poem</u>. New Delhi: People's Publishing House.

Pathak, R.S. 1987. '<u>Comparative Literature and Aesthetics</u>: The Search for a Significant order.' in Dhawan 1987. pp. 17-42

Prawer, S.S. 1973. <u>Comparative Literary Studies: An Introduction</u>. London: Genald Dukworth & Co Ltd.

Sarada, M. 1988. <u>Rabindranath Tagore: A study of women Characters in his novels</u>. New Delhi: Sterling publishers.

Sisir Kumar Das. 1972. <u>Literature A Historical Perspective.</u> New Delhi : Indian publishers.

Tiwari, V.N. 1977. 'The Basis for Comparative.' <u>Comparative literature.</u> (ed.) Nagendra. New Delhi : Delhi University Press.

# రవీంద్రుని గ్రంథాలు

ఊర్వశి కాళిదాసు. బెజవాడ గోపాలరెడ్డి (అను). నాట్య నాట్యకళాప్రెస్, హైదరాబాదు. 1979. (ద్వి.ము.)

గీతాంజలి. బెల్లంకొండ రామదాసు (అను). జయంతి పబ్లికేషన్స్, విజయవాడ. 1992.

గోరా. శివశంకర స్వామి (అను). వెల్డన్ ప్రెస్, న్యూ ఢిల్లీ. 1978 (ద్వి.ము.).

సాధన. కమలసానుడు (అను). జయంతి పబ్లికేషన్స్, విజయవాడ. 1957.

## రవీంద్రుని ఆంగ్ల గ్రంథాలు


Tagore. 1988. Gitanjali. Madras: S.G. Wasani for Macmillan India limited & Printed by T.K. Sengupta at MacMillan India Press.

—— 1961. Towards universal man. Bombay Asia publishing House.

—— 1946. Tagore Poems. : Viswa Bharathi Publication.

—— 1957. Lovers Gift. London: Macmillan & Company Ltd.

——— 1961. *The Fruit Gathering.* London: Macmillan & Company.

——— 1931. *The Religion of Man.* London: Allen & unwin.

——— 1966. *The crossing.* London: Allen & unwin

## జాషువ గ్రంథాలు.


జాషువా. 1962. అనాథ. గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

—— . కాందిశీకుడు. గుంటూరు: బుక్ ఆఫ్ ఇండియా.

—— 1963. క్రీస్తు చరిత్ర. మద్రాస్: I. S. P. C. K.

—— 1945. ఖండ కావ్యము. మొ. భా. బెజవాడ: వెంకట్రామా & కో.

—— 1962 ఖండ కావ్యము. రెం. భా. గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

1962. ఖండకావ్యము. మూ. భా.
గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

1962. ఖండకావ్యము. నా. భా.
గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

1963. ఖండకావ్యము. ఐ. భా.
గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

1962. ఖండకావ్యము. ఆ. భా.
గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

1965. ఖండకావ్యము. ఏ. భా.
గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

— గబ్బిలము. గుంటూరు:

— 1958. చిన్ని నాయకుడు. గుంటూరు: ప్రభు & కో.

— 1946. తెరచాటు. బెజవాడ: వెంకట్రామా & కో

— నా కథ మొ. భా. గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

— 1962. నా కథ రెం. భా. గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

—— 1966. నా కథ మూ: భా. గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

—— 1955. నేతాజీ. రాజమండ్రి: కొండపల్లి వీరవెంకయ్య & సన్స్

—— 1961. ఫిరదౌసి. గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

—— 1956. బాపూజీ. రాజమండ్రి: కొండపల్లి వీరవెంకయ్య & సన్స్

—— 1961. ముంతాజ్ మహలు. గుంటూరు: బుక్ లవర్స్ ప్రై. లి.

—— 1963. ముసాఫరులు. గుంటూరు: బుక్ ఆఫ్ ఇండియా.

1962. <u>స్వాప్నకథ</u>. గుంటూరు:
బుక్ లవర్స్ ప్రై. లి.